/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
బుధవారం
23-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 203
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA


శ్రావణ మాసం, బుధవారం, తిథి : సప్తమి తె.03.06 వరకు, నక్షత్రం: స్వాతి, ఉ:08.08 వరకు, వర్జ్యం: మ.01.57-03.37 వరకు, దుర్ముహూర్తం: ఉ.11.53-12.43 వరకు, రాహుకాలం: మ.12.18-01.52 వరకు



## జాబిల్లిని ముద్దాడనున్న విక్రమ్

సేఫ్ ల్యాండింగ్ కోసం ఇస్రో కృషి

ప్రత్యక్ష వీక్షణకు స్కూళ్లలో ఏర్పాట్లు

యావత్ భారతమే కాదు ఉత్కంఠగా ఎదురుచూస్తున్న ప్రపంచం



అందరి చూపూ చంద్రయాన్-3 వైపే..

దక్షిణాఫ్రికా నుంచి మోదీ!

ఇదొక గొప్ప అడుగు.. ఆసక్తిగా ఎదురుచూస్తున్నా

సునీతా విలియమ్స్

వివరాలు.. 2లో




## 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్

**జొహెన్స్‌బర్గ్/న్యూఢిల్లీ, ఆగస్టు 22 :** బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు మంగళవారం దక్షిణాఫ్రికా చేరుకున్న భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఆ దేశ అధ్యక్షుడు పాల్ షిపోకోసా మషతిలే స్వాగతం పలికారు. అనంతరం బ్రిక్స్ బిజినెస్ ఫోరమ్‌లో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలో బ్రిక్స్ దేశాల జనాభా 40శాతం ఉందన్నారు. భారత్‌లో కొత్త విధానాలు, ..మిగతా 2లో

చైనా నేత జిన్‌పింగ్‌తో మోడీ ద్వైపాక్షిక భేటీ?

కోవిడ్ లాక్‌డౌన్ తరువాత తొలిసారి నేరుగా బ్రిక్స్

బ్రిక్స్‌లో బలమైన సహకారంపై చర్చిస్తాం: మోడీ

గ్లోబల్ సౌత్ సంబంధిత విషయాలను సరైన విధంగా చర్చించేందుకు ఇదో మంచి అవకాశం



## దివ్యాంగులకు రూ. 4,016

### నేడు మెదక్ జిల్లాలలో సీఎం పర్యటన

బీడీ టేకేదారులకు, ప్యాకర్లకు ఆసరా పింఛను

నేడు పంపిణీ చేయనున్న ముఖ్యమంత్రి కేసీఆర్

మెదక్ వేదికగా ప్రగతి శంఖారావం సభలో శ్రీకారం

సమీకృత కలెక్టరేట్, పోలీస్ కార్యాలయం ప్రారంభం

వివరాలు వెల్లడించిన మంత్రి హరీష్ రావు



**మెదక్, ఆగస్టు 22 (మనం న్యూస్):**

నేడు సీఎం కేసీఆర్ మెదక్ జిల్లాలో పర్యటిస్తున్నారని మంత్రి హరీష్ రావు తెలిపారు. మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి మీడియాతో మాట్లాడారు. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్‌తో కలిసి మంత్రి మాట్లాడారు. సమీకృత కలెక్టర్ కార్యాలయం, పోలీస్ కార్యాలయం, జిల్లా పార్టీ కార్యాలయాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభిస్తారని తెలిపారు. నర్సాపూర్ మీదుగా ముఖ్యమంత్రి రోడ్డు మార్గాన వస్తారని చెప్పారు. అభ్యర్థుల ప్రకటన మా గెలుపు ధీమాకు నిదర్శనం. దేశం మొత్తం మీద ఇలాంటి నిర్ణయాలు ఎవరూ తీసుకోలేదు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 10కి పది స్థానాలు గెలిచి సీఎంకు కానుకగా ఇస్తాం. రాష్ట్రంలో బీజేపీకి క్యాడర్ లేదు.. కాంగ్రెస్‌కు క్యాండిడేట్‌లు లేరని విమర్శించారు. కాంగ్రెస్‌లో టికెట్లు అమ్ముకుంటున్నారు. బీజేపీ డీలా పడిపోయింది. బీఆర్ఎస్ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా పనిచేస్తుంది. కేసీఆర్ వ్యూహం ఎవరూ ఊహించలే. బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటనతో విపక్షాలు అగమైపోయాయి. గ్లోబల్స్ ప్రచారంతో ప్రతిపక్షాలు గెలువాలని చూస్తున్నాయి. కే అంటే కాలువలు ..మిగతా 2లో

## ఎస్టీ మహిళపై థర్డ్ డిగ్రీనా?



వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

సుమోటోగా కేసు విచారించిన హైకోర్టు

**హైదరాబాద్, ఆగస్టు 22 (మనం న్యూస్):** ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌లో ఓ ఎస్టీ మహిళపై పోలీసులు అత్యంత పాశవికంగా థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఉదంతంపై వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు నివేదిక అందజేయాలని స్పష్టం చేసింది. ఈ ఘటనకు సంబంధించి సీసీటీవీ కెమెరాలను సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. కేసుకు సంబంధించిన ఎంక్వయిరీ రిపోర్ట్స్ సబ్మిట్ చేయాలని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను హైకోర్టు రెండు వారాలకు వాయిదా వేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోంశాఖ ముఖ్యకార్యదర్శి, డీజీపీ, రాచకొండ పోలీస్ కమిషనర్, డీసీపీ, ఏసీపీ, ఎల్బీ నగర్ ఎస్‌హెచ్‌ఓకు నోటీసులు జారీ చేసింది. ఘటన జరిగిన ఆగస్టు 15వ తేదీ నాటి స్టేషన్ సీసీ ఫుటేజీని కూడా అందజేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను రెండువారాలకు వాయిదా వేసింది. ఎల్బీ నగర్ పోలీస్‌స్టేషన్‌లో లక్ష్మి అనే ఎస్టీ మహిళపై పోలీసులు థర్డ్‌డిగ్రీ ప్రయోగించిన ఉదంతంపట్ల హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నందా తీవ్రంగా స్పందించి విచారణ కోసం సీజేకు లేఖ రాసిన విషయం తెలిసిందే. ఈ లేఖను హైకోర్టు సుమోటో పిల్గా విచారణకు స్వీకరించింది. ఈ పిటిష్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ టి.వినోద్కుమార్ ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. దర్యాప్తు నివేదిక అందజేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.



## అధికారంలోకి రాగానే కుల గణన

రాష్ట్రంలో రైతు రుణాలను మాఫీ చేస్తాం

మహిళలకు నెలకు 1500 ఇస్తాం

500కే సిలిండర్ అందచేస్తాం

మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో ఖర్గే వాగ్దానాలు

**భోపాల్, ఆగస్టు 22:** మధ్యప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన తర్వాత కుల జనగణనను కాంగ్రెస్ నిర్వహిస్తుందని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రకటించారు. మంగళవారం బుందేల్‌ఖండ్ ప్రాంతంలోని సాగర్‌లో ఒక బహిరంగ సభనుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సిఫార్సు మేరకు మంజూరైన బుందేల్‌ఖండ్ ప్యాకేజ్‌ని రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వం ..మిగతా 2లో



## మహిళాబిల్లు పట్ల బీజేపీ మోసం

మహిళా రిజర్వేషన్లపై అప్పుడెందుకు మాట్లాడలేదు?

బీజేపీకి దేశ ప్రజలు తరిమికొట్టే సమయం ఆసన్నమైంది

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**నిజామాబాద్ ప్రతినిధి ఆగస్టు 22 (మనం న్యూస్):** మహిళా రిజర్వేషన్లు కల్పిస్తామని రెండుసార్లు హామీ ఇచ్చి మోసం చేసిన బీజేపీకి దేశ ప్రజలు తరిమికొట్టె సమయం ఆసన్నమైందని ఆమె అన్నారు. చట్టం ఉంది కాబట్టే స్థానిక సంస్థల్లో 14 లక్షల మహిళల ప్రాతినిధ్యం ..మిగతా 2లో

## అద్భుత పర్యాటక కేంద్రంగా కరీంనగర్ రివర్ ఫ్రంట్

మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 22 (మనంన్యూస్):** కరీంనగర్ జిల్లాను అభివృద్ధితో పాటు అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్ది ప్రజలకు వినోదాన్ని పంచేలా చేపడుతున్న మానేరు రివర్ ఫ్రంట్ అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా చరిత్రలో నిలువనుందని రాష్ట్ర బీసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మానేరు రివర్ ఫ్రంట్ వద్ద చేపట్టు నిర్మాణం పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ..మిగతా 2లో



## కేసీఆర్‌కు ఎదురుదెబ్బ ఖాయం

అవినీతి ఎమ్మెల్యేలు అని చెప్పి మళ్లీ సీట్లా?

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ ఛుగ్ ధ్వజం

కేసీఆర్‌కు అవినీతిలో ఆస్కార్ ఇవ్వొచ్చని ఎద్దేవా

02

## ఒక్క హామీ నెరవేర్చని కేసీఆర్

రూ.2 లక్షల పంట రుణాలు తీసుకోండి.. మాఫీ చేస్తాం

టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి భరోసా

కాంగ్రెస్‌లో చేరిన చేవెళ్ల బీఆర్ఎస్, బీజేపీ నేతలు



**హైదరాబాద్, ఆగస్టు 22 (మనం న్యూస్):** రైతులు బ్యాంకుల నుంచి రెండు లక్షల రూపాయల వరకు పంట రుణాలు తీసుకోవాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆ విధంగా తీసుకున్న రుణాలను తాము అధికారంలోకి రాగానే మాఫీ చేస్తామని భరోసా ఇచ్చారు. రైతు సంక్షేమం కోసం తమ పార్టీ కట్టుబడి ఉందన్నారు. చేవేళ్ల నియోజకవర్గం లోని శంకర్పల్లికి చెందిన పలువురు బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల తర్వాత ..మిగతా 2లో

### మంచిమాట

జరిగిపోయిన దానిని గురించి చింతించకు.. మనకు జరిగే మంచి ఆనందాన్ని ఇస్తే.. జరిగే చెడు అనుభవాన్ని ఇస్తుంది.

శుభోదయం

## నేరస్తులపై నిఘా పెంచండి



ట్రై కమిషనరేట్ల పరిధిలో నేరాల నియంత్రణపై హోంమంత్రి మహమూద్ అలీ సమీక్ష

02

## మిత్రధర్మం మరచి మోసం చేశారు



మా నినాదం బీఆర్ఎస్‌ను ఓడించడమే..?

కేసీఆర్ మాటమాత్రంగా అయినా చెప్పలేదు

రాజకీయాల్లో మోసపోవడం.. మోసం చేయడం సాధారణం

త్వరలోనే భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాం

సీపీఐ నేతలు కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, ఆగస్టు 22 (మనం న్యూస్):** బీఆర్ఎస్‌తో పొత్తు చెడిపోతే వ్యక్తిగతంగా దూషించబోమని.. విధాన పరంగా వ్యతిరేకిస్తామని సీపీఐ, సీపీఎం నేతలు అన్నారు. అయితే, హైదరాబాద్‌లో సీపీఐ, సీపీఎం నేతలు ఉమ్మడి సమావేశం నిర్వహించారు. భవిష్యత్ కార్యాచరణ, ఎన్నికల్లో పోటీ చేసే స్థానాలపై ఇరు పార్టీలకు చెందిన నాయకులు చర్చించారు. ఈ మీటింగ్ లో సీపీఎం నేతలు తమ్మినేని వీరభద్రం, ..మిగతా 2లో

## అధికారంలోకి రాగానే కుల గణన

(మొదటిపేజీ తరువాయి)

అమలుచేయలేదని ఆరోపించారు. హింసాకాండతో తల్లడిల్లిన మణిపూర్ కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఖర్గే ఆరోపించారు.ఈ నెల మొదట్లో రూ.100 కోట్ల వ్యయంతో షెడ్యూల్డు కులాల ఆరాధనీయుడు సంత్ రవిదాస్ స్మారకం, ఆలయానికి ప్రధాని శంకుస్థాపన చేసిన విషయాన్ని ఖర్గే ప్రస్తావిస్తూ సాగర్‌లో సంత్ రవిదాస్ ఆలయానికి శంకుస్థాపన చేసిన మోడీ ఢిల్లీలో సంత్ రవిదాస్ ఆలయాన్ని కూల్చివేశారని ఆరోపించారు. కేవలం ఎన్నికల సమయంలోనే సంత్ రవిదాస్ పేరును ప్రధాని మోడీ గుర్తు చేసుకుంటారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మధ్యప్రదేశ్ లో అధికారంలోకి రాగానే కుల గణన చేపడతామని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వాగ్దానం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని రైతుల రుణాలను మాఫీ చేస్తాం. రూ.500కే ఎల్‌పీజీ సిలెండర్ ఇస్తాం. మహిళలకు నెలకు రూ.1,500 ఆర్థిక సాయం అందిస్తాం. ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ పథకం అమలు చేస్తాం. 100 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ ఇస్తాం. ముఖ్యంగా రాష్ట్రంలో కులగణన చేపడతాం. ప్రస్తుతం మా వర్కింగ్ కమిటీలో 6 మంది బీసీలు ఉన్నారని ఖర్గే తెలిపారు. మధ్యప్రదేశ్‌లోని ప్రస్తుత ప్రభుత్వం అక్రమంగా అధికారంలోకి వచ్చిందని ఖర్గే విమర్శించారు. బీజేపీ మా ఎమ్మెల్యేలను దొంగిలించారు. పైకి మాత్రం సొంత సిద్ధాంతాల మీద ప్రభుత్వం ఏర్పాటు చేశామని చెబుతుంటారు. కాంగ్రెస్ ప్రభుత్వం 70ఏళ్లలో ఏం చేసిందని నిలదీస్తుంటారు. మేము రాజ్యాంగాన్ని రక్షించాం అని ఖర్గే చెప్పారు. పరోక్షంగా మోదీని ప్రస్తావిస్తూ, ఆయన ఎలా ప్రధాని అయ్యారని ప్రశ్నించారు. ఈడీని చూపించి ప్రభుత్వాలు ఏర్పాటు చేశారని, కర్ణాటక, మణిపూర్‌లలో కూడా జరిగింది అదేనని అన్నారు. ఎక్కడ అధికారం కోల్పేతే అక్కడ ఇలాంటి పనులే చేసి వాళ్ళ అధికారంలోకి వస్తుంటారని విమర్శించారు. కొందరు వ్యక్తులు రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నిస్తున్నారని, కానీ అది సాధ్యం కాదని ఖర్గే అన్నారు. రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు 140 కోట్ల మంది కంకణబద్ధులై ఉన్నారని చెప్పారు. హింసతో అట్టుడుకుతున్న మణిపూర్‌కు మోదీ చేసిందేమీ లేదని అన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మధ్యప్రదేశ్‌లో దళితుల జనాభా 1.13 కోట్లుగా ఉంది. ఈశాన్య మధ్యప్రదేశ్‌లోని బుందేల్‌ఖండ్‌లో ఎస్సీలకు 6 అసెంబ్లీ సీట్లు రిజర్వ్ చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 5 సీట్లు, కాంగ్రెస్ ఒక సీటు గెలుచుకుంది. మొత్తంగా 26 అసెంబ్లీ సీట్లు ఈ ప్రాంతంలో ఉండగా, గత ఎన్నికల్లో బీజేపీ 15, కాంగ్రెస్ 9, సమాజ్‌వాదీ పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీలు చెరో సీటు గెలుచుకున్నాయి. కాగా, ఈ ఏడాది చివర్లో మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి.

## 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్

(మొదటిపేజీ తరువాయి)

జీఎస్టీ అమలుతో పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరిగిందని పేర్కొన్నారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారనుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆ క్రమంలోనే రక్షణ, అంతరిక్ష రంగాల్లో ప్రైవేట్ రంగానికి తలుపులు తెరిచామని చెప్పారు. భారత్లో వీధి వ్యాపారులు సైతం యూపీఐ వాడుతున్నారని అన్నారు. భారత్ను తయారీ హబ్‌గా మార్చేందుకు చర్యలు చేపట్టామని మోదీ పేర్కొన్నారు. ప్రపంచ దేశాలకు భారత్ గ్రోత్ ఇంజిన్ కానుందని, సరళతర వాణిజ్యానికి వేగవంతమైన సంస్కరణలు అమలు చేస్తున్నామని అన్నారు. ప్రపంచంలో మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా భారత్ మారిందని చెప్పారు. భారత్‌లో ఇప్పటికే వంద యూనికార్న్ సంస్థలు ఉన్నాయని, త్వరలో 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఇండియా మారనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సౌర, పవన విద్యుత్ తయారీ కేంద్రంగా, ఈవీలు, గ్రీన్ హైడ్రోజన్ తయారీ కేంద్రంగా భారత్ మారుతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా) సదస్సు నేపథ్యంలోనే ప్రదాని మోడీ, చైనా అధ్యక్షులు జి.జిన్‌పింగ్ నడుమ అంతర్గత భేటీ జరిగే అవకాశం ఉంది. బ్రిక్స్ సభ్య దేశాలు భవిష్యత్తులో సహకారాన్ని బలోపేతం చేసుకోవడానికి వ్యవస్థీకృత అభివృద్ధిని సమీక్షించుకోవడానికి జొహన్స్‌బర్గ్ జరుగుతున్న సమావేశం కీలకమని ప్రధాని అభిప్రాయపడ్డారు. చైనా, ఇండియా ఇందులో సభ్యదేశాలు కావడం కీలకం అయింది. కాగా తాజాగా అర్జెంటీనా, ఇరాన్, సౌదీ అరేబియా, కాంగో, యుఎఇ, కజకిస్తాన్ వంటి పలు దేశాలు సభ్యత్వానికి ఆసక్తి చూపుతున్నట్లు వెల్లడైంది. సదస్సుకు ఢిల్లీ నుంచి బయలుదేరే ముందు ప్రధాని మోడీ మాట్లాడుతూ బ్రిక్స్ సమావేశం పట్ల ఆశాభావం వ్యక్తం చేశారు. సభ్య దేశాలన్ని ఈ వేదిక ద్వారా భవిష్య పరస్పర సహకార రంగాలను ఎంచుకునేందుకు వీలేర్పడుతుందని చెప్పారు. గ్లోబల్ సౌత్ సంబంధిత విషయాలను సరైన విధంగా చర్చించేందుకు ఇదో మంచి అవకాశం అవుతుందని తెలిపారు. వ్యవస్థీకృత అభివృద్ధి సమీక్షకు ఇది కలిసివచ్చే వేదిక అవుతుందని ప్రధాని తెలిపారు.

## మిత్రధర్మం మరచి మోసం చేశారు

(మొదటిపేజీ తరువాయి)

జూలకంటి రంగారెడ్డి, జాన్ వెస్లీ, చెరుపల్లి సీతారాములుతో పాటు సీపీఐ నేతలు కూనంనేని సాంబశివరావు, చాడ వెంకట్ రెడ్డి, పల్లా వెంకట్ రెడ్డి, తక్కలపల్లి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ మీటింగ్ ముగిసిన తర్వాత కూనంనేని సాంబశివరావు, తమ్మినేని వీరభద్రం సంయుక్తంగా ప్రెస్ మీట్ నిర్వహించారు. కూనంనేని మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నిర్ణయంతో మాకేం నష్టం లేదు.. నష్టపోయేది కేసీఆరే.. బీజేపీతో కేసీఆర్కి సఖ్యత వచ్చింది.. మునుగోడులో బీజేపీ ప్రమాదమని చెప్పిన కేసీఆర్కి.. ఇప్పుడు బీజేపీతో మిత్రుత్వం ఎక్కడ కుదిరింది? బీజేపీకి దగ్గరైతే.. కనీస మిత్ర ధర్మం ఉండాలి కదా? దీనికి కేసీఆర్ సమాధానం చెప్పాలి అని అడిగారు. ప్రస్తుతం రాజకీయం అంటేనే మోసం అనే నిర్వచనం ఇస్తున్నారని ఆయన కామెంట్స్ చేస్తున్నారు. వామపక్షాలు లేకపోతే మునుగోడులో బీఆర్ఎస్ ఏమయ్యేది అని కూనంనేని ప్రశ్నించారు. మునుగోడు ఎన్నికల్లో కేసీఆరే మా అండ కోరారు. మునుగోడు ఉప ఎన్నిక తర్వాత కూడా వామపక్షాలు మిత్రపక్షాలని కేసీఆర్ చెప్పారు అని ఆయన గుర్తు చేశారు. తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ.. కేసీఆర్ ఏకపక్షంగా అభ్యర్థుల జాబితా ఇచ్చారు అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మేం అడిగిన సీట్లలో కూడా అభ్యర్థులను ప్రకటించారు.. మేం ఇది ఊహించని పరిణామం.. మునుగోడులో ఆయనే మద్దతు అడిగారు.. వచ్చే ఎన్నికల్లో కూడా కలిసి పని చేస్తామని చెప్పారని తమ్మినేని తెలిపారు. మాకు.. కేసీఆర్కి మధ్య సీట్ల పంచాయతీ సమస్య కాదు.. కేసీఆర్కి రాజకీయ విధానంతో సమస్య వచ్చింది.. రాజకీయ విభేదం ఏంటన్న వివరణ కేసీఆర్ ఇవ్వాలి.. మా ఇంటికి వాళ్ల ఇల్లు ఎంత దూరమో.. వాళ్ల ఇల్లు మాకు అంతే దూరం.. వచ్చే ఎన్నికల్లో లెఫ్ట్ పార్టీలు కలిసి పని చేస్తాయని తమ్మినేని వీరభద్రం అన్నారు. రాష్ట్రంలో సీపీఐ, సీపీఎం నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయి.. మా నినాదం బీఆర్ఎస్ పార్టీని ఓడించడమే అని కమ్యూనిస్టులు అన్నారు.

# నేడే జాబిల్లిని ముద్దాడనున్న విక్రమ్

బెంగళూరు, ఆగస్టు 22 (మనం న్యూస్): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చంద్రయాన్3 ప్రయోగం కీలక దశకు చేరువైంది. అంతా సాఫీగా సాగితే బుధవారం సాయంత్రం విరమ్ ల్యాండర్ చంద్రుడిపై అడుగుపెట్టనుంది. చంద్రయాన్3 సేఫ్ ల్యాండింగ్‌కు ఇస్రో సర్వం సిద్ధంచేసింది. దీనికోసం యావత్ భారతమేకాదు ప్రపంచ దేశాలు కూడా ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి. ప్రస్తుతం చంద్రుడి దక్షిణ ధృవంపై సాఫ్ట్ ల్యాండింగ్‌కు అనువైన ప్రదేశం కోసం విక్రమ్ ల్యాండర్ అన్వేషణ కొనసాగిస్తోంది. కాగా, 70 కిలోమీటర్ల దూరం నుంచి జాబిల్లి ఫొటోలను ల్యాండర్ తన కెమెరాలో బంధించింది. ఈ ఫొటోలను భారత అంతరిక్ష పరిశోధనా కేంద్రం ట్విట్టర్‌లో పోస్టు చేసింది. విక్రమ్ ల్యాండర్‌కు అమర్చిన ల్యాండర్ హజార్డ్ డిటెక్షన్ అండ్ అవైడెన్స్ కెమెరా ఈ ఫొటోలను తీసినట్లు తెలిపింది. మిషన్ షెడ్యూల్ లో ఉందని.. సిస్టమ్‌లు క్రమం తప్పకుండా తనిఖీలు జరుగుతున్నట్లు పేర్కొంది. సున్నితమైన సెయిలింగ్ కొనసాగుతోందని తెలిపింది. చంద్రయాన్3 సేఫ్ ల్యాండింగ్ ప్రత్యక్ష ప్రసారం సాయంత్రం 5:20 గంటలకు ప్రారంభమవుతుందని వెల్లడించింది. నేడు 23న సాయంత్రం 6.04 గంటలకు విక్రమ్ ల్యాండర్ చంద్రుడిపై అడుగుపెట్టనున్న విషయం తెలిసిందే. తొలుత ఈ నెల 23న సాయంత్రం 5.47 గంటలకు సాఫ్ట్‌ల్యాండింగ్ చేయాలని ఇస్రో నిర్ణయించింది. అయితే ఈ సమయంలో మార్పు చేశారు. 17 నిమిషాలు ఆలస్యంగా సాయంత్రం 6.04 గంటలకు ల్యాండర్‌ను చంద్రుడిపై దించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఇస్రో ట్విట్టర్ ద్వారా ఇప్పటికే వెల్లడించింది. మరోవైపు చంద్రయాన్3కి పోటీగా రష్యా ప్రయోగించిన లూనా25 ప్రయోగం విఫలమవడంతో ఇప్పుడు అందరి కళ్లూ చంద్రయాన్3పైనే ఉన్నాయి. చారిత్రక ఘట్టం కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. దీనికోసం యావత్ భారతమేకాదు ప్రపంచ దేశాలు కూడా ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి. ఇలాంటి అపూర్వ ఘట్టం నేపథ్యంలో తెలంగాణ విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో చంద్రయాన్3 సేఫ్ ల్యాండింగ్‌ను విద్యార్థులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా చూసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నది. దీనికి సంబంధించి ఇప్పటికే పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ డీఈవోలు, ప్రిన్సిపల్స్‌కు ఆదేశాలు జారీచేశారు. బుధవారం సాయంత్రం 5.30 గంటలకు చంద్రయాన్3 సేఫ్ ల్యాండింగ్ కానున్నట్లు ఇస్రో ఇప్పటికే ప్రకటించింది. దీనిని విద్యార్థులు, యువత ప్రత్యక్షప్రసారాల ద్వారా చూడాలని కోరింది. ఈనేపథ్యంలో టీశాట్, నిపుణలో లైవ్ టెలికాస్ట్ చేయనున్నారు. ప్రభుత్వ పాఠశాలు, విద్యా సంస్థల్లో ప్రత్యేక తెరలు, ప్రొజెక్టర్లు ఏర్పాటు చేసి విద్యార్థులంతా చూసేలా విజ్ఞప్తి చేయనున్నారు.

### ఇదొక గొప్ప అడుగు.. ఆసక్తిగా ఎదురుచూస్తున్నా

• సునీతా విలియమ్స్



చంద్రయాన్- 3 మిషన్ కీలక దశకు చేరుకున్న వేళ.. జాబిల్లిపై 'విక్రమ్ ల్యాండర్' అడుగుపెట్టే క్షణాల కోసం అంతా ఎదురుచూస్తున్నారు. దేశ, విదేశాల్లోనూ ఈ ఘట్టంపై ఉత్కంఠ నెలకొంది. తాను కూడా ఈ ఈవెంట్ కోసం ఎంతో ఉత్సాహంగా, ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ పేర్కొన్నారు. అంతరిక్ష పరిశోధన రంగంలో భారత్ పురోగతిని కొనియాడుతూ.. చంద్రయాన్- 3 ప్రయత్నాన్ని ఒక గొప్ప అడుగుగా అభివర్ణించారు. చంద్రుడిపై పరిశోధనలు కేవలం విజ్ఞానానికే పరిమితం కాదని, భూమికి ఆవల స్థిరమైన నివాస అవకాశాలనూ అన్వేషిస్తాయని ఓ టీవీ ఛానెల్‌తో అన్నారు.

### అందరి చూపూ చంద్రయాన్-3 వైపే..

• దక్షిణాఫ్రికా నుంచి మోడీ!

చంద్రుడిపై పరిశోధనల కోసం ఇస్రో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-3.. జాబిల్లిపై అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. గతంలో ఏ దేశమూ కాలుమోపని చంద్రుడి దక్షిణ ధ్రువం మీద చంద్రయాన్ దిగే అపూర్వ ఘట్టాన్ని వీక్షించేందుకు యావత్ ప్రపంచం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇందుకోసం దేశంలోని అనేక రాష్ట్రాలు ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేస్తున్నాయి. అయితే, బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు దక్షిణాఫ్రికా వెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. ఇస్రో శాస్త్రవేత్తలతో వర్చువల్‌గా కలిసి ఈ మధుర క్షణాలను తిలకించనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

# దివ్యాంగులకు రూ.4,016

(మొదటిపేజీ తరువాయి)

సీ అంటే చెరువులు ఆర్ రిజర్వాయర్. బీఆర్ఎస్ అంటే భారత రైతు సమితి అయింది. దేశవ్యాప్తంగా రైతులు కేసీఆర్ పథకాలను కావాలని కోరుతున్నారు. ప్రగతి ప్రస్థానాన్ని కొనసాగిస్తాం. సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించాలని ప్రజలను హరీశ్‌రావు కోరారు.

దివ్యాంగులకు పెంచిన రూ.4016 పింఛన్ సొమ్ము పంపిణీకి నేడు సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టనున్నారు. బీడీ టేకేదారులు, ప్యాకర్లకు రూ.2,016 చొప్పున ఆసరా పింఛన్ పంపిణీ కార్యక్రమాన్నీ ఆయన ప్రారంభించనున్నారు. ఈ రెండింటి ప్రారంభంతో మరో చారిత్రక ఘట్టానికి మెదక్ పట్టణం వేదిక కానున్నది. మెదక్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన సమీకృత కలెక్టరేట్, జిల్లా పోలీస్ ఆఫీస్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని సీఎం ప్రారంభించనున్నారు. సీఎం కేసీఆర్ ఉదయం 11 గంటలకు హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి గుమ్మడిదల, నర్సాపూర్, కొడిపల్లి మీదుగా మధ్యాహ్నం ఒంటిగంటకు మెదక్ చేరుకోనున్నారు. తొలుత ఆయన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 1.20 గంటలకు జిల్లా పోలీసు కార్యాలయాన్ని, మధ్యాహ్నం 1.40 గంటలకు సమీకృత కలెక్టరేట్ను ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు మెదక్ సీఎస్ఐ చర్చి గ్రౌండ్‌లో నిర్వహించనున్న బహిరంగ సభలో పాల్గొంటారు.

**మానవీయతకు కేసీఆర్ నిలువెత్తు నిదర్శనం**

ఆసరా పథకంతో మానవీయతకు నిలువెత్తు నిదర్శనంగా సీఎం కేసీఆర్ నిలిచారు. తెలంగాణ ఏర్పాటు అనంతరం సీఎం కేసీఆర్ దివ్యాంగుల పింఛన్ సొమ్మును రూ.500 నుంచి ఏకంగా రూ.1,500కు పెంచారు. రెండోసారి అధికారం చేపట్టాక దానిని రెట్టింపు చేసి రూ.3,016 చొప్పున ఇస్తూ వచ్చారు. దానికి అదనంగా వెయ్యి రూపాయలను పెంచి రూ.4,016 చొప్పున ఇవ్వాలని జూన్ 9న మంచిర్యాల సభలో సీఎం ప్రకటించారు. అతికొద్దికాలంలోనే ఇచ్చిన హామీని అమలు చేస్తూ మెదక్ వేదికగా నేడు శ్రీకారం చుట్టనున్నారు. ఈ పథకంలో రాష్ట్రవ్యాప్తంగా 5.50 లక్షల మంది దివ్యాంగులు లబ్ధి పొందనున్నారు.

**దేశంలోనే తొలిసారిగా టేకేదారులకు**

బీడీ టేకేదారులకు పింఛన్ ఇచ్చి ఆదుకుంటామంటూ సీఎం కేసీఆర్ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నారు. బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలో ఈ హామీని ప్రకటించారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా టేకేదారులకు, ప్యాకర్లకు రూ.2,016 చొప్పున పింఛన్ను ఇచ్చే పథకానికి మెదక్లో శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 7,254 మంది టేకేదారులు లబ్ధి పొందనున్నారు. దేశంలోని 16 రాష్ట్రాల్లో బీడీ కార్మికులు ఉన్నా, వారికి పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణే కావడం విశేషం. మెదక్లో సీఎం కేసీఆర్ దివ్యాంగుల, టేకేదారుల పింఛన్ల పంపిణీని ప్రారంభించిన అనంతరం, రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ఏకకాలంలో ప్రారంభించనున్నారు. టేకేదారులు, ప్యాకర్లు సీఎం కేసీఆర్కు రుణపడి ఉంటారని తెలంగాణ టేకేదారుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రూప్సింగ్ తెలిపారు.



## ఒక్క హామీ నెరవేర్చని కేసీఆర్

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రంలో ఏర్పడే ఇందిరమ్మ రాజ్యంలో నెలకు రూ.4వేల పింఛన్ ఇస్తామని పునరుద్ఘాటించారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బీడి కార్మికులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, ఎయిడ్స్ బాధితులు, పైలేరియా, డయాలిసిస్ పేషంట్లకు నెలకు రూ.4 వేల పింఛన్ ఇస్తామన్నారు. తెలంగాణ వస్తే బతుకులు బాగుపడతాయని చెప్పిన కేసీఆర్, అధికారంలోకి వచ్చాక పేదల సంక్షేమాన్ని విస్మరించారని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. రైతు వ్యతిరేకి అయిన కేసీఆర్ సీఎం అయ్యాక రాష్ట్రంలో 88 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆరోపించారు. రాష్ట్ర సంపదను తన కుటుంబసభ్యులకు దోచి పెడుతున్నారని, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ధ్వజమెత్తారు. వేల ఎకరాల భూములను ఆక్రమించుకున్నారని, ఇదేమని ప్రశ్నిస్తే పోలీసులను పంపి కేసులు పెడుతున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని, ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.5 లక్షల వరకు వైద్య ఖర్చులు భరిస్తామని, ఇల్లు కట్టుకునే ప్రతి పేదవాడికి రూ.5 లక్షల సాయం చేస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

## మహిళాబిల్లు పట్ల బీజేపీ మోసం

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతుందన్నారు. భారీ మెజారిటీ ఉన్న మహిళా బిల్లును ఎందుకు ఆమోదించడం లేదు ? అని ఆమె ప్రశ్నించారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తూ చట్టాన్ని తీసుకురండి అని ఆమె డిమాండ్ చేశారు. మీ రాజకీయ అభద్రతాభావాన్ని మహిళా ప్రాతినిధ్యానికి ముడి పెట్టకండి అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై కల్వకుంట్ల కవిత ఫైర్ అయ్యారు.చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తామని బీజేపీ రెండుసార్లు హామీ ఇచ్చి మోసం చేసిందని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. భారీ మెజారిటీ ఉన్నప్పటికీ బిల్లును ఎందుకు ఆమోదించడం లేదని నిలదీశారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ టికెట్ల పంపిణీ పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ గా కల్వకుంట్ల కవితమంగళవారం రోజున ట్విట్టర్ ద్వారా తీవ్రంగా స్పందించారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం ఉన్నది కాబట్టే దేశంలో 14 లక్షల మంది మహిళలు స్థానిక సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు. చట్టసభల్లోనూ రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం తీసుకురానిదే పరిస్థితులు మార్పు సాధ్యం కాదని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో జరిగే ఎన్నికల్లో బీజేపీ కాంగ్రెస్ తో పాటు ఇతర పార్టీలు మహిళలకు ఎన్ని టికెట్లు కేటాయిస్తాయో చూద్దామని తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ టికెట్ల పంపిణీ పై మీరు వెళ్లగకుతున్న అక్కసును తాము అర్థం చేసుకుంటున్నామని, టికెట్లు రాని అభ్యర్థులను లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. మీ రాజకీయ అభద్రతభావాన్ని మహిళ ప్రాతినిధ్యానికి ముడి పెట్టవద్దని హితవు పలికారు. పార్లమెంటు సీట్ల సంఖ్యను పెంచి మూడో వంతు స్థానాలను మహిళలకు రిజర్వ్ చేయాలని సీఎం కేసీఆర్ ప్రతిపాదించారని, దీనిపై కేంద్ర ప్రభుత్వం ఏ చర్య తీసుకుందో చెప్పాలని కిషన్ రెడ్డిని ప్రశ్నించారు. మహిళా హక్కుల పై కిషన్ రెడ్డి ఆందోళన ఆశ్చర్యపరిచినప్పటికీ స్వాగతిస్తున్నానని, చివరికి బీజేపీ నుంచి ఎవరోఒకరు సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న డిమాండ్‌ను ధ్రువీకరించారని పేర్కొన్నారు.

## కేసీఆర్‌కు ఎదురుదెబ్బ ఖాయం

న్యూఢిల్లీ/హైదరాబాద్, ఆగస్టు 22 (మనం న్యూస్): బీఆర్ఎస్ ప్రకటించిన 115 మంది అభ్యర్థుల జాబితాను చూస్తే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్‌కు ఎదురుదెబ్బ తగలడం ఖాయమని స్పష్టమవుతోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్టీ రాష్ట్ర ఇన్చార్జి తరుణ్ ఛుగ్ పేర్కొన్నారు. కనీసం 20 మంది ఎమ్మెల్యేలు దళిత బంధు పథకంలో 30శాతం లంచం తీసుకుంటున్నట్టు తనకు సమాచారం ఉందన్న కేసీఆర్.. ఆ అవినీతిని సమర్థిస్తూ మళ్లీ అభ్యర్థులుగా ఖరారు చేయడం దేనికి సంకేతమని ఒక ప్రకటనలో ప్రశ్నించారు. పాచిపోయిన కూరను మళ్లీ వేడి చేసినట్టు.. చెడిపోయిన ఎమ్మెల్యేలనే మళ్లీ ప్రజలకు అందించే ప్రయత్నంలో కేసీఆర్ ఉన్నారు. కేసీఆర్, ఆయన పార్టీ సిగ్గు తప్పిన విధానాన్ని చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారు. సీఎం కేసీఆరే స్వయంగా పెద్ద అవినీతిపరుడు. అవినీతిలో ఆయన ఆవిష్కరిస్తున్న కొత్త విధానాలకు ఆస్కార్ స్థాయి అవార్డు ఇవ్వవచ్చు..అని తరుణ్ ఛుగ్ వ్యాఖ్యానించారు.

**మహిళలకు సీట్లు ఏవి?**

అసెంబ్లీ, పార్లమెంట్లో మహిళలకు 30శాతం రిజర్వేషన్లు కల్పించాలంటూ కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఢిల్లీలో ధర్నా చేశారని.. ఇప్పుడు బీఆర్ఎస్ 115 మంది అభ్యర్థుల్లో ఏడుగురే మహిళలకు టికెట్ ఇవ్వడం దేనికి సంకేతమని తరుణ్ ఛుగ్ నిలదీశారు. సొంత పార్టీలో మహిళలకు జరిగిన అన్యాయాన్ని కవిత ఎలా సమర్థిస్తారని ప్రశ్నించారు. మునుగోడు ఉప ఎన్నికల సమయంలో సీపీఐ, సీపీఎంలతో దోస్తీ కట్టి, కలిసే ఉంటామని ప్రకటించిన కేసీఆర్.. ఇప్పుడు వదిలేశారని పేర్కొన్నారు. కేసీఆర్ అవకాశవాద రాజకీయాలకు ఇది నిదర్శనమని.. తెలంగాణ ఉద్యమ సమయంలోనూ విద్యార్థులు, ఉద్యోగులు, ఉద్యమకారులను వాడుకుని వదిలేశారని ఆరోపించారు. అందుకే ప్రజలు బీఆర్ఎస్‌ను బంగాళాఖాతంలో కలిపేందుకు సిద్ధంగా ఉన్నారని, వచ్చేదీ బీజేపీ డబుల్ ఇంజన్ సర్కారేనని పేర్కొన్నారు.

## అద్భుత పర్యాటక కేంద్రంగా కరీంనగర్ రివర్ ఫ్రంట్

(మొదటిపేజీ తరువాయి)

ఐఎన్ఏ స్టూడియో ప్రతినిధులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 24 టీఎంసీల మానేరు జలశయాన్ని అద్భుతపర్యాటక ప్రాతంతంగా తీర్చిదిద్ది ప్రపంచస్థాయి పర్యాటకులను ఆకర్షించేలా తీగల వంతె న, మానేరురివర్ ఫ్రంట్ పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అందులో బాగంగా ఉజ్వల పార్కునుండి తీగల వంతెన వరకు అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. లోయర్ ప్రామినెడ్, అప్పర్ ప్రామినెడ్ పనులు ఆ తరువాత సివి ల్ పనులను చేపట్టాలని సూచించారు. పర్యాటకులను ఆకర్షించేలా పెడాస్టల్ బ్రిడ్జి, ఈకో మొబిలి కారిడార్, తెలంగాణ సంస్కృతి, పోరాట యోదులను గురించి వివరించేలా, బతుకమ్మగార్డెన్‌ల ఏ ర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డా: బి.గోపి, మేయర్ వై.సునీల్ రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, టూరిజం ఎస్.ఈ. సరిత, జిల్లా టూరిజం అధి కారి వెంకటేశ్వర్లు, ఎలక్ట్రిసిటీ ఎస్సీ గంగాధర్, కరీంనగర్ ఆర్డీఓ కె.మహేశ్వర్, ఐఎన్ఏ స్టూడియో ప్రతినిధులు హర్ష్ గోయల్, ఇతర అధికారులు పాల్గోన్నారు.

## కేసీఆర్ ఏం చేసినా కాంగ్రెస్‌దే గెలుపు

### మరోమారు జిమ్మిక్కులు పనిచేయవన్న కోమటిరెడ్డి



నల్గొండ, ఆగస్టు 22 (మనం న్యూస్): ఉచిత కరెంటును వ్యతిరేకించిన వ్యక్తి సీఎం కేసీఆర్ అని, డబ్బుల కోసం మద్యం టెండర్లు మూడు నెలల ముందే వేశారని, తెలంగాణలో కేసీఆర్‌ను ఎవరూ నమ్మే పరిస్థితి లేదని కాంగ్రెస్ ఎంపీ, టీపీసీసీ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. కేసీఆర్ జిమ్మిక్కులో ఇప్పటికే రెండుసార్లు ప్రజలు మోసపోయారని, మరోమారు మోసపోవడానికి సిద్ధంగా లేరన్నారు. కేసీఆర్ ఓటమి ఖాయమని, ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతున్నదని అన్నారు. మంగళవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌కు ఈసారి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సీఎం కేసీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని, కాంగ్రెస్ ఏం చేసిందో ఆయనకు తెలియదా.. అని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టిందే కాంగ్రెస్ అని.. శ్రీశైలం, కల్వకుర్తి, శ్రీరాంసాగర్ లాంటి ఎన్నో ప్రాజెక్టులను కాంగ్రెస్ పూర్తి చేసిందన్నారు. ఉమ్మడి ఏపీలో తెలంగాణ అభివృద్ధి కోసం కొట్లాడింది తామేనన్నారు. ఎస్ఎల్‌బీసీని అటకెక్కించారని విమర్శించారు. ఈ పదేళ్లలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వేల కోట్లు సంపాదించారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 1వ తేదీన పెన్షన్‌లు ఇచ్చామని, కేసీఆర్‌లాగా 15వ తేదీన ఇవ్వలేదని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.

## నేరస్తులపై నిఘా పెంచండి

హైదరాబాద్, ఆగస్టు 22 (మనం న్యూస్): నేరాలకు పాల్పడుతున్నవారిపై నిఘా పెంచాలని, అవసరమైతే రౌడీషిటర్లపై పీడీయాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ ఆదేశించారు. చీకటి ప్రదేశాల్లో, భారీ నిర్మాణాల దగ్గర సంఘ వ్యతిరేక కార్యకలాపాలు, ఫ్లై ఓవర్లు, పాఠశాలల వద్ద మద్యం, గంజాయి సేవించడంపై నిఘా ఉంచాలని సూచించారు. హైదరాబాద్, రాచకొండ, సైబరా బాద్ ట్రై-పోలీస్ కమిషనరేట్ల పరిధిలో నమోదవుతున్న నేరాలు, హత్యలపై హోంమంత్రి మంగళవారం డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ తెలంగాణ సచివాలయంలోని తన కార్యాలయంలో పోలీసు ఉన్న తాధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సమీక్షలో డీజీపీ అంజనీకుమార్, హోంశాఖ ముఖ్యకార్యదర్శి జితేందర్, కమిషనర్లు సీవీ ఆనంద్, స్టీఫెన్ రవీంద్ర, డీఎస్ చౌహాన్, సీఐడీ అడిషనల్ డీజీ మహేశ్ భగవత్ పాల్గొన్నారు. హోంమంత్రి మాట్లా డుతూ చాంద్రాయణగుట్ట, పహాడీషరీఫ్, బండ్లగూడ తదితర ప్రాంతాల్లో, ముఖ్యంగా హైదరాబాద్ పాతబస్తీలోని ఫంక్షన్ హాళ్లు, హోటళ్లు, జిమ్లు, పాన్ షాపులు ప్రభుత్వం నిర్దేశించిన సమయాల ప్రకారం మూతపడేలా చూడాలని సూచించారు. వాట్సాప్, ఇతర సోషల్ మీడియాలో రెచ్చగొట్టే సందేశాలను కొన్ని గ్రూపులు ప్రబలంగా ప్రసారం చేస్తున్నాయని, దీని ఫలితంగా ప్రజలలో తప్పుడు ప్రచారాలు జరిగే అవకాశం ఉందని హోంమంత్రి అన్నారు. ఫంక్షన్ హాళ్లలో అర్ధరాత్రి వరకు గడపవద్దని ప్రజలను కోరారు. విధి నిర్వహణలోని పోలీసులకు ప్రజలు సహకరించాలని, భద్రత కోసం ప్రజలకు సేవ చేయడానికి పోలీసులకు చేయూతనివ్వాలన్నారు.

# పోడు భూముల పట్టాలు లబ్ధిదారులకు అందించాలి

- అనాథలుగా మారిన చిన్నారులను ఆదుకుంటాం
- నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దౌల్తాబాద్, ఆగస్టు 22, మనం న్యూస్: పోడు భూముల పట్టాలను ప్రభుత్వం లబ్ధిదారులకు వెంటనే అందజేయాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. దౌల్తాబాద్ మండల పరిధిలోని లింగాయపల్లి తండాలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని మంగళవారం రోజున ఆయన ప్రారంభించి మాట్లాడారు. గతంలో ఎన్ఆర్‌జిఎస్ నిధులు రూ.11 లక్షలతో అసంపూర్తిగా ఉన్న భవనాన్ని సిడిపి నిధులు రూ.10 లక్షలు కలిపి భవనాన్ని పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. తండావాసులకు పోడు భూములు ఎక్కువ ఉంటాయి కాబట్టి వారికి త్వరలోనే పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పోడు భూముల విషయమై కలెక్టర్‌తో మాట్లాడి పట్టాలు అతి త్వరలోనే అందేలా చూస్తామన్నారు. అనంతరం ఇందుప్రియాల్ గ్రామంలో ఇటీవల దొడ్డి యాదగిరి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుమార్తెలు ముగ్గురు అనాథలుగా మిగిలిపోవడం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తండ్రిని కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న పిల్లలను అనాథలుగా మార్చవద్దని, వారికి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. పిల్లలకు ఎల్లవేళలా తాము అండగా నిలిచి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. పిల్లల బాగోగుల నిమిత్తం తక్షణ ఆర్థిక సాయం అందించి ఎమ్మెల్యే తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో లింగాయపల్లి తండా గ్రామ సర్పంచ్ బానోతు దేవి యాదగిరి, సెక్రటరీ ప్రత్యూష, మండల పార్టీ అధ్యక్షులు కిషన్, ఎంపిటిసి లక్ష్మి నరసమ్మ, నాయకులు భూపాల్‌రెడ్డి, రామస్వామి గౌడ్, ప్రసాద్‌రావు, సత్యనారాయణ గౌడ్, శ్రీనివాస్, అనిల్‌రెడ్డి, స్వామి, కన్నారెడ్డి, భాను, రాజిరెడ్డి, అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







## నిరుపేద కుటుంబాలకు బియ్యం అందజేత

- బీజేపీ మండల ఉపాధ్యక్షులు నంట స్వామిరెడ్డి



తొగుట, ఆగస్టు 22, మనం న్యూస్: నిరుపేద కుటుంబాలకు బీజేపి పార్టీ పక్షాన అండగా ఉంటామని, ఎమ్మెల్యే రఘునందన్‌రావు సహకారంతో బాధిత కుటుంబాలకు బియ్యం అందజేశామని మండల బీజేపి పార్టీ ఉపాధ్యక్షులు నంట స్వామిరెడ్డి మంగళవారం తెలిపారు. తొగుట మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో ఇటీవల మృతి చెందిన మ్యాడబోయిన రాజగౌడ్, కర్రోళ్ల బాలవ్వ కుటుంబ సభ్యులకు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు సహకారంతో బాధిత కుటుంబాలకు 75 కేజీల చొప్పున 150 కేజీల బియ్యాన్ని అందజేశారు. అనంతరం స్వామిరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వారికి మరేదైనా అవసరమైన పక్షంలో బీజేపి పార్టీ పక్షాన అండగా ఉంటా మని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూత్ అధ్యక్షు లు గుల్ల రాజు, బీమరి నర్సింలు, ఎయ్య సంతోష్, స్వామి గౌడ్, మండల స్వామి, అల్వాల రాజేష్, ఉప్పరి నాంపల్లి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- ఏఐఎస్‌బి జిల్లా అధ్యక్షులు పుల్లని వేణు



చేర్యాల, ఆగస్టు 22, మనం న్యూస్: మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐఎస్‌బి జిల్లా అధ్యక్షులు పుల్లని వేణు డిమాండ్ చేశారు. మంగళవారం రోజున మండల కేంద్రంలోని బాలికల పాఠశాల, చుంచనకోట, వీరన్నపేట, జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలను సందర్శించి కమిటీలు, మెంబర్‌షిప్ కార్యక్రమం చేపట్టారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యను బోధించడానికి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. పెండింగ్‌లో ఉన్న వంట కార్మికుల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, స్కావెంజర్ల సమస్య తీవ్రంగా బాధిస్తుందన్నారు. వీరన్నపేట పాఠశాల లో మరు గుదొడ్లు, ప్రహారీగోడ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశా రు. ఈ కా ర్యక్రమంలో మండల అధ్యక్షులు ఆత్మకూరి హరికృష్ణ, నాయకులు వె ల్ది సాయికిరణ్‌రెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## దామోదర రాజనర్సింహకు శుభాకాంక్షలు తెలిపిన చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



తొగుట, ఆగస్టు 22, మనం న్యూస్: జాతీయ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ శాశ్వత ఆహ్వానితులుగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహకు మంగళవారం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పదవులలో అత్యున్నత పదవులలో ఒక్కటైన జాతీయ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ శాశ్వత ఆహ్వానితులుగా ఉమ్మడి రాష్ట్రంలో డిప్యూటీ సీఎంగా పని చేసిన దామోదర రాజనరసింహకు ఈ పదవి రావడం గర్వించదగ్గ విషయమని, కాంగ్రెస్ పార్టీలో ఎన్నో పదవులు నిర్వర్తించి కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించిన అధిష్టానం తెలంగాణ ప్రాంతం నుండి పార్టీ కేంద్ర స్థాయిలో ఉన్నత పదవి ఇవ్వడం సంతోషించదగ్గ విషయమన్నారు.

## దళిత వర్కింగ్ జర్నలిస్టు వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ ఎన్నిక



చేర్యాల, ఆగస్టు 22, మనం న్యూస్: చేర్యాల పట్టణ కేంద్రంలో దళిత వర్కింగ్ జర్నలిస్టు వెల్ఫేర్ సొసైటీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు జంగం రాజలింగం ఆధ్వర్యంలో చేర్యాల, కొమురవెల్లి, దూల్మిట్ట, నాలుగు మండలాలను కలిపి నూతన కమిటీని నియమించారు. అధ్యక్షులుగా వెంకి కనకయ్య, గౌరవ అధ్యక్షులు నవజీవన్, ఉపాధ్యక్షులుగా దాసు మహేందర్, తాడెం యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా సిలివేరు నవీన్ కుమార్, కోశాధికారిగా ముస్త్యాల పర్శరాములు, సలహాదారులుగా పాకాల జాకబ్, మల్గిరి బిక్షపతి, చింతల విజయ్‌కుమార్, మైసంపల్లి, నాగరాజు, కర్రోల్ల అన్నమ్మ, పిఆర్ఓ జీడికంటి సుధాకర్‌ను ఎన్నుకున్నారు. అనంతనం డిడబ్ల్యూజేఎస్ జిల్లా అధ్యక్షులు జంగం రాజలింగం మాట్లాడుతూ దళిత వర్కింగ్ జర్నలిస్టు సొసైటీ చేర్యాల డివిజన్ నూతన కమిటీకి అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ దళిత జర్నలిస్టులను సూచిస్తూ జర్నలిజంలో నిజాయితీగా వార్తలను రాస్తూ జర్నలిజం విలువలను కాపాడాలన్నారు.

## ప్రాజెక్టులతో రైతుల సాగునీటి కష్టాలు తీరుతాయి

- మహారాష్ట్ర సభ్యుల బృందం ప్రశంస
- మల్లన్న సాగర్‌ను సందర్శించిన మహారాష్ట్ర సభ్యుల బృందం



తొగుట, ఆగస్టు 22, మనం న్యూస్: తెలంగాణ రైతులకు ప్రభుత్వం నిర్మిస్తున్న ప్రాజెక్టుల ద్వారా సాగునీటి కష్టాలు తీరుతాయని మహారాష్ట్ర సభ్యుల బృందం కొనియాడారు. మంగళవారం తొగుట మండలంలోని తుక్కాపూర్ గ్రామంలోని మల్లన్న సాగర్ ప్రాజెక్టును, తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, చేసిన నీటిపారుదల వ్యవస్థపై అధ్యయనంలో భాగంగా మహారాష్ట్రకు చెందిన వంద మంది సభ్యులతో కూడిన బృందం మల్లన్న సాగర్ ప్రాజెక్టును సందర్శించి అధికారుల నుండి ప్రాజెక్టు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మేడిగడ్డ వద్ద గోదావరి వద్ద నుండి పది పంపుహౌజ్‌లతో నీటిని ఎత్తిపోసి కొండపోచమ్మ వరకు సరఫరా చేస్తున్న మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టు లిఫ్ట్ పథకం గురించి వారికి వివరించారు. పంపుల కెపాసిటీ, లిఫ్టింగ్ ఎత్తు, నీటి లిఫ్టింగ్ పరిమాణం గురించి వారికి వివరించారు. ప్రతి గ్రామంలోని మార్గమ్యధలో ఉన్న సరస్సులు, నీటి వనరులను అనుసంధానించే ట్యాంకులను సక్రమంగా నింపడం ద్వారా కాలువ ఆయకట్టుకు అందించడం కోసం సంవత్సరానికి 240 టిఎంసీల నీటిని ఎత్తిపోసేందుకు ఈ పథకం రూపొందించబడిందని, ఈ పథకంలో 147 టిఎంసీల నిల్వ సామర్థ్యం ఉందని, దీని వల్ల వర్షాభావ పరిస్థితులతో సంబంధం లేకుండా రైతులకు అవసరమైనపుడు నీటిని సరఫరా చేయవచ్చన్నారు. ఆయకట్టుకు లబ్ధి చేకూర్చిన పలు అంశాలను వివరించారు. రైతుల ప్రయోజనాల కోసందేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇంతపెద్ద ప్రాజెక్టును నిర్మించలేదని ప్రతినిధుల బృందం అభిప్రాయం వ్యక్తం చేసింది. ఇంత వేగంగా ఇంతటి భారీ ప్రాజెక్టును పూర్తి చేయడంలో తెలంగాణ ప్రభుత్వ అంకితభావాన్ని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఎస్ఈ వేణు, బస్వరాజ్, ఈఈ సాయిబాబా, డిఈఈ శ్రీనివాస్‌రావు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



దౌల్తాబాద్, ఆగస్టు 22, మనం న్యూస్: దౌల్తాబాద్ మండల పరిధిలోని గాజులపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్టు గొల్లపల్లి నగేష్ తండ్రి గొల్లపల్లి లింగయ్య నాలుగు రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు మంగళవారం రోజున వారి కుటుంబాన్ని పరామర్శించి లింగయ్య హఠాన్మరణం చాలా బాధాకరమని, ఆయన మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నానన్నారు. అధైర్య పడవద్దని, ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. పరామర్శించిన వారిలో బీజేపి మండల అధ్యక్షులు పోతురాజు కిషన్, భూపాల్‌రెడ్డి, సత్యనారాయణ గౌడ్, అనిల్‌రెడ్డి, ప్రసాద్ రావు, చేగుంట వైస్ ఎంపిపి రామచంద్రన్, భానుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



మిరుదొడ్డి, ఆగస్టు 22, మనం న్యూస్: మిరుదొడ్డి గ్రామంలో ఇటీవల మృతి చెందిన గొట్టం కోటేశ్వర్ కుటుంబాన్ని మంగళవారం సీనియర్ జర్నలిస్టు పులిమామిడి (కిష్టాపూర్ మాజీ సర్పంచ్) రాజ్‌గోపాల్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. యువకుడు కోటేశ్వర్ మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఆయన వెంట బీజేపి నాయకులు పానుగంటి శ్రీనివాస్‌తోపాటు తదితరులు ఉన్నారు.

## గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- కర్ణాటక బీజేపి ఎమ్మెల్యే సురేష్ శెట్టి



పాపన్నపేట, ఆగస్టు 22, మనం న్యూస్: రాబోయే ఎన్నికల్లో బీజేపి గెలుపే లక్ష్యంగా పని చేయాలని భారతీయ జనతా పార్టీ కర్ణాటక ఉడిపి ఎమ్మెల్యే సురేష్ శెట్టి పాపన్నపేట పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం పాపన్నపేట మండలంలో పర్యటించిన ఆయన మొదటగా ఏడుపాయల శ్రీ వనదుర్గామాతను దర్శించుకొని వివిధ గ్రామాల్లో బీజేపి పార్టీ ప్రముఖ్‌లను కలిసి మండలంలో పార్టీ పరిస్థితిని గురించి చర్చించారు. అనంతరం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పార్టీ గెలుపే లక్ష్యంగా కష్టపడి పని చేయాలని సూచించారు. కొన్నిసార్లు అసాధ్యాలు సైతం సుసాధ్యమవుతాయని, కష్టపడితేనే ఫలితం దక్కుతుందన్నారు. బీజేపి పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలని, క్షేత్ర స్థాయిలో పార్టీని పటిష్టం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితి ఏ విధంగా ఉందనే విషయాన్ని జాతీయ నాయకత్వానికి వివరిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, రాష్ట్రకార్యవర్గ సభ్యులు నందు జనార్ధన్‌రెడ్డి, తాళ్లపల్లి రాజశేఖర్, జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శులుసుధాకర్‌రెడ్డి, నల్లాల విజయ్, అసెంబ్లీ కన్వీనర్ ఎక్కలదేవి మధుసూదన్, పార్లమెంట్ విస్తారక్ రిషి, నిజాంపేట జెడ్పిటిసి పంజా విజయ్‌కుమార్, నాయకులు ఆకుల సుధాకర్, బిక్షపతి, నీరుడి సత్యనారాయణ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలపై విద్యార్థులకు అవగాహన

- రోడ్డు నియమాలు పాటిస్తే ప్రమాదాల నివారణ సాధ్యం
- గజ్వేల్ ట్రాఫిక్ సిఐ తిరుపతి



గజ్వేల్, ఆగస్టు 22, మనం న్యూస్: విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే ట్రాఫిక్ నియమ నిబంధనలు తెలుసుకొని ఉండాలని, రోడ్డు నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని గజ్వేల్ ట్రాఫిక్ సిఐ తిరుపతి అన్నారు. సిద్దిపేట సిపి శ్వేత ఆదేశానుసారం మంగళవారం గజ్వేల్‌లోని పాఠశాల సెయింట్ జోసెఫ్ స్కూల్, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మైనర్ డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చన్నారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు నడపవద్దని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు ఆపటించి రోడ్డుకు ఇరు వైపులా ఏర్పాటు చేసిన సైన్ బోర్డులను పాటిస్తూ నడవాలన్నారు. ప్రతి విద్యార్థి రోడ్డు భద్రత గురించి తమ తల్లిదండ్రులకు వివరించాలని, వీలైనంత వరకు నెమ్మదిగా వెళ్తే ప్రమాదాలను నివారించవచ్చన్నారు. అతివేగంగా వాహనాలు నడపడం ద్వారా మనతోపాటు ఇతరులకు ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున వాహనాలను నెమ్మదిగా నిబంధనలకు లోబడి నడిపించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనదారులకు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బ్రిజిత్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఆలయాలను కూల్చివేస్తే సహించేది లేదు

- విహెచ్‌పి, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నిరసన



సిద్దిపేట అర్బన్, ఆగస్టు 22, మనం న్యూస్: అక్రమంగా ఆలయాలను కూల్చివేస్తే ఉపేక్షించేది లేదని మెదక్ విభాగ్ సహ కార్యదర్శి గ్యాదరి రాజారాం అన్నారు. మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి మెరుపు గుట్టపై ఉన్న పురాతన లక్ష్మీనరసింహ దేవాలయాన్ని విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ కార్యకర్తలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రాజారాం మాట్లాడుతూ దాదాపు 15 ఎకరాల గుట్టను అక్రమ మైనింగ్ తవ్వకాల పేరుతో మట్టిని తరలిస్తున్నారన్నారు. గుట్టపై వందల సంవత్సరాల క్రితం వెలిసిన లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని కూల్చివేశారని, మట్టి తవ్వకాల పేరుతో దేవాలయాలను కూల్చివేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఆలయానికి సంబంధించిన స్తంభాలు బొందలో పడేశారని, ఈ అక్రమదారులపై ప్రభుత్వం స్పందించి కఠిన చర్యలు తీసుకొని అక్కడి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని పునర్నిర్మాణం చేయాలన్నారు. గుట్ట స్థలాన్ని స్వామి వారి ఆలయానికి కేటాయించాలని విహెచ్‌పి, బజరంగ్‌దళ్ డిమాండ్ చేస్తుందన్నారు. ఆలయ నిర్మాణం చేపట్టకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరేష్, శ్రీనివాస్, ధర్మప్రసాద్, సత్యం, మిట్టపల్లి గ్రామస్తులు, కార్యకర్తలు

## దామోదర్ రాజనర్సింహకు కాంగ్రెస్ నాయకుల శుభాకాంక్షలు



సిద్దిపేట, ఆగస్టు 22, మనం న్యూస్: జాతీయ కాంగ్రెస్ పార్టీ శాశ్వత ఆహ్వానితులుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ నియామకం పట్ల సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్, మార్క సతీష్ గౌడ్‌ల ఆధ్వర్యంలో దామోదర్ రాజనర్సింహను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను గజమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందన్నారు. పార్టీ కోసం పని చేసే వారికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. జాతీయ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ శాశ్వత ఆహ్వానితులుగా దామోదర్ రాజనర్సింహ నియామకానికి సహకరించిన సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో త్వరలోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రజాక్షేత్రంలో బీజేపి, బీఆర్ఎస్‌లకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్, ఉపాధ్యక్షులు సందబోయిన పర్శరామ్, యూత్ కాంగ్రెస్ చిన్నకోడూరు మండల అధ్యక్షులు ఉడుత జయంత్, ఎన్ఎస్ఐ మండల అధ్యక్షులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో సర్పంచ్ మృతి



సిద్దిపేట అర్బన్, ఆగస్టు 22, మనం న్యూస్: అనారోగ్యం తో సర్పంచ్ మృతి చెందిన సంఘటన మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన క థనం ప్రకారం సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని వెల్కటూ ర్ గ్రామ సర్పంచ్ మల్లమారి ఎల్లవ్వ (63) గత కొంత కాలం గా అనారోగ్యంతో బాధపడుతుంది. చికిత్స నిమిత్తం ఇటీవల ప్రభుత్వాసుపత్రిలో చేర్చి చికిత్స అందించగా మంగళవారం చి కిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ మృతి పట్ల ఎంపిటిసి, ప్రజాప్రతినిధులు తమ సంతాపం వ్య క్తం చేశారు.

# నా జీవితం ప్రజా సేవకు అంకితం

- ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ, ఆగస్టు 22, మనం న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుడు సీఎం కేసీఆర్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో మరోసారి నాకు టికెట్ కేటాయించినందుకు బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక, అధ్యక్షుడు సీఎం కేసీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ కు కతజ్ఞతలు తెలిపారు ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2005 లో నేను టిఆర్ఎస్ పార్టీలో చేరిన తర్వాత నాకు అప్పటి డివిజన్ 37 వ కార్పొరేటర్ టికెట్ ఇస్తే కార్పొరేటర్ గా గెలిచిపించిన ప్రజలకు అప్పటి టిఆర్ఎస్ కార్యకర్తలకు ధన్యవాదాలు, 2009 లో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే తెలంగాణ ఉద్యమంలో నాకు వెన్నంటి ఉంది నన్ను గెలిపించారు. తెలంగాణ కోసం రాజీనామా చేస్తే బై ఎలక్షన్స్ లో బారి మెజార్టీతో గెలిపించారు. 2014 లో ప్రత్యేక రాష్టం ఏర్పాటుతో మరోసారి గెలిపించిన ప్రజలకు కతజ్ఞతలు.. ప్రతిపక్ష పార్టీలకు సవాల్ విసురుతున్న అనేక అభివద్ధి కార్యక్రమాలు చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ, ఖాజిపేట ఫాతిమా నగర్ లో ఉన్న బ్రిడ్జి ని నూతన నిర్మాణం చేస్తున్నాం, నగర ప్రజలకు వాకింగ్ ట్రాక్, సైకిలింగ్, నగరంలో 66 కాలనీ లలో 66 పార్కులు ఏర్పాటు చేసాం.. 15 కోట్ల తో పబ్లిక్ గార్డెన్ ను అభివద్ధి చేశాము, అన్నీ మతాలకు కమిటీ హాల్ నిర్మాణం, కార్మికుల కోసం కార్మిక భవన్ నిర్మాణం.. నగరంలో ఇంత అభివద్ధి చేసినా కళ్ళు ఉండి చూడలేని విదంగా



మాట్లాడుతున్న రాజకీయ పార్టీల నేతలు ఏం సమాధానం చెపుతారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో సరైన వసతుల లేకుండా ఉంటే అభివద్ధి చేసి పాటశాలలలో మౌలిక వసతుల ఏర్పాటు చేసాము. ఎన్నికలు ఎప్పుడొచ్చిన పశ్చిమ నియోజకవర్గ ప్రజలు, ఉద్యమ కారులు, గెలిపించాలని హదయ పూర్వకంగా శిరస్సు వంచి వేడుకుంటున్నాను.. నా జీవితం ప్రజా సేవకు అంకితమన్నారు ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం బాస్కర్.

## గొల్ల కురుమల ఆర్థిక, సామాజికాభివృద్ధి సాధనకే గొర్రెల పంపిణీ

- ఎమ్మెల్యే అరూరి



వరంగల్, ఆగస్టు 22, మనం న్యూస్ : గ్రామీణ గొల్ల, కురుమలు ఆర్థికంగా, సామాజికంగా అభివద్ధి సాధించాలనే ఉద్దేశ్యం తోనే గొర్రెల పంపిణీ పథకానికి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. రెండవ విడత గొర్రెల పంపిణిలో భాగంగా గ్రేటర్ వరంగల్ 45 వ డివిజన్ రాంపేట గ్రామానికి చెందిన లబ్ధిదారులకు 21 లక్షల విలువ చేసే 12 యూనిట్ల గొర్రెలను ఎమ్మెల్యే అరూరి రమేష్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 70 శాతం సబ్సిడీతో, 25 శాతం లబ్దిదారని వాటాతో గొర్రెలను లబ్ధిదారులకు అందజేస్తుంన్నారని తెలిపారు. మాంసం ఉత్పత్తులకు భారీ డిమాండ్ ఉందని, తెలంగాణ రాష్ట్రంలో మాంసం దిగుమతి నుండి ఎగుమతి చేసే స్థాయికి ఎదుగుతొందని పేర్కొన్నారు. గొర్ల కాపరులు గొర్రెలను మంచిగా పెంచి, వారి కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. గొర్రె కాపరులు ఈ పథకాన్ని సద్వినియోగపరచుకొని ఆర్థికంగా బలపడే విధంగా గొర్రెల పెంపకం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్ రావు, పిఏసిఎస్ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ అనుమతులు మంజూరు చేసిన ఫారెస్ట్ అధికారులకు జడ్పీ చైర్మన్ల కతజ్ఞతలు



మల్హార్, ఆగస్టు 22, మనం న్యూస్ : పెద్దతూండ్ల నుండి భూపాలపల్లి రహదారికి అటవీ అనుమతులు మంజూరు చేసిన అటవీశాఖ ఉన్నతాధికారులను బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ ఫారెస్ట్ భవన్ లోని వారి కార్యాలయంలో మంగళవారం కలిసి కతజ్ఞతలు తెలిపారు. ఇన్స్పెక్టర్ జెనరల్ ఆఫ్ ఫారెస్ట్ డా. త్రినాథ్ కుమార్, ప్రధాన అటవీ ముఖ్య రక్షణాధికారి రాకేష్ మోహన్ డొబ్రియాల్, ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ మోహన్ సి పారెయిన్ లను కలిసి తమ విజ్ఞప్తి మేరకు అనుమతులు మంజూరు చేసినందుకు పూల బొకే అందించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మీరు ప్రతిపాదన చేసిన అటవీ అనుమతులు కోరిన ప్రదేశంలో ఎలాంటి ఉల్లంఘనలు జరుగనందున మీ న్యాయమైన కోరికను పరిగణలోకి తీసుకుని తాము అనుమతులు మంజూరు చేశామని, అటవీ ప్రాంతంలో అభివద్ధి పనులు చేయాలనుకునే వారు మీలాగ వాయిలేషన్ లేకుండా అనుమతుల కోసం ప్రయత్నం చేయాలని వారు అభినందించారు. వారి వెంట బిఆర్స్ యువనాయకుడు జక్కు రాకేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ ఉన్నారు.

## ముసాయిదా ఓటర్ల జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపండి

- ఈఆర్ఓ, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా



వరంగల్, ఆగస్టు 22, మనం ప్రతినిధి : జారీచేసిన ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తెలపాలని వరంగల్ తూర్పు ఈఆర్ఓ, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. మంగళవారం సాయంత్రం బల్దియా ప్రధాన కార్యాలయ కౌన్సిల్ హాల్ లో ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కమిషనర్ రిజ్వాన్ బాషా, వరంగల్, ఖిలా వరంగల్ తహసిల్దార్లు మహ్మద్ ఇక్బాల్, నాగేశ్వర్ రావు లతో కలసి చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు సోమవారం వరంగల్ తూర్పు నియోజక వర్గం లోని మొత్తం 2,42,084 జనరల్ ఓటర్లు, 14 ఎన్ఆర్ఐ ఓటర్లు, 86 సర్వీస్ ఓటర్ల ముసాయిదాను సిద్ధం చేసి ప్రచురించడం జరిగిందని, ముసాయిదాను పరిశీలించి ఓటరుగా ఇప్పటి వరకు గుర్తించబడని, తప్పొప్పుల సవరణ, లిస్టులో ఉన్నటువంటి పేర్లపై ఆక్షేపనలు, అభ్యంతరాలను తెలపడానికి అగస్టు 21 నుండి సెప్టెంబర్ 19 వరకు గడువు ఇవ్వడం జరుగుతుందని, వచ్చిన అక్షేపణ లను విచారణ చేసి సెప్టెంబర్ 28 నాటికి ఆక్షేపణలు, అభ్యంతరాలను పరిశీలన జరుగుతుందని తెలిపారు. అక్టోబర్ 1 న తుది ప్రచురణ కొరకు ఎలక్షన్ కమీషన్ అనుమతిని పొంది, అక్టోబర్ 4 న తుది జాబితాను ప్రచురించడం జరుగుతందని తెలిపారు. సోమవారం జారీ చేసిన ముసాయిదా ఓటరు జాబితాను చూసుకోని కొత్త ఓటరు నమోదు కొరకు ఫారం-6, తప్పొప్పుల సవరణకు ఫారం-8, ఓటర్ల జాబితాలోని పేర్ల పై ఆక్షేపనలు, వలస పోయిన, చనిపోయిన వారి వివరాలు తెలపడానికి ఫారం-7 ను వినియోగించుకోవాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో తహశీల్దార్లు ఇక్బాల్, నాగేశ్వర్ రావు లతో పాటు రాజకీయ పార్టీల ప్రతినిధులు బైరి శ్యామ్, గన్నారపు రమేష్, పోతు కుమారస్వామి, దాసరి రాజేష్, ముంద్రాతి వెంకటేశ్వర్లు, బైరి నాగరాజు, నాగపురి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలి

- సిపిఎం పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్



పరకాల, ఆగస్టు 22, మనం న్యూస్ : పట్టణంలో నిరుపేద కుటుంబాలకు డబల్ బెడ్ రూమ్, అకాల వర్షానికి ఇండ్లు కోల్పోయిన వారికి స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలి పట్టణ సిపిఎం పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ అన్నారు పేద కుటుంబాలకు కనీసం డబల్ బెడ్ రూమ్ ఇవ్వని పరిస్థితి ఉందని నిరుపేదలను పట్టించుకునే ప్రభుత్వం ఈ ప్రభుత్వం కాదని వారు ఎద్దేవా చేశారు అర్హులైన నిరుపేదలకు వెంటనే డబుల్ రూమ్ బెడ్ రూమ్ ఇప్పించాలని సీఎస్ఐ కాలనీలో డ్రైనేజీలు రోడ్లు లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు తెలంగాణ రాష్ట్రం వచ్చి 9 సంవత్సరాలు గడుస్తున్న రేషన్ కార్డు ఇవ్వని పరిస్థితి ఉందన్నారు ఇప్పటికైనా ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేర్చాలని అన్నారు లేదంటే రాబోయే రోజుల్లో పరకాల పట్టణంలో ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు సిపిఎం పార్టీ సిపిఎం నాయకులు మడికొండ ప్రశాంత్ బొచ్చు ఈశ్వర్ నితిన్ నాగరాజు రణధీర్ విజయ్ మహేష్ పాల్గొన్నారు

## పట్టపగలే పక్కా చోరీ

- ఒకే రోజు రెండు ఇండ్లన ఊడ్చేసిన దొంగలు
- గుర్తుతెలియని దొంగ ద్విచక్ర వాహనంతో రెండు లక్షల 50 వేల తో ఉడాయింపు



జనగామ, ఆగస్టు 22, మనం ప్రతినిధి : తిరుమల తిరుపతి దర్శనానికి వెళ్లి తిరిగి వచ్చేలోపే తాళాలు వేసి ఉన్న రెండు ఇండ్లను టార్గెట్ చేసి ద్విచక్ర వాహనం పలు వస్తువులతో పాటు రెండు లక్షల 50 వేలు పట్ట పగలే దొంగిలించిన సంఘటన జనగామ జిల్లా కేంద్రంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ జిల్లా కేంద్రంలోని బాలాజీ నగర్ లో గత కొన్ని సంవత్సరాలుగా జీవనం సాగిస్తున్న లోనె మధుమోహన్ జీ తిరుమల తిరుపతి దర్శనం కోసం ఈనెల 16 న వెళ్లి తిరిగి వచ్చేలోపే ఆదివారం మిట్ట మధ్యాహ్నం ఇంట్లో దొంగలు చొ రబడగా అదే రోజు కూరగాయల వ్యాపారి లక్ష్మి ఇంట్లో వస్తు వులతో రెండు లక్షల 50 వేలు పాటు మధుమోహన్ జీ ఇం ట్లో ఉన్న వాహనంతో ఉడాయించాడు. దర్శనానికి వెళ్లి తిరిగి వచ్చిన యజమాని పోలీసులకు సమాచారం ఇవ్వగా ఆధారా లు సేకరించి దొంగతనం జరిగిన తీరును పలు సీసీ కెమెరాల ద్వారా సేకరించడంతో దొంగిలించిన ద్విచక్రహనంపై దొంగ హైదరాబాద్ రోడ్డు వైపు వెళ్తున్నట్లు సీసీ ఫుటేజ్ లో నమోదవడం గుర్తించారు . ఒకే రోజు రెండు ఇండ్లలో దొంగతనం జరగడంతో కాలనీవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి దొంగల ఆచూకీ కోసం పలుకోనాల్లో దర్యాప్తు చేస్తున్నారు

## బస్వాపూర్ స్టేజ్ వద్ద రోడ్డు ప్రమాదం స్పాట్లో ఒకరు మృతి

కాటారం, ఆగస్టు 22, మనం న్యూస్ : కాటారం మండలంలోని బస్వా పూర్ స్టేజి వద్ద సోమవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమా దం జరిగింది. మహా ముత్తారం మండలంలోని ఉట్లపల్లి గ్రా మానికి చెందిన బీసుల పోచయ్య కాటారం నుండి భూపాలపల్లి వైపు వెళుతుండగా బస్వాపూ ర్ స్టేజ్ వద్ద అతివేగం వచ్చిన బొగ్గు టిప్పర్ బీసుల పోచయ్య ద్వి చక్ర వాహనాన్ని బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో పోచయ్య అక్కడికక్కడే మతి చెం దాడు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. సం ఘటన స్థలా నికి చేరుకున్న కాటారం ఎస్సై ఎం అభినవ్ మతదేహా న్ని పో స్టుమార్టం నిమిత్తం మహాదేవపూర్ సామాజిక ఆసుపత్రికి తర లించారు.

## ఉద్యమకారులను మరిస్తే పుట్టగతులు ఉండవు

- ఆంధ్ర పార్టీ పెత్తనాలు ఇంకెంతకాలం
- సెప్టెంబర్ 17న స్వతంత్ర సమరయోధులు ఉద్యమకారులకు సన్మానం
- చింత స్వామి రాష్ట్ర అధ్యక్షులు

స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 22, మనం న్యూస్ : ఎన్నో ఉద్యమాలు చేసి తెలంగాణను సాధిస్తే తెలంగాణ వచ్చిన తర్వాత తెలంగాణ ఉద్యమకారులను మరిస్తే కెసిఆర్ కు పుట్టగతులు ఉండవని తెలంగాణ ప్రగతి సమితి రాష్ట్ర అధ్యక్షులు చింత స్వామి అన్నారు మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముందుగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొని అమరులైనటువంటి వారందరికీ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు అనేక మంది ఉద్యమంలో పాల్గొని ఇప్పటికీ నిరుద్యోగులుగా ఉన్నారని ఆనాడు ఎందుకోసం తెలంగాణ ఉద్యమం చేశామంటూ కంటనీరు పెడుతున్నట్టు ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది ఉద్యమంలో పాల్గొంటే ఈరోజు కొంతమందికే పరిమితమైందని తెలంగాణలో ఇప్పటికీ ఆంధ్ర పెత్తనం కొనసాగుతున్నదని ఇలాంటివారు సెప్టెంబర్ 2 వరకు డేట్ లైన్ పెడుతున్నామని చంద్రశేఖర రావు వెంటనే ఇలాంటి వారిని తెలంగాణ నుండి తరిమి వేయాల్సిన అవసరం ఉందని వారు అన్నారు ఉద్యమాల చరిత్ర కలిగినటువంటి స్టేషన్ ఘన్పూర్ మండలం తాటికొండ గ్రామంలో సెప్టెంబర్ 17వ తేదీన స్వాతంత్ర సమర యోధులు తెలంగాణ ఉద్యమకారులు కవులు కళాకారులకు సన్మాన కార్య



క్రమాన్ని చేపడుతున్నట్టు రాష్ట్రంలో నలుమూలలో ఉన్నటువంటి అనేక మంది ఆ గ్రామానికి వస్తున్నారని వారు తెలిపారు. సర్దార్ సర్వాయి పాపన్న పేరుగాంచిన గ్రామము తాటికొండలో ఆనాడు 12 మంది సైన్యంతో ఉద్యమాన్ని చేపట్టి 12,000 మందిని తయారు చేసిన ఘనత సర్దార్ సర్వాయి పాపన్నకు దక్కినదని మొగలు సామ్రాజ్యాన్ని కడగడలా డించిన ఆయన నేటికీ ఆదర్శంగా నిలిచాడని చెప్పారు ఆయన పేరుతో అనేక కార్యక్రమాలు తాటికొండ గ్రామంలో నిర్వహిస్తున్నారని ఆయన ఏ ర్పాటు చేసిన గడి గోడలోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందు కు ఒక కమిటీని కూడా ఏర్పాటు చేస్తామని త్వరలోనే ఆ కమిటీని ప్రకటిస్తామని వారన్నారు రాష్ట్రం నలుమూలల నుండి వచ్చేటువంటి వారికి భోజన సౌకర్యం కూడా ఏర్పాటు చేశామని వారన్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్పిటిసి గుర్రం యాదగిరి మాజీ ఎంపీటీసీ పాతీ కుమార్, గట్టు శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుడు రంగయ్య, సమ్మయ్య, పులి శ్రీనివాస్ లతోపాటు పలువురు పాల్గొన్నారు

## పల్లె నిద్ర పేరుతో ఎన్ని జిమ్మిక్కులు చేసినా గుణపాఠం తప్పదు

- దూదిపాల బుచ్చిరెడ్డి
- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు



శాయంపేట, ఆగస్టు 22, మనం న్యూస్ : స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పల్లెనిద్ర పేరుతో మళ్ళీ ప్రజలను మభ్యపెట్టి రాబోయే ఎలక్షన్లలో లబ్ది పొందడానికి ప్రయత్నిస్తున్నారని కానీ ప్రజలు మీ మాయ మాటలు నమ్మరని రాబోయే ఎలక్షన్లలో మీకు ప్రజల చేతిలో ఓటమి తప్పదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం శాయంపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెలలో కురి సిన భారీ వర్షాలకు రైతులు వేసుకున్న పంటలు వరదలతో ఇసుక మేట లు పెట్టి ముంపునకు గురి అయ్యి తీవ్రంగా నష్టపోగా మండలంలోని లోతట్టు ప్రాంతాల పేద బడుగు బలహీనవర్గాల ప్రజల ఇండ్లు నీట మునిగి వారి నిత్యవసర సరుకులైన బియ్యం మరియు ఉప్పు పప్పులు నష్టపోయిన పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఇవాళ ఓట్ల కోసం కొత్త నాటకానికి తెర లేపడం సిగ్గుచేటు గత రబీ సీజన్లో మిల్లర్ల యొక్క దోపిడిని తట్టుకోలేక శాయంపేట మండల రైతులు వారికి జరిగిన అన్యాయాన్ని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా కూడా మిల్లర్లపై చర్యలు తీసుకుని రైతులకు అండగా నిలబడని మీరు ఏ మొహం పెట్టుకొని మండల ప్రజలను ఓట్లు అడుగుతారు మీరు మండల పరిధిలో నాలుగు సంవత్సరాల క్రితం డబుల్ బెడ్ రూమ్ మరియు పిఎసిఎస్ భవన నిర్మాణం కోసం వేసిన శిలాఫలకాలు పనులు చేయక వెలవెల పోతుంటే రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉండి మండలాని అభివద్ధి చేయని మీరు మూడు నెలల్లో నిధులు మంజూరు చేసిఅభివద్ధి చేస్తానని మాయ మాటలు చెప్పడం మీ దివాలా కోరు రాజకీయాలకు నిదర్శనం మీరు ఎన్నికల లబ్ధి కోసం ఎన్ని మాయమాటలు చెప్పిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని రాబోయే రోజుల్లో ప్రజల చేతిలో అధికార బీఆర్ఎస్ కు గుణపాఠం తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు నిమ్మల రమేష్ ప్రధాన కార్యదర్శిలు చిందం రవి వలి హైదర్ రఫీ ఐర బోయినరాజు నరేష్ రెడ్డి జగన్ కొమ్ముల విష్ణు సంపత్ గడిపే కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం స్వీప్ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ప్రావీణ్య



వరంగల్, ఆగస్టు 22, మనం ప్రతినిధి : అంతర్జాతీయ వద్దుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిధి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా అంతర్జాతీయ వయోవద్ధుల దినోత్సవం సందర్భంగా సీనియర్ సిటిజన్స్ కి జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. గత ఎన్నికల ఓటింగ్ ను పరిశీలించినట్లయితే నర్సంపేట నియోజకవర్గంలో 90 శాతం ఓటింగ్ జరిగిందని అదే తూర్పు నియోజకవర్గంలో 73 శాతం మంది మాత్రమే ఓటింగ్ లో పాల్గొన్నారని, నర్సంపేట నియోజకవర్గంలో పాల్గొన్న ఓటర్లను నిదర్శంగా తీసుకుని వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలు పూర్తి స్థాయి ఓటింగ్ లో పాల్గొనుటకు కషి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రతి పోలింగ్ కేంద్రాల్లో ఎన్ఎస్ఎస్, ఎన్సిసి వాలంటరీలను ఏర్పాటు చేసి వద్ధులు, పిడబ్ల్యూడి ఓటర్ల కు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్క పోలింగ్ కేంద్రాలలో వద్ధులకు వీల్ చైర్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈసారి ఎన్నికల నిర్వహణలో రె ఓటింగ్ ను ఎన్నికల నియమ నిబంధనలలో పొందు పరచడం జరిగిందని, ఇందుకోసం పిడబ్ల్యూడి లు 40 శాతం కంటే ఎక్కువగా ఉన్న వాళ్లు, అలాగే వద్దులకు 80 సంవత్సరాలు పై బడిన



వారి కోసం రె ఓటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ అన్నారు. ఈం ఓటింగ్ కి ఎలక్షన్ ఓటింగ్ రోజుకు 5 రోజుల ముందుగానే 12 డి ఫాంద్వారా అప్లై చేసినట్లయితే వారు ఇంటి నుండి ఓటింగ్ లో పాల్గొనే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ అన్నారు. రానున్న ఎన్నికల్లో మీ ఇంట్లో, మీమీ పరిసర ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ఉన్నట్లు అయితే వారితో ఓటు నమోదు చేయించి ఓటరు అవేర్నెస్ కలిగించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ గత ఓటింగ్ లో వారి వారి అనుభవాలను, వారి సలహాలు సూచనలు తీసుకోవడం జరిగింది. ఎలక్ట్రాన్ ఓటింగ్ యంత్రం ద్వారా సీనియర్ సిటిజన్స్కి ఓటింగ్ అవేర్నెస్ కార్యక్రమంలో భాగంగా ఈవిఎం, వివిప్యాడ్ ద్వారా ఓటింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సీనియర్ సిటిజన్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సీనియర్ సిటిజన్స్కి పూలమాలలతో, శాలువాలతో గౌరవంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమ ల జనరల్ మేనేజర్ స్వీప్ నోడల్ ఆఫీసర్ నర్సింహమూర్తి, డిడబ్ల్యూఓ శారద, ఎలక్షన్ సూపరింటెండెంట్ విశ్వ నారాయణ, మల్లారెడ్డి జగన్మోహన్ రెడ్డి తదితర సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

## ఆరోగ్య రథం సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- పార్టీ అధ్యక్షులు రాజు నాయక్ సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి



వికారాబాద్, ఆగస్టు 22. మనం న్యూస్: ధారూర్ మండలంలోని కుక్కింద గ్రామంలో గురువారం నాడు చేవెళ్ల ఆరోగ్య రథం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవ చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి వికారాబాద్ శాసనసభ్యులు జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్ హాజరవుతున్నారని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మన ఆరోగ్యం కోసం మన ఎంపీ రంజిత్ రెడ్డి,ప్రత్యేక శ్రద్ధతో ఈ ఆరోగ్య రథం సేవలు గ్రామ గ్రామాలకు విస్తరించడం జరుగుతుందని ఇట్టి సేవలను మనమందరం సద్వినియోగం చేసుకొని వివిధ రకాల పరీక్షలు చేయించుకుని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అంజయ్య, అదేవిధంగా గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పార్టీ గ్రామ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు ఎంపీ పీపీ జయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మీ భద్రతే మా ధ్యేయం... తాండూరు డీఎస్పీ శేఖర్ గౌడ్



తాండూరు ఆగస్టు 22 మనం న్యూస్: ప్రజలకు భద్రత కల్పించడమే పోలీసుల ధ్యేయం అని తాండూరు డీఎస్పీ శేఖర్ గౌడ్ అన్నారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అదేవిధంగా పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు ముందస్తుగా తాండూరు పట్టణంలో మంగళవారం రాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఏఎఫ్) 99వ బెటాలియన్ ద్వారా పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ (కవాతు) నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని పాత తాండూరు నుంచి తాండూరు పట్టణంలోని పురవీధులో ఆర్ఏఎఫ్ బెటాలియన్, పోలీసులు కవాతు నిర్వహించారు. పాత తాండూరు, రైల్వే స్టేషన్, వినాయక చౌక్. గాంధీ చౌక్, భద్రేశ్వర చౌక్, బసవణ్ణ కట్ట, వీవీహెచ్ఎస్, శివాజీ చౌక్, మల్లప్ప మడిగ, మీదుగా ఇందిరా చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో డీఎస్పీ శేఖర్ గౌడ్ తో పాటు పట్టణ సీఐ రాజేందర్ రెడ్డి, రూరల్ సీఐ రాంబాబు, ఎస్ఐలు పాల్గొన్నారు. కవాతు అనంతరం డీఎస్పీ శేఖర్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో ప్రజలు ఎలాంటి భయాందోళనకు గురికాకుండా ఉండాలని భరోసా ఇస్తూ కవాతు నిర్వహించడం జరిగిందన్నారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలన్నారు. దీంతో పాటు వినాయక చవితితోపాటు ఇతర పండగలను అందరు సంతోషంగా జరుపుకోవాలన్నారు. ప్రజలకు భద్రత కల్పించడమే మా ధ్యేయమని అన్నారు ఈ కార్యక్రమంలో 65 మంది ఆర్ఏఎఫ్ సిబ్బంది, ఎస్ఐలు అబ్దుల్ రవూఫ్, మధుసూదన్ రెడ్డి, కాశినాథ్, వేణుగోపాల్ గౌడ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత నందు ఆర్మీ అకాడమీది

- చైర్మన్ నందు నాయక్



ఎల్బీనగర్, ఆగస్టు 22.(మనం న్యూస్): ఎంతోమంది విద్యార్థులను ప్రభుత్వ ఉద్యోగాలను సాధించే విధంగా తీర్చిదిద్దిన ఘనత నందు ఆర్మీ ఫిజికల్ అకాడమీదే అని ఆ సంస్థ చైర్మన్ నందు నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఎస్ఎస్ సి జిడి కానిస్టేబుల్ ఫలితాలలో నందు ఆర్మీ అకాడమీ నుండి 30 మంది శిక్షణ తీసుకున్న వారిలో 25 మంది ఉద్యోగాలు సాధించారని తెలిపారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఎస్సై ఫలితాలులో కూడా దాదాపు తమ దగ్గర శిక్షణ తీసుకున్న విద్యార్థులలో 40 మంది ఎస్సై ఉద్యోగాలు సాధించారని తెలిపారు. నందు ఆర్మీ అకాడమీ విద్యార్థులకు ఎల్లప్పుడూ అండగా ఉండి వారి లక్ష్య సాధనకు ఎప్పుడు కృషి చేస్తూనే ఉంటానని తెలిపారు. ఎంతో మంది విద్యార్థులను ప్రభుత్వ ఉద్యోగాలలో నిలబెట్టిన ఘనత మన నందు ఆర్మీ అకాడమీకే సాధ్యం అని తెలిపారు. ఉద్యోగాలు పొందిన వారిని శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.

## మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి



ఎల్బీనగర్, ఆగస్టు 22. (మనం న్యూస్): రాచకొండ కమిషనరేట్, మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో నందనవనంలో 16 సంవత్సరాల మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సిపిఎం పార్టీ ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య అన్నారు. ఆయన మాట్లాడుతూ గంజాయి బ్యాచ్ కత్తులతో బెదిరించి మైనర్ బాలికపై అత్యాచారం, ఎవరికైనా చెప్తే చంపుతామంటూ బెదిరించారు అని ఆయన తెలిపారు. పరారీలో ఉన్న నిందితులను పట్టుకొని చట్టరీత్యా శిక్షించి, బాధితురాలికి ప్రభుత్వ ఉద్యోగం, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల అన్ని ప్రజా సంఘాలన్నీ అన్ని పార్టీలను కలుపుకొని మైనర్ బాలిక కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు పోరాటాలని కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# యాదవ యుద్ధభేరి సభను జయప్రదం చేయండి

పరిగి, ఆగస్టు 22, మనం న్యూస్: ఆగస్టు 25న యాదవ్ యుద్ధ భేరీ సభను విజయవంతం చేద్దాం అని యాదవ సంఘం గౌరవ సలహాదారు ఓ ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా హైదరాబాద్‌లోని ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ, యాదవులకు రాజ్యాధికారంలో సముచిత స్థానం కల్పించాలని, యాదవులకు గొర్రెలతో పాటు రాజ్యాధికారంలో సముచిత స్థానం కల్పించాలని, జనాభాకు అనుగుణంగా సీట్లు ఇవ్వాలని అన్నారు.రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు 18 శాతం జనాభా ఉన్న యాదవులకు జనాభా దామాషా ప్రాతిపదికన 22 ఎమ్మెల్యే, స్థానాలు, 7 ఎమ్మెల్సీ,స్థానాలు, 3 లోక్ సభ,స్థానాలు, 2 రాజ్యసభ సీట్లు ఇవ్వాలనే డిమాండ్‌తో ఆగస్టు 25 న హైదరాబాద్ లోని శుభకన్వెన్షన్ లో మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతున్న యాదవ యుద్ధభేరి సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు.రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడం వలన జనాభాకు అనుగుణంగా రాజకీయ వాటా ఇవ్వకుండా అగ్రకుల పార్టీలు యాదవులను అణగదొక్కుతున్నాయన్నారు. కులగణన చేయకుండా అగ్రకుల పాలక పార్టీలు యాదవులను రాజకీయంగా, ఆర్థికంగా దోపిడి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన డెబ్బై ఆరేండ్ల తర్వాత కూడా అధికారంలో యాదవులకు సముచిత భాగం పంచకుండా తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. పైగా విద్యా, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ముందుకు రాకుండా, నేటి యాదవ తరాలను డిజిటల్ యుగంలో భాగస్వామ్యం కాకుండా అత్యంత గ్లామరైజ్‌గా అన్యాయం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది యాదవుల బంగారు భవిష్యత్తుకు తీవ్రమైన ఆటంకమవుతుందని క్షేత్రస్థాయి పరిశీలనలో వెల్లడయిందన్నారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 14 లక్షల గొల్ల, కురుమ కుటుంబాలను గొర్రెల యూనిట్లు ఇవ్వడానికి 2016 లో ఎంపిక చేశారు. కుటుంబం అంటే ఇద్దరు ఖచ్చితంగా ఉంటారు కాబట్టి వారి సంఖ్య 28 లక్షలు. అప్పటి నుంచి ఇప్పటి వరకు కొంచెం అటిటుగా ప్రతి కుటుంబానికి సగటున ఒక్కరైనా మేజర్ అయ్యే అవకాశం ఉన్నవారు 14 లక్షల మంది. ఈ పథకానికి అవతల పట్టణాల్లో, నగరాల్లో సుమారు 15 లక్షల మంది, అక్కడ, ఇక్కడ అంతటా కలిపి నవజాత శిశువుల నుంచి టీనేజీ యువత వరకు సుమారు 10 లక్షల మంది ఉన్నారు. ఈ రకంగా తెలంగాణ సమాజం మొత్తంలో గొల్లకురుమల జనాభా 67 లక్షలు. అంటే 18 శాతమని ఆయన వివరించారు.ఇంత జనాభాలో యాదవ ఎమ్మెల్యేలు 5 మంది. ఒకే ఒక్క రాజ్యసభ ఎంపీ ఉన్నా అవి మా జనాభా సంఖ్యను ప్రతిబింబించడం లేదన్నారు. రాజ్యాధికారం చేపట్టని కులాలు అంతరించిపోతాయని అంబేద్కర్ చెప్పినట్టు ఇలా తక్కువజేసి చూడడం మా యాదవులను అంతరింపజేసే దుర్మార్గకరమైన కుట్ర తప్ప మరొకటి కాదన్నారు. అందుకే గొర్రెలు, బర్రెలు స్కీములకు పొంగిపోయి జాతిని అగ్రకుల పార్టీలకు రాసిచ్చే పొరపాట్లకు తావివ్వకుండా సీట్ల వాటా, ఆర్థిక వాటా, రాజ్యాధికారమే అంతిమబాట అనే లక్ష్యంతో ఆగస్టు 25 న జరిగే యాదవ యుద్ధభేరి సభకు యాదవులు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర వర్కింగ్వర్కింగ్ ప్రసిడెంట్ వెంకట్ యాదవ్, ప్రెసిడెంట్ చింతల రవీందర్ యాదవ్, బాలరాజు యాదవ్, మేక లలిత యాదవ్ ఉద్య ఫౌండర్, సినిమా ఆర్టిస్ట్ కరాటే కళ్యాణి, ప్రధాన కార్యదర్శి ఓరుగంటి వెంకటేశ్ యాదవ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వట్టి వెంకటేష్ యాదవ్, నోముల సైదులు యాదవ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెరుగు ఐలేష్ యాదవ్, విద్యావంతుల వేదిక సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పాండురంగారావు, బిజెపి పార్టీ రంగారెడ్డి జిల్లా ఫోక్స్ పర్సన్ అందెల కుమార్ యాదవ్, మరియు యాదవ సంఘాల అధ్యక్షులు ప్రతినిధులు పాల్గొన్నారు.



## నగరంలో బయోమైనింగ్ ఏర్పాటు చేయాలి

- గోదావరినది ఒడ్డున డంప్ యార్డ్‌తో నిండిపోయిన చెత్త
- వాసనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు
- ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్



గోదావరిఖని, ఆగస్టు 22. (మనం న్యూస్): గోదావరి నది ఒడ్డున చెత్త గుట్టల్లగా ఏర్పడి ప్రజల ప్రాణాలకు హాని కలుగుతుందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంగళ వారం ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ బృందం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మద్దెల దినేష్ మాట్లాడుతూరామగుండం నగరపాలక సంస్థలోని 50 డివిజన్లలో సుమారు 3 లక్షల నుండి 4 లక్షల వరకు జనాభా ఉన్నప్పటికీ 93 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణం కలిగిన నగరపాలక సంస్థలో రోజుకు 115 మెట్రిక్ టన్నుల చెత్త సేకరణ జరుగుతుందన్నారు. అయితే నగరంలోని చెత్తను గోదావరినది ఒడ్డున తీసుకెళ్లి డంపింగ్ చేస్తున్నారని,దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు, ఎదుర్కొంటూ, అనారోగ్యానికి గురవుతున్నరని కార్పొరేషన్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో చెత్త పోసేందుకు డంపింగ్ యార్డ్ కూడా రామగుండం నగరపాలక సంస్థలో లేకపోవడం విడ్డూరంగా ఉందని, తాత్కాలికంగా గోదావరి నది ఒడ్డున చెత్తను డంపు చేస్తున్నారన్నారు. దాని వల్ల ఆ ప్రాంతమంతా పూర్తిగా అపరిశుభ్రంగా మారిందన్నారు.గోదావరి నది ఒడ్డున పోస్తున్న చెత్త మొత్తం అక్కడే కాలుస్తుండడంతో కాలుష్యం పెరిగి పొగ, దుర్వాసనతో, విషవాయువులు బయటకు రావడంతో ప్రజలు ప్రాణాలకు ప్రమాదం జరుగుతుందన్నారు. చెత్త డంపింగ్ యార్డ్ కోసం ప్రభుత్వ రంగసంస్థల చేతుల్లో వేల ఎకరాల భూమి ఉన్న కనీసం పది ఎకరాల భూమి కూడా ఇచ్చేందుకు సింగరేణితో సహా ఇతర సంస్థలు ఏవి కూడా ముందుకు రాకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా ఉన్న పరిస్థితుల్లో రామగుండం నగరపాలక సంస్థలో బయోమైనింగ్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం, రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఖాళీ స్థలాన్ని చెత్త కోసం డంప్ యార్డ్ కొరకు పరిశీలించి నగర శివారులో బయో మైనింగ్ విధానం అమలు పరచాలని దినేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ నాయకులు రేనికుంట్ల నరేంద్ర, బూడిద హర్ష, హనుమండ్ల వెంకటేష్, అనిల్, భారత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌కె 5ఇంక్లైన్ సిక్కా ప్రతినిధిగా మధునయ్య



మంచిర్యాల, ఆగస్టు 22. (మనం న్యూస్): శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి కాలరీస్ క్లరికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్కే 5 ఇంక్లెన్ రిప్రజెంటేటివులను మంగళవారంఎన్నుకున్నారు. సిక్కా వైస్ ప్రెసిడెంట్ కన్నం సాంబయ్య అధ్యక్షతన మంగళవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు ముస్కే సమ్మయ్య, ఏరియా కార్యదర్శి శ్రీధర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫిట్ రిప్రజెంటేటివ్‌గా వేల్పుల మదనయ్య, అసిస్టెంట్ రిప్రెజెంటేటివ్‌గా రాంపల్లి శ్రీకాంత్, ఏరియా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా సుద్దుల సురేష్‌లు ఎన్నికయ్యారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాలో మినిస్ట్రీయల్ స్టాఫ్‌కు సరైన మౌలిక సదుపాయాలు లేవని, దశాబ్దాల కాలం క్రితం సమకూర్చిన టేబుళ్లు, బీరువాలు కుర్చీలు, సిస్టమ్స్ ఉన్నాయన్నారు. ఈ కారణంగా స్టాఫ్ చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఆఫీసులో ఇతర డిపార్ట్మెంట్లలో కూడా ఈ సమస్యలు ఉండేవని వాటిని ఈ మధ్య కాలంలోనే యాజమాన్యం పరిష్కరించినట్లు తెలిపారు. కానీ అండర్ గ్రౌండ్ గనులలో ఇంకా పాతకాలం నాటి టేబుళ్లు, కుర్చీలు, సిస్టమ్స్, బీరువాలు, ఫ్యాన్లు ఉన్నాయని అందువల్ల యాజమాన్యం గనులలో కూడా ఈ మౌలిక సదుపాయాలను సమకూర్చాలని కోరారు. ఈ సమస్యను గని మేనేజర్ పరిష్కరించుటకు కృషి చేయాలని కోరుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లాల రవి, ఏరియా ఫైనాన్స్ సెక్రటరీ, సీనియర్ అసిస్టెంట్ సిహెచ్‌పి.బద్రి బుచ్చయ్య, జాయింట్ సెక్రెటరీ ఆర్‌కె 5 గని మినిస్ట్రీయల్ స్టాఫ్ లక్ష్మీపతి, గౌస్, డి.పోషం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మైనంపల్లి హనుమంతరావు నోరు అదుపులో పెట్టుకో

తెలంగాణ ఉద్యమకారుడు పడాల సతీష్‌గౌడ్



పెద్దపల్లి, ఆగస్టు 22. (మనం ప్రతినిధి): మైనంపల్లి హనుమంతరావు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు. జాగ్రత్త మంత్రి హరీష్ రావు కాలిగోటికికూడా సరిపోవని తెలంగాణ ఉద్యమకారుడు, సివిల్ సప్లై జిల్లా మానిటరింగ్ కమిటి సభ్యుడు పడాల సతీష్‌గౌడ్ ధ్వజమెత్తారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మంత్రి హరీష్ రావు సీఎం కేసీఆర్‌తో కేటీఆర్‌తో పనిచేశారని నిక్కచ్చిగా మాట్లాడే హరీష్‌రావుపై హనుమంతరావు డబ్బు మదంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని, తగిన విధంగా గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సీఎం కేసీఆర్, హరీష్‌రావు, కేటీఆర్ దయా దాక్షిణ్యాలతో ఎమ్మెల్యేగా గెలుపొంది, తనకు తన కుమారునికి రెండు అసెంబ్లీ టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఒకే కుటుంబంలో రెండు ఎమ్మెల్యే సీట్లు ఎలా కేటాయిస్తారని మండిపడ్డారు. రాష్ట్ర మంత్రిగా హరీష్‌రావు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పర్యటిస్తారని, మెదక్‌లో హరీష్‌రావు జోక్యం చేసుకోవడం ఏమిటని మైనంపల్లి హనుమంతరావు నీతిమాలిన మాటలు మాట్లాడడం ప్రజలు గమనిస్తున్నారని, వారే తగిన గుణపాఠం చెబుతారని పడాల సతీష్‌గౌడ్ హెచ్చరించారు. ఇప్పటికైనా మైనంపల్లి హనుమంతరావు ఆత్మవిమర్శ చేసుకొని మంత్రి హరీష్ రావుకు క్షమాపణ చెప్పాలని, లేనియెడల మైనంపల్లి హనుమంతరావుకు గుణపా ఠం తప్పదని పడాల సతీష్‌గౌడ్ హెచ్చ రించారు.

# బిసిలకు కేసీఆర్ మొండిచేయి

- మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఏమైంది?
- సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్



సిద్దిపేట అర్బన్, ఆగస్టు 22, మనం న్యూస్: రానున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ తొలి జాబితాలో అగ్రవర్ణాలకు అందలం ఎక్కించిన సీఎం కేసీఆర్ బిసిలకు మొండిచేయి చూపారని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ ఆరోపించారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న జనాభా ప్రాతిపదికన బిసిలకు బిఆర్ఎస్ ప్రకటించిన జాబితాలో కనీసం 8 శాతం కూడా టికెట్లు కేటాయించలేదన్నారు. బిసిలకు చట్ట సభల్లో ఒక్క సీటు కూడా ఇవ్వలేదని, మైనార్టీలకు కూడా అనుకున్న మేరకు సీట్లు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఢిల్లీలో దొంగ దీక్షలు చేపట్టి నేడు రాష్ట్రంలో మహిళలకు ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ మోసపూరిత మాటలను ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు తగిన గుణపాఠం ప్రజలే చెప్తారన్నారు. కాంగ్రెస్ పార్టీలో అన్ని వర్గాలకు నాయయం జరిగేలా సీట్ల కేటాయింపు ఉంటుందని, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కోఆర్డినేటర్ దాసరి రాజు, సిద్దిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదరి మధు, పట్టణ యువజన అధ్యక్షులు గయజుద్దీన్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పైలెట్‌కు తిరుగులేదు..!

- తాండూరులో భారీ మెజార్టీ ఖాయం
- రోహిత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు



తాండూరు, ఆగస్టు 22. (మనం న్యూస్): నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి టిక్కెట్ రావడంపై హర్షం వ్యక్తం చేస్తూ తాండూరు బిఅరెస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు పట్టణ బిఅరెస్ నాయకులతో కలిసి మంగళవారం హైదరాబాద్ లోఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి టిక్కెట్టు సాధించుకున్న సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా బిఅరెస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు మాట్లాడుతూ.. యువ ఎమ్మెల్యేగా పైలెట్ రోహిత్ రెడ్డి తాండూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని,ఎన్నికల్లో ఇచ్చిన హామిలను నెరవేర్చడమే కాకుండా అన్ని వర్గాల వారి సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ఏండ్లుగా చేయలేని అభివృద్ధిని నాలుగేళ్లలో చేసి చూపించిన ఘనత ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా ప్రజలు ఆయనకే పట్టం కట్టడం కాయమని ఎమ్మెల్యేను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. తాండూరు నియోజకవర్గం నుంచి రెండోసారి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డికి పట్టం కట్టడం ఖాయమని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు పేర్కొన్నారు.

## గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన - ఏపీఎం శివయ్య



కోటపల్లి, ఆగస్టు 22. (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన గృహలక్ష్మి పథకానికి గ్రామాల నుంచి దరఖాస్తులు పెద్ద స్థాయిలో చేసుకున్నారని మహిళా సంఘం ఏబీఎన్ శివయ్య అన్నారు. వచ్చిన దరఖాస్తుల్లో భాగంగా కోటపల్లికి సంబంధించి సోమవారం ఇంటింటికి తిరిగి దరఖాస్తుదారుల వద్ద వివరాలను అడిగి తెలుసుకున్నారు. మంగళవారం మహిళా సంఘం కార్యాలయంలో ఆయన సీసీలతో కలిసి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులను గుర్తించారు. అర్హులైన వారికి దశలవారీగా గృహ లక్ష్మి పథకం ద్వారా మూడు లక్షల రూపాయలను అందించి సొంత ఇంటి కలను సహకారం చేస్తుందని అన్నారు. పేద ఇంటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి, పేదింటి ఆడబిడ్డలకు సొంత ఇంటికల గృహలక్ష్మి పేరుతో పథకాన్ని నిర్వహించడం దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్అని అన్నారు. అన్ని బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధికి చేతనిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు బీమ్లా నాయక్ గణేష్ సంజీవ్ కుమార్ హనుమంత్ రెడ్డి అంబుజా తదితరులు ఉన్నారు.

## శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి 25,000విరాళం

- విరాళం అందించిన జడ్పీటీసి సుజాత వేణుగోపాల్ రెడ్డి



వికారాబాద్, ఆగస్టు 22. మనం న్యూస్: మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వీరాంజనేయ స్వామి నిర్మాణానికి ధారూర్ మండల జడ్పీటీసి సుజాత వేణుగోపాల్ రెడ్డి,గారు తనవంతు సాయంగా మంగళవారం నాడు 25,000/- రూపాయలు వీరాంజనేయ కమిటీ సభ్యులకు అందించడం జరిగింది,కావున వారికి గుడి కమిటి గ్రామ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు యువ నాయకులు పాల్గొన్నారు.

# ‘‘పేట సెగ్మెంట్’’పై... బిసిల నజర్..!

- ఆ కార్డుతో ఎన్నికల బరిలోకి దిగేందుకు అధికార పార్టీ రెబల్ నేత సమయాత్తం
- లోపాయికారికంగా బిసి సంఘాల నేతలతో వరుస బేటీలు
- జిల్లా కేంద్రంలో గర్జన సభ నిర్వహాణకు వ్యూహాలు
- బిజెపి.... బహుజన పార్టీలలో నుండి పోటీ చేసేందుకు సమాలోచనలు
- ఇప్పటికే పరోక్షంగా పార్టీలకు అతీతంగా బడుగు బలహీన వర్గాలను ఏకం చేస్తున్న వైనం
- పేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని డీ కొట్టేనా.....?






సూర్యాపేట ఆగస్టు 22 మనం ప్రతినిధిః రాబోయే సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంలో రాజకీయ సమీకరణాలు రోజు రోజుకు కొంతపుంతలు తొక్కుతున్నాయి......ఏ నేత ఏ పార్టీ నుండి బరిలో నిలుస్తాడో తెలియని పరిస్థితి.... అధికార బిఆర్ఎస్ పార్టీనుండి ఇప్పటికే మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి మరోమారు తన స్థానాన్ని నిలబెట్టుకొన మూడవ సారి విజయం సాధించాలని వ్యూహరచనలు చేస్తున్నారు...... అయితే ఈ సెగ్మెంట్‌పై 1952 నుండి 2023 వరకు ఒక్కసారి మాత్రమే బిసి వర్గానికి చెందిన బోమ్మగాని ధర్మబిక్షం కమ్యూనిస్టు యోధుడు ఇక్కడి నుండి ప్రాతినిధ్యం వహించిన విషయం తెలిసిందే...... ఈ నియోజకవర్గంలో కొన్ని సార్లు ఎస్సీ రిజర్వ్‌డ్‌కాగా, అనంతరం జనరల్ స్థానం అయినప్పటికి ఏ ఒక్క బిసి నేతకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు అవకాశం కల్పించలేకపోయింది........ ఈ నేపథ్యంలోనే రాబోయే సార్వత్రిక ఎన్నికలో బిసి ఎజెండాను ముందకు తీసుకోస్తు ఎన్నికల బరిలో నిలిచేందుకు అధికార పార్టీకి సంబంధించిన రెబల్ నేత నడుం బిగించనట్లు సమాచారం..... ఇప్పటికే నియోజక వర్గంలో లోపాయికారికంగా, పార్టీలకు అతీతంగా బిసి సంఘాల నేతల తో వరుస బేటీలు జరుపుతున్నట్లు తెలుస్తుంది..... అంతే కాకుండా సూర్యాపేట పట్టణంతో పాటు సెగ్మెంట్‌లోని చివ్వెంల, పెన్‌పహాడ్, ఆత్మకూర్ఎస్, సూర్యాపేట మండలాలకు సంబంధించిన ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులతో సమాలోచనలు జరుపుతున్నట్లు ఆయనవర్గీయులు చెబుతున్నారు..... కొందరు బిసి నేతలు సెగ్మెంట్‌లో 50 శాతం కంటే ఎక్కువగా ఉన్న తమకు ప్రాతినిధ్యం దక్కాలనే నినాదంతో త్వరలో జిల్లా కేంద్రంలో బిసి గర్జన పేరుతో భారీ బహిరంగా సభకు వ్యూహ రచనలు చేస్తున్నట్లు తెలుస్తుంది..... దీనిలో భాగంగా బిసి సంఘం రాష్ట్ర నాయకుడు ఎర్ర సత్యనారాయణ, డాక్టర్ రామ్మూర్తి యాదవ్, ఇతర బిసి సంఘాల నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు........ ఎలాగైనా బిసి గర్జన పెద్ద ఎత్తున జన సమీకరణతో విజయవంతం చేయాలని ఆ సంఘం నేతలు ఉవ్విళ్లు ఊరుతున్నారు...... ఈ బహిరంగ సభ వేదికగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఆ నాయకుడు తాను ఏ పార్టీ నుండి పోటీ చేసే విషయాన్ని స్పష్టం చేయనున్నట్లు తెలుస్తుంది....... ఇదిలా ఉండగా అధికార బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులను డీ కొని ఆ బిసి రెబల్ నేత..... నిలబడగలుగుతాడా అనే సందేహాలు వినిపిస్తున్నా యి...... కానీ ఆ నేత మాత్రం బిసి నినాదంతో పాటు ఎస్సీ, ఎస్టీనేతలు, కలిసోచ్చే ప్రజా సంఘాలతో ముందుకెళతానని ధీమా వ్యక్తం చేస్తు న్నారు.. ఏదిఏమైనా ఈ సారి ఎలాగైనా బిసి నినాదంతో బరిలో నిలిచి విజయ కేతనం ఎగురవేయాలని ఆశాబావంతో ఆ నేత ఉన్నట్లు తెలుస్తుంది.

## సాగర్ ఎడమకాలువకు నీటిని విడుదల చేయాలి

- ఎంపీటీసీ మీసాల ఉపేందర్



పాలకీడు,ఆగస్టు22,మనంన్యూస్ః సాగర్ ఎడమ కాలువ నీటిని విడుదల చేయాలని కోరుతూ ఎంపీటీసీ మీసాల ఉపేందర్ మంగళ వారం తహశీల్దార్ శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు. ఎడమ కాలువ పరిధిలోని హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 25వేల ఎకరాలు పైన ఆయకట్టు బోర్లు, బావుల క్రింద వరిపంటలు సాగుచేస్తున్నారని, ఎండలు తీవ్రంగా ఉండటంతో బోర్లు, బావుల్లో నీరు 2,3 గంటలకే అడుగంటి పోతున్నాయన్నారు. సాగర్‌డ్యాంలో 500అడుగుల లోపు నీరు ఉన్నప్పుడు సాగునీరు విడుదల చేసిన సందర్భంగా గుర్తు చేశారు. రైతులు వర్షాలకై ఆకాశం వైపు, సాగర్ నీటి విడుదల కై ప్రభు త్వం వైపు చూస్తున్నారని, ఈ వారంలో నీటిని విడుదల చేయకుంటే బోర్లు, బావులు పూర్తి అడుగంటిపోయి వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి వస్తుందని ప్రభుత్వం రైతాంగ పరిస్థితిని అర్థం చేసుకుని వెంటనే నీటిని విడుదల చేయాలన్నారు.

## మంత్రిని, ఎమ్మెల్యేను కలిసిన బిఆర్ఎస్ నాయకుడు



తిరుమలగిరి ఆగస్టు 22 మనం న్యూస్ః జిల్లాను అభివృద్ధి మార్గంలో నడిపిన మంత్రి జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి అభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్‌కు ముఖ్యమంత్రి కేసిఆర్ బిఆర్ఎస్ పార్టీ నుండి మూడవ సారి టికెట్‌ను కేటాయిం చడంపై పార్టీ శ్రేణులు మంగళవారం హైదారాబాద్‌లో ఆ పార్టీ నాయకులు పుష్పగుచ్ఛం అందించి శుభకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో ఆ పార్టీ నాయకులు సంకినేపల్లి రఘునందన్‌రెడ్డి, తిరుమని యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## ఈ స్థలం ఆర్టీసిదే



తిరుమలగిరి ఆగస్టు 22 మనం న్యూస్ః మున్సిపల్ కార్యాల య భవనం నిర్మాణం చేస్తున్న స్థలం ఆర్టీసికి కేటాయించిందని దానిలో ఎలాంటి కట్టడాలు నిర్మించవద్దని ఉమ్మడి జిల్లా ఆర్ఎమ్ శ్రీదేవి అన్నారు. మంగళవారం పట్టణంలోని వినాయకుని దేవా యలం ఎదురుగా ఉన్న స్థలంలో మున్సిపల్ భవనం నిర్మాణ పను లను ప్రారంభించారు. ఈ భవనం నిర్మాణానికి ఐటి పుర శాఖ మంత్రి కేటిఆర్ శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే... ఆ స్థలం వద్దకు వచ్చిన వీరు ఈ స్థలం ఆర్టీసికి కేటాయించిందని దీనిపై న్యాయస్థానంలో కేసు నడుస్తుందని అభ్యంతరం తెలిపారు. ఆమె వెంట డిప్యూటి ఆర్ఎమ్ మాదవి, మేనేజర్ శ్రీనివాస్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## రక్త హీనత నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన



పెన్‌పహాడ్ ఆగస్టు 22 మనం న్యూస్ః మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో హైదారాబాద్‌లోని సైఫాబాద్‌కు చెందిన సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థులు మంగళవారం రక్త హీనత నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ హీనతకు ముఖ్య కారణాలు, దాని ప్రభావాలు, సాధారణ ఆహారపు అలవా ట్లద్వారా ర క్తహీనత గుర్తించే విషయాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకన్న, విద్యార్థులు సృజన, శిల్ప, శ్రీవణితవిక, సుమేధ, గౌతమి, అలేఖ్య, శ్రీవాణి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలి : ఎస్పీ



సూర్యాపేట ఆగస్టు 22 మనం ప్రతినిధిః సమగ్ర విచారణ ద్వారా నిందితులకు శిక్షపడేలా చేసి బాధితులకు న్యాయం చూకూరేలా అధికా రులు బాధ్యతగా వ్యవహరించాలని ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ నాగేశ్వ రావుతో కలిసి పోలీస్ శాఖ నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ... నమోదు అయ్యే ప్రతి కేసులో పారదర్శకంగా విచారణ చేపట్టి నిందితులకు శిక్షల శాతం మరింత పెంచేందుకు పోలీసులు కషి చేయాలని పేర్కొన్నారు. మిస్సింగ్ కేసుల పై ప్రత్యేక దృష్టి సారించాలని అందుకు దర్పణ్‌యాప్‌ను వినియోగించుకో వాలని, అలాగే ఇతర జిల్లాలో గుర్తించని డెడ్‌బాడి కేసుల వివరాలను సమీక్షించుకోవాలని అన్నారు. జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో నిత్యం డ్రంకెన్ డ్రైవ్‌లను నిర్వహించి మద్యం సేవించి, వాహానాలను నడిపే వారిపై, దీంతోపాటు బహిరంగా ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై సైతం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. న్యూసె న్స్ చేసేవారిపై పెట్టి కేసులు నమోదుచేయాలని, మైనర్లు వాహానాలు నడపరాదని, అలా నడిపిన వారు, వాహానం ఇచ్చిన వారిపై చట్ట ప్రకారం శిక్షించాలని, సిసి కెమెరాలను మరింత పెంచేందుకు చొరువ చూపాలని, ప్రజలకు వాటిపై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థుల దృవ పత్రాల పరిశీలనలో బాగా పని చేసిన పోలీస్ సిబ్బందికి నగదు రివార్డ్‌ను అందజేశారు. దీంతోపాటు పెండిం గ్‌లో ఉన్న కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. డీఎస్పీలు నాగభూషణం, రవి, ప్రకాశ్, సిఐలురాజేష్, మహేష్, రాజ శేఖర్, ఆశోక్‌రెడ్డి, శివశంకర్, రాఘవులు, రామలింగారెడ్డి, రామకృష్ణ, రాము, ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నిశ్శబ్ధ విప్లవం నడుస్తుంది : ఎంపి ఉత్తమ్



సూర్యాపేట టౌన్, ఆగస్టు 22 మనం న్యూస్ః రాష్ట్రంలో నిశ్శబ్ధ విప్ల వం నడుస్తుందని, అది ఒక్కసారిగా ఉవ్వెత్తున ఎగిసిపడి, ప్రజలు తిరుగ బడే రోజులు దగ్గరపడ్డాయని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు, మాజీ పిసిసి అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కాం గ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చుతున్నారని, బిఆర్ఎస్‌పార్టీ నాయకులు దోపిడికి అలవాటు పడి సాధారణ ప్రజలను హింసిస్తున్నారని విమర్శించారు. కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు వికృత చేష్టలకు ఆ ప్రాంతాల ప్రజలు విసిగిపోయారని, రాబోయే ఎన్నికల్లో వాళ్లను ఇంటికి పంపడానికి సిద్ధం గా ఉన్నారని, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12స్థానాలను తమ పార్టీనే గెలుస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, వాగ్ధానాలను తుంగలో తొక్కారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి, నాయకులు చకిలం రాజేశ్వరావు, కక్కిరేణి శ్రీనివాస్, వేములకొండ పద్మ, పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎన్ఎంఎస్ మెటిరీయల్ పంపిణీ




హుజూర్‌నగర్,ఆగస్టు22,మనంన్యూస్ః పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మంగళ వారం పల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్ఎంఎస్ పరీక్షకు సబంధిం చిన స్టడీ మెటిరీయల్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅ తిథిగా విద్యుత్ డీఈ వెంకటకృష్ణ హజరై మాట్లాడుతూ.... విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలు సాధించాల న్నారు. పోటీ పరీక్షలకు హజరవుతున్న విద్యార్థులకు పల్‌ఫౌండేషన్ ద్వారా ఉచితం గా మెటిరీయల్ అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్ర మంలో పల్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ రాంరెడ్డి, డైరెక్టర్ నర్సింహరెడ్డి, ఉపాధ్యాయులు మామిడ్ల శ్రీనివాస్‌రెడ్డి, టీ. టీ. శ్రీనివాస్, వెంకటే శ్వర్లు, ఆర్. శ్రీనివాస్, మాతంగి ప్రభాకర్‌రావు, రజిత, శౌరిరెడ్డి, షబా నా, ఉస్మాన్, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు పంపిణీ



గరిడేపల్లి,ఆగస్టు22,మనంన్యూస్ః మండల పరిధిలోని కొదండరా మపురం గ్రామంలో మంగళ వారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ వెన్న రవీందర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడు తూ... పాడి రైతులు వారి పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా తప్పనిసరిగా టీకాలు వేయించాలన్నారు. ఈ శిభిరంలో 8ఆవులకు, 145గేధలకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యా ధికారి డా. నాగేంద్ర, వైద్యసిబ్బంది నజీర్, రజిత, శేఖర్, అజార్, రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అధికారం బీజేపీదే

- రాష్ట్ర ప్రవాస్ యోజన ప్రొగ్రాం ఇంఛార్జ్, ఎమ్మెల్సీ నిలయ్ నాయక్



హుజూర్‌నగర్,ఆగస్టు22,మనంన్యూస్ః 2023ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారం చేపడుతుంది కేంద్రంలో మళ్ళీ మోడీ నేతృత్వంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని మహారాష్ట్ర ఎమ్మెల్సీ, ప్రవా స్ యోజన కార్యక్రమ రాష్ట్ర ఇంఛార్జ్ నిలయ్ నాయక్ అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం బీజేపీ ప్రవాస్ యోజన కార్యక్ర మంలో భాగంగా ముఖ్యనాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో నిలయ్‌నాయక్ హజరై మాట్లాడుతూ.... కేంద్రప్రభుత్వం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి పథకాలు, వివిధ అభివృద్ధి పనులకు కేటాయిస్తున్న నిధులను వివరించారు. దేశభక్తి ఉన్న ప్రతిఒక్కరూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావాలని కోరుకుం టున్నారని అవినీతి, కుటుంబపాలన నుండి దేశాన్ని, తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే బీజేపీని గెలిపించాలన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవ ర్గసభ్యులు డా. గట్టు శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డిలు మాట్లాడుతూ.... హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేసిన అభివృద్ధి ఏమి లేదని ప్రభుత్వ భూములను దోచుకుంటూ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించకుండా బీఆర్ఎస్ కుటుం బసభ్యులకే కేటాయిస్తున్నారన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి పిలుపుమేరకు 23న డబల్‌బెడ్‌రూం ఇండ్లు పంచాలని కోరుతూ ఎమ్మె ల్యేల ఇంటిని ముట్టడించే కార్యక్రమం చేపటనున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ నాయకులు వేముల శేఖర్‌రెడ్డి, పత్తిపాటి విజయ్, అంబళ్ళ నరేష్, అబ్బాస్, బాలాజీ నాయక్, కుందురూ కోటిరెడ్డి, ముసుకుల చంద్రారెడ్డి, చింతలపూడి ఉమ, ఇంటి రవి, తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్‌షాపులను నియంత్రించాలని ఎక్సైజ్ సీఐకు వినతి




హుజూర్‌నగర్,ఆగస్టు22,మనంన్యూస్ః హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో బెల్ట్‌షాపు లను నియంత్రించాలని కోరుతూ మంగళవారం బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్‌కుమార్ ఆధ్వర్యంలోఎక్సైజ్ సీఐ నాగార్జున్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులను ఏర్పాటు చేసి అర్ధరాత్రి సమయాల్లో కూడా మద్యం అమ్మడం వలన యువత మద్యానికి బానిస అయి వారి భవిష్యత్తును నష్టపోతు న్నారన్నా రు. మద్యం, గంజాయి, డ్రగ్ మాఫియా పల్లెల్లో విస్తరించి వాటి కి బానిసలై వారి ఆరోగ్యాలు పాడుచే సుకుంటున్నారని, తక్షణమే పోలీసు శాఖ, ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో సంయుక్త దాడులు నిర్వహించి కట్టడి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఇంఛార్జ్ కొండమీది నర్సింహ రావు, సుబ్బుగౌడ్, మంద రవి, జిలకర రామస్వామి, మెరుగు మట్టపల్లి, వీరాంజనేయులు పాల్గొన్నారు.

## సోమయ్యశాస్త్రి సంతాప సభ



జాజిరెడ్డిగూడెం, ఆగస్టు 22(మనం న్యూస్)ః జాజిరెడ్డిగూడెం గ్రామ ప్రజల ఆధ్వర్యంలో మంగళవారం సోమయ్యశాస్త్రి సంతాప సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన చిత్రపటా నికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామంలో అన్న దానం కార్యక్రమం నిర్వహించారు. ఆనంతరం ఆయన పురో హితుడుగా గ్రామానికి చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్ర మంలో గ్రామస్థులు, పురోహితులు, యువకులు పాల్గొన్నారు.

## మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సహాయం



గోదావరిఖని, ఆగస్టు 22. (మనం న్యూస్): గత నెల రోజుల క్రితం టూ వీలర్ మెకానిక్ దానం నాగరాజు అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం టూ వీలర్ మెకానిక్,చిన్ననాటి మిత్రులు కలిసి మృతుని కుటుంబానికి శ్రీ రామచంద్ర స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. నాగరాజు కూతురు దానం అక్షయ పేరు మీద పోస్ట్ ఆఫీస్‌లో ఫిక్స్ డిపాజిట్ చేసి బాండ్‌ను కుటుంబ సభ్యులకు అందించారు.ఈ కార్యక్రమంలో దానం కుమార్, శివరాత్రి మల్లేష్, తోగిరి శ్రీనివాస్, బండ రాజు, గడ్డం నారాయణ, చంద చంద్రమోహన్, మాతంగి శివరాజ్, కోదాటి వినోద్, ఈదునూరి శ్రీదేవి, మామిడి స్వామి, మిట్టపల్లి అశోక్, నీలం కుమార్, పసునూటి నరేందర్,సర్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తా



మంచిర్యాల, ఆగస్టు 22, (మనం న్యూస్): తాను మంచిర్యాల నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా మరింత కష్టపడి పని చేస్తానని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ తరపున పోటీ చేయడానికి మరోసారి టికెట్ రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.తనపై నమ్మకం ఉంచి మరోసారి టికెట్ ఇచ్చిన పార్టీ అధినేత ముఖ్యమంత్రి కెసిఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. తన నియోజకవర్గం ప్రజలు తమ పవిత్రమైన ఓటు వేసి తనను మరోసారి ఆదరిస్తారన్న ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. కెసిఆర్ మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు.ఇదిలావుండగా ఎమ్మెల్సి కల్వకుంట్ల కవితను ఆమె నివాసం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. పూలబొకే ఇచ్చి ఆమె అభినందనలు కూడా అందుకున్నారు. నియోజకవర్గంలో కష్టపడి పనిచేసి మరోసారి గెలవాలని ఆమె కోరారని తెలిపారు.కవితను ఎమ్మెల్యే దివాకర్ రావుతో పాటు పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత కూడా కలిశారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మార్చొద్దు

- కలెక్టర్ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ ధర్నా



సిరిసిల్ల అర్బన్, ఆగస్టు 22. ( మనం న్యూస్): అగ్రహారంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మార్చొద్దంటూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి విద్యార్థులతో కలిసి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. అనంతరం అడిషినల్ కలెక్టర్ ఖీమ్యా నాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా అగ్రహారంలోని డిగ్రీ కళాశాలలో ఎంతోమంది విద్యార్థులు చదివి విద్యావేత్తలుగా మేధావులుగా తయారయి అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. డిగ్రీ కళాశాలను అక్కడి నుంచి సిరిసిల్లకు మార్చే కుట్రలు పడుతున్నారని ప్రస్తుతం డిగ్రీ కళాశాలలో 600 మంది విద్యార్థులు చదువుతున్నారని కళాశాలలో విద్యార్థులకు తరగతి గదులు సరిపోక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ప్రస్తుతం అగ్రహారం డిగ్రీ కళాశాలలోని జేఎన్టీయూ కళాశాల నడుస్తుందని రెండు సంవత్సరాల అడ్జస్ట్మెంట్ ఒప్పందం చేసుకుని జేఎన్టీయూ కళాశాల వచ్చిందని ఇప్పుడు డిగ్రీ కళాశాల విద్యార్థులే వేరొక ప్రదేశానికి వెళ్లాలంటూ జేఎన్టీయూ కళాశాల సౌలభ్యం కోసం పంపించడం సరికాదని తెలిపారు. అగ్రహారం డిగ్రీ కళాశాల అదే ప్రదేశంలో ఉంచాలని సిరిసిల్ల జిల్లా కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలనిఅన్నారు . ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వేణు, రాకేష్, సంజన వివిధ విద్యార్థి సంఘాల నాయకులు భీంఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అంగురి రంజిత్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి నాగరాజు, అగ్రహారం డిగ్రీ కలశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



వేములవాడ టౌన్, ఆగస్ట్ 22. (మనం న్యూస్): సినీహీరో చిరంజీవి జన్మదిన వేడుకలను మంగళవారం వేములవాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం ఏరియా హాస్పిటల్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు అరుణ్ తేజచారి 81వ సారి, అల్లు అర్జున్ జిల్లా అధ్యక్షులు శీలం విజయ్ యాదవ్ 11వ సారి, గంగా శ్రీకాంత్ రెండో సారి, సంతోష్ ఏడవ సారి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ ఇంచార్జ్ మారం ప్రవీణ్ పప్పీ, రామ్ చరణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సుంకరి అంజిబాబు, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు వడ్లకొండ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు జవాబుదారిగా పని చేయాలి

- స్వరాష్ట్రంలో మారిన పల్లెల రూపురేఖలు
- సర్వ సభ్య సమావేశంలోమంత్రి గంగుల కమలాకర్




కొత్తపల్లి, ఆగస్టు 22, (మనం న్యూస్): ప్రజలకు జవాబు దారిగా ప్రజాప్రతినిధులు పని చేసి ప్రజల చేత మన్ననలు పొం దాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ రూరల్‌మండల సర్వ సభ్య సమావేశానికి మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వయం పాలనలో కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన పనులతో పల్లెల రుపు రేఖలు మారిపోయయాని అన్నారు. కరీంనగర్ రూరల్ మండలంలో పెండింగ్ పనులన్నింటి కోసం 16 కోట్ల రూపా యల నిధులను మంజూరు. చేశామని,ఈ పనులకు టెండర్లు కూడా పూర్తయ్యాయని త్వరలోనే పనులు కూడా ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని తెలంగాణ అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే సాధ్యమని ప్రజలు పూర్తిస్థాయి విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. పల్లెల్లో నేడు ప్రతి ఇంటికి తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరు తున్నాయని కెసిఆర్ ను మరోసారి దీవించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని అన్నారు. బిజెపి, కాంగ్రెస్‌లు మళ్ళీ ఓట్లకోసం వస్తున్నారని గతంలో తమల్ని పాలించిన ఈ పార్టీలు మళ్ళీ అధి కారంలోకి వస్తే చీకటి రోజులు మళ్లీ వస్తాయని అందుకే వారిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గోపి, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, ఆర్డీవో మహేశ్వర్, జడ్పీ సీఈవో వీర బుచ్చయ్య,ఎంపిపి తిప్పర్తి లక్ష్మయ్య, జెడ్పీటీసీ పురమల్ల లలిత, పాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యామ్ సుందర్ రెడ్డి, ఎంపిడిఓ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు

## కల్వల ప్రాజెక్ట్ సమస్య పరిష్కరించిన ఎంపీ బండి సంజయ్

- 10 లక్షల ఎంపీ ల్యాండ్ నిధులతో ప్రాజెక్టు వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు
- బిజెపి అధ్యక్షుడు జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



శంకరపట్నం, ఆగస్టు 22. (మనం న్యూస్): శంకరపట్నం మండలంలోని కల్వల ప్రాజెక్టు పై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగా ప్రజలు నరక యాతన అనుభవిస్తున్నారని ,ఇటీవల కురిసిన వర్షాలకు రహదారి మొత్తం కొట్టుకపోయిందని , సమస్యను పరిష్కరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందన్నారు. మంగళవారం శంకరపట్నం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమస్యను పరిష్కరించడానికి లోగడ కల్వల ప్రాజెక్టును సందర్శించి ప్రజలకు భరోసా కల్పించిన కరీంనగర్ పార్లమెంట్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ నెల రోజుల వ్యవధిలోనే సమస్య పరిష్కారం కోసం తన వంతు కృషి చేశారని10 లక్షల ఎంపీ ల్యాండ్ నిధులతో ప్రాజెక్టు వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టడానికి నిధులు మంజూరు చేయించారని తెలిపారు. ఎంపీ బండి సంజయ్‌పై పనికిమాలిన రాజకీయ విమర్శలు చేసిన బిఆర్ఎస్ నేతలు సిగ్గుపడాలని బిజెపిజిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. కల్వల ప్రాజెక్టు సమస్యను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది ఏళ్లుగా చేసిన ప్రయత్నం ఏమీ లేదన్నారు. ముఖ్యంగా మానకొండూరు నియోజకవర్గంలోని అనేక ప్రాంతాల్లో చినుకు పడితే రాకపోకలు బంద్ అయ్యే పరిస్థితి ఉన్నందుకు సిగ్గుతో కెసిఆర్ ప్రభుత్వం తలదించుకోవాలన్నారు. తొమ్మిదిన్నర ఏళ్ళుగా అధికారంలో ఉండి కనీసం రోడ్లు వేసే దుస్థితిలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఉందన్నారు. అనేక విషయాల్లో నిర్లక్ష్య, వైఫల్యాలను తప్పులను సరిదిద్దుకొని ప్రజలకు భరోసా కల్పించాల్సిన బిఆర్ఎస్ ప్రభుత్వం నిత్యం పనికిమాలిన రాజకీయ విమర్శలు చేయడమే పనిగా పెట్టుకుందన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో సుమారు 7 వేల కోట్ల నిధుల అభివృద్ధి పనులు చేపించిన ఘనత ఎంపీ బండి సంజయ్ కే దక్కుతుందన్నారు. ఎంపీ బండి సంజయ్ విషయంలో అవగాహనరాహిత్యంతో మాట్లాడిన బిఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా కళ్ళు తెరిచి, వాస్తవాలు గ్రహించుకొని మాట్లాడితే మంచిదన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కల్వల ప్రాజెక్టు సమస్యను కూడా ఎంపీ బండి సంజయ్ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించడానికి కృషి చేశారన్నారు.రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన వివిధ సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఈనెల 23, 24 ,25 తేదీల్లో ఎమ్మెల్యే ల క్యాంపు కార్యాలయం ,కలెక్టర్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అందులో భాగంగాఆగస్టు 23న మానకొండూర్, చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం24నకరీంనగర్‌లోమంత్రిగంగుల కమలాకర్ కార్యాలయం ముట్టడి, 25న కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమాలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్, జిల్లా ఉపాధ్యక్షులు మాడ వెంకట్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు అంతం రాజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దాసారపు నరేందర్. కొయ్యెడ అశోక్ మండల ఉపాధ్యక్షులు జానపట్ల రాజిరెడ్డి, సుధా గోని శ్రీనివాస్, మండల కార్యదర్శి రాజేందర్. కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జగ్గారెడ్డి యువ మోర్చా మండల అధ్యక్షులు బొడిగె నరేష్ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు గౌరవేనిశ్రీనివాస్ ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు బిగిలి సారయ్య. కేశవపట్నం బూత్ అధ్యక్షులు బొజ్జ కుమార్. బొజ్జ అర్జున్. బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు బొజ్జ సాయి. గద్దపాక గ్రామముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఆదివాసి బిడ్డ విద్యనభ్యసించాలి

- కలెక్టర్ హేమంత్ సహదేవరావు




కొమురంభీం ఆసిఫాబాద్, ఆగస్టు 22. (మనం న్యూస్): జిల్లాలోని ఆదివాసి ప్రాంతాల్లోని ప్రతి ఆదివాసి బిడ్డ విద్యనభ్యసించి ఉన్నత స్థాయిలో నిలిచేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆదివాసి పటేళ్లు, గోండ్వాన రాయి సెంటర్, సర్ మెడి, సభ్యులతో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఎస్పీ సురేష్ కుమార్‌తో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ఆదివాసి, గిరిజన బిడ్డ ఉన్నత చదువులు చదువుకుని ఆదివాసీలకు మార్గదర్శకంగా నిలిచి అభివృద్ధి చెందేలా అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. జిల్లాలోని మారుమూల గిరిజన గ్రామాలలో తాత్కాలిక రహదారుల నిర్మాణం చేపట్టి రాకపోకలు సాగించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఆదివాసి గ్రామాలలో వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించి ఎల్లవేళలా మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆదివాసి యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో భాగంగా కుట్టు మిషన్ల శిక్షణ, పంపిణీ, జైపూర్ కృత్రిమ పరికరాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందించేందుకు ఆదివాసి పటేళ్లు, సర్ మెడిలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, భారీ వర్షాల సమయంలో తమ గ్రామాలలో అత్యవసర చర్యలు, సహకారం అందించేందుకు కృషి చేయాలని, సమస్యల పరిష్కారానికి జిల్లా అధికారుల సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ఆదివాసి గ్రామాలలో రాయి సెంటర్ల ఏర్పాటు ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో రాయి సెంటర్ల ఏర్పాటు కొరకు స్థలాల గుర్తింపు, నిర్మాణం కొరకు అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు గిరి వికాసం పథకంలో భాగంగా చేపట్టే అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పాత కలెక్టరేట్ భవనాన్ని యువజన శిక్షణ కేంద్రం కొరకు అందజేసి సిఎస్ఆర్ నిధుల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో రాయి సెంటర్లు, సర్ మెడిలు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి జిల్లా అభివృద్ధికి దోహదపడాలని, ఆదివాసి గ్రామాలలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గిరిజన కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆదివాసి యువతకు వాహన డ్రైవింగ్ లైసెన్స్ కొరకు పోలీస్ శాఖ వారి సహకారంతో లైసెన్స్ జారీకి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఆదివాసి పటేళ్లు తమ గ్రామాలలో 18 సంవత్సరాలు వయసు నిండిన వారందరూ ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం గిరిజన కళాకారులు శంకర్, వెడ్మ రాము, కుల సంఘ పెద్దలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి అచ్చేశ్వరరావు, సిఐలు, ఎస్ఐలు, గిరిజన సంఘం నాయకులు సిడం అర్జు, కుర్సింగ మోతిరామ్, కుమ్రం మాంతయ్య, పెందూర్ సుధాకర్, లక్ష్మణ్, సర్ మెడిలు, పటేళ్లు, రాజ్ గోంగ్ సేవా సమితి నాయకులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణితో ప్రజా సమస్యల పరిష్కారం

- అదనపు కలెక్టర్ దాసరి వేణు

కొమురంభీం ఆసిఫాబాద్, ఆగస్టు 22. (మనం న్యూస్): ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారుల సమన్వయంతో కృషి చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ దాసరి వేణు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ మండలంలోని జనకాపూర్ గ్రామానికి చెందిన బొల్లి నాగరాజు తాను డిగ్రీ వరకు చదివి రోజువారి కూలీగా పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నానని, నూతనంగా ఏర్పడిన సమీకృత కలెక్టరేట్ భవనంలో తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం రాజంపేట గ్రామానికి చెందిన తిరుసుల్ల శైలజ తాను కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నానని, తనకు ఇంటి నివేశ స్థలం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ పట్టణానికి చెందిన ఎర్రపోతుల శంకరయ్య తనకు రెబ్బెన మండలం నేర్పెల్లి గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ భూమిలో విద్యుత్ స్తంభం ఏర్పాటు చేసి విద్యుత్ తీగలను వేశారని, అట్టి స్తంభం విరిగి తీగలు కిందకు వేలాడడంతో వ్యవసాయ సాగు చేసుకోవడం భయాందోళనగా ఉందని, ఇట్టి తీగలను తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలం బారెగూడ గ్రామానికి చెందిన రైతులు తమ వ్యవసాయ భూములలో సాగు కొరకు విద్యుత్ సరఫరా అయ్యేందుకు ఏర్పాటుచేసిన ట్రాన్స్ఫార్మర్ గత సంవత్సరం వరదల కారణంగా చెడిపోయిందని, దీనివలన సాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని, మరమ్మత్తులు చేయడం లేదా నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తిర్యాణి మండలం మందగూడ గ్రామానికి చెందిన తుంరం కవిత, జైనూర్ మండలం షేక్ గూడ గ్రామానికి చెందిన ఆత్రం ఇస్రు, పి. సోమురావు తమకు సొంత ఇంటి స్థలం ఉందని ఇల్లు నిర్మించుకునేందుకు గృహలక్ష్మి పథకం క్రింద ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. కాగజ్ నగర్ పట్టణం ఇంద్ర మార్కెట్ ప్రాంతానికి చెందిన ముసరిఫ్ హుస్సేన్ తాను గత 11 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్నానని, తనకు ఇంటి స్థలం లేదా రెండు పడక గదుల ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖని కళాకారులకు అవార్డులు



గోదావరిఖని, ఆగస్టు 22. (మనం న్యూస్): కరీంనగర్ ఫిలిం భవన్‌లో జరిగిన కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో గోదావరిఖనికి చెందిన పలువురు కళాకారులు ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నారు. మంగళవారం ప్రపంచ జానపద కళల దినోత్సవం, కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీ 40వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో కరీంనగర్ ఫిలిం భవన్‌లో సంస్థ వార్షికోత్సవ వేడుకలు, ప్రాచీన జానపద కళారూపాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కరీంనగర్ మేయర్ వై. సునీల్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కవులు, కళాకారుల పాత్ర గణనీయమైందన్నారు. పాశ్చాత్య నాగరికత, సంస్కృతి మోజులో కనుమరుగవుతున్న ప్రాచీన జానపద కళారూపాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పలు కళారంగాలలో విశిష్ట సేవలందించిన కళాకారులను ఈ సందర్భంగా శాలువాలతో ఘనంగా సత్కరించి, అవార్డులను ప్రదానం చేసారు. ఖనికి చెందిన బహుముఖ ప్రజ్ఞాశాలి, వ్యాఖ్యాత, కళాకారుడు మేజిక్ రాజాకు వేదిక వాచస్పతి, కనకం రమణయ్య బృందానికి గద్దర్ గొంగడి రాష్ట్రస్థాయి పురస్కారాలు, ఠాకూర్ ధన్ సింగ్, మామిడి ఐలయ్య, పుల్ల లక్ష్మీనారాయణ, నాగుల శ్రీనివాస్, గద్దల శశిభూషణ్, మాదరి శ్రీనివాస్, కటుకోజ్వల పద్మ వినోద్ తదితరులు గ్రామీణ కళా జ్యోతి అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మానేరు విద్యా సంస్థల అధినేత అనంతరెడ్డి, కార్యక్రమ నిర్వాహకులు గుండ్ర కృపాదానం, సల్వాజీ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో డ్రైడే



హుజురాబాద్ రూరల్, ఆగస్టు 22. (మనం న్యూస్): స్థానిక 6వ వార్డులో కౌన్సిలర్ నల్ల లక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని నివాస ప్రాంతాల్లో పర్యటిస్తూ వినియోగంలోని కూలర్లు, డ్రమ్ములు, ఇంటి పరిసరాల్లో ఉన్న కొబ్బరి బొండాల్లో నీరు నిల్వ ఉంచకుండా జాగ్రత్తలు చేపట్టారు. డ్రమ్ములు, కుండీల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. అనంతరం లక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యకర వాతావరణం ఉంటుందన్నారు. నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకుంటే దోమలు, తదితర క్రిములు అభివృద్ధి చెందకుండా ఉంటాయని తెలిపారు. నీటి నిల్వ వలన దోమల లార్వాలు అభివృద్ధి చెంది ప్రజలకు తీవ్ర అనారోగ్య సమస్యలు డెంగ్యూ, మలేరియా జ్వరాలు ప్రబలే అవకాశమున్నందున తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య, ఇంచార్జి సానిటరీ ఇన్స్‌పెక్టర్ మాదారపు కిషన్‌రావు, మెప్మా ఆర్పీలు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సెంకడ్ ఏఎన్ఎంలను రెగ్యూలర్ చేయాలి

- బీసీ సంఘం మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సరోజ



పెద్దపల్లి, ఆగస్టు 22. (మనం ప్రతినిధి): రాష్ట్ర వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలను ప్రభుత్వం వెంటనే రెగ్యూలర్ చేయాలని బీసీ సంఘం మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సరోజ డిమాండ్ చేశారు. పెద్దపల్లి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి ముందు నిరవధిక సమ్మె చేస్తున్న ఏఎన్ఎంల దీక్షా శిబిరాన్ని మంగళవారం ఆమే సందర్శించి సంఘీభావం తెలిపారు. సెకండ్ ఏఎన్ఎంల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలన్నారు. చాలీ చాలని జీతాలతో 18ఏళ్లుగా పనిచేస్తున్న వారికి ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. కరోనా కష్ట కాలంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించారని,సెకండ్ ఏఎన్ఎంల సేవలను ప్రభుత్వం గుర్తించాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ వెంటనే సమస్యలు పరిష్కరించాలని ఆమే కోరారు. ఆందోళనలో ఏఎన్ఎంలు స్వరూప, సునిత, రాణి, రాజేశ్వరీ,నిర్మల, రమ, అరుణ, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# నోడల్ అధికారులు ఎన్నికల విధులను పటిష్టంగా నిర్వహించాలి



మహబూబాబాద్, ఆగస్టు, 22, (మనం ప్రతినిధి): ఎన్నికల విధులు కేటాయించిన నోడల్ అధికారులు పూర్తి అవగాహనతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.మంగళవారం ఐ.డి.ఓ.సి.లోని కలెక్టర్ సమావేశ మందిరంలో ఎన్నికల విధులు నిర్వహించేందుకు 19 విభాగాలకు అధికారులను నియమిస్తూ సమన్వయంతో విధుల నిర్వహణలో చేపట్టాల్సిన బాధ్యతాయుత పనులను తెలియజేసారు.1.ఎం.సి.సి. అధికారిగా పశుసంవర్ధక శాఖ అధికారి సుధాకర్ ను, 2.పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ అధికారిగా జడ్పి సి.ఈ.ఓ.రమాదేవితో పాటు జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారి హైమావతి లకు విధులు కేటాయించారు. అలాగే 3.ఉఖ్కీఆఖి అధికారిగా గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్ కు, 4.మెటీరియల్ అధికారిగా జిల్లా పంచాయతీ అధికారి నర్మద, 5.ఎన్నికల నిర్వహణకు శిక్షణ అధికారిగా జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి సూర్యనారాయణ, 6.హెచ్.ఆర్.అధికారిగా ముఖ్య ప్రణాళిక అధికారి పి. సుబ్బారావు ను, 7.సంక్షేమ అధికారిగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చత్రు నాయక్, 8.వోటింగ్, పోలింగ్ సిబ్బంది ఏర్పాటుకు జడ్పి సి.ఈ.ఓ.రమాదేవి, ఫిషరీస్ అధికారిణి నాగమణి, 9.ఈ.వి.ఎమ్., వి.వి.పాట్‌లకు అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్.10.రవాణాకు జిల్లా రవాణా అధికారి రమేష్ రాథోడ్, 11.స్వీప్ అధికారిగా జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, 12. లా అండ్ ఆర్డర్ అధికారిగా అదనపు ఎస్పీ చెన్నయ్య, 13.బ్యాలట్ పేపర్ అధికారిగా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నరసింహ మూర్తి, 14.మీడియా కోఆర్డినేషన్ అధికారిగా డి.పి.ఆర్.ఓ. శ్రీనివాసరావు, 15. ఐటి అధికారిగా ఈ.డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్ కుమార్, 16. అబ్జర్వర్‌లకు కో ఆర్డినేషన్ అధికారిగా ఈడీ ఎస్సి కార్పొరేషన్ అధికారి బాలరాజు, 17ఫిర్యాదులుపై స్పందించుటకు సి.పి.ఓ.కార్యాలయ అధికారిని విజయ లక్ష్మి, 18.ఏఎంటి అధికారులు గా మహబూబాబాద్ ఆర్డీఓ అలివేలు, తొర్రుర్ ఆర్డీఓ నరసింహారావు, 19.కమ్యూనికేషన్స్ అధికారిగా జిల్లాసర్వే అండ్ ల్యాండ్ రికారడ్స్ సహాయ సంచాలకులు నర్సింహ మూర్తి లను నియామకం చేశారు.నియమించిన అధికారులు ఎన్నికల విధులను పారదర్శకంగా, జవాబు దారితనంతో అంకితభావంతో పనిచేయాలన్నారు. ములుగు నియోజకవర్గంలోని గంగారాం, ఇల్లందు నియోజకవర్గం లోని బయ్యారం మండలాలలో సిగ్నల్స్‌పై ఆయా ప్రాంతాలలో దృష్టి పెట్టాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జడ్పి సి.ఈ.ఓ. విధులు కేటాయించిన సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాల ద్వారానే విద్యారంగ సమస్యలు పరిష్కారం

- టిపిటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చుంచు శ్రీశైలం



దంతాలపల్లి, ఆగస్టు 22, (మనం న్యూస్) : నేటిప్రభుత్వ విధానాల వలన విద్యారంగం పూర్తిగా నిర్వీర్యం అవుతుందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చుంచు శ్రీశైలం అన్నారు. మంగళవారం టిపిటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు దంతాలపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత బి ఆర్ యస్ ప్రభుత్వం మళ్ళీ కళ్ళబొల్లి మాటలు చెప్పి ఉపాధ్యాయ, విద్యార్థి లోకాన్నీ మోసం చెయ్యాలని చూస్తుందని అన్నారు, ఉపాధ్యాయ లోకం మరిసారి మోసపోవద్దని సూచించారు, విద్యారంగం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని విద్యార్థి ఉపాధ్యాయ లోకం నిశితంగా పరిశీలిస్తుందని అన్నారు,ఇక నైనా ప్రభుత్వం నిర్లక్ష్య ధోరాని విడాలని హెచ్చరించారు.మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవీందర్, ఎనమాల శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో వర్క్ సర్దుబాటు జరిగిన తర్వాత కూడా కొంత మంది ఉపాధ్యాయులు పాఠశాలలకు వెళ్లకుండాజాప్యం చేస్తున్నారని అన్నారు,ఈ విషయంలో విద్యాశాఖ మూల్యం చెల్లించక తప్పదని అన్నారుఈ కార్యక్రమంలో బి శ్రీనివాస్, యండిఆఫీసర్, రమేష్, యకయ్య, మురళి, రామలింగం, బ్రహ్మాచారి, వేణుగోపాల్, రాములు, స్వప్న, గుప్త ,రుద్రమ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో అర్బన్ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

- అర్బన్ ఎమ్మెల్యే బీగాలను సన్మానించిన ఆలయ కమిటీ.



నిజామాబాద్ ఆగస్టు 22, ( మనం న్యూస్) : నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా వినాయక్ నగర్‌లో నిఅభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయన నుఘనంగా సన్మానించారు. మూడోసారి హ్యాట్రిక్ విజయాన్ని సాధించాలని ప్రజలు ఆయన పట్ల ఆ భగవంతుడికి వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం, కార్పొరేటర్ ఉమారాణి, శ్రీనివాస్, నరాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 25న ఆర్మూర్‌లో ప్రజా ఆశీర్వాద ర్యాలీ

- భారీ ఏర్పాట్లు చేస్తున్న గులాబీ శ్రేణులు

ఆర్మూర్, ఆగస్ట్22, (మనం న్యూస్): ఆర్మూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మూడవసారి టికెట్ పొందిన సందర్భంగా ఎమ్మెల్యే, ఆశన్నగారి జీవన్ రెడ్డి కి ఘనంగా స్వాగతం పలికేందుకు ఆర్మూర్ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, సమాయత్తమవుతున్నారు. ముచ్చటగా మూడోసారి పార్టీ టికెట్ తో ఈ నెల 25వ తేదీ ఉదయం 9 గంటలకు హైదరాబాద్‌లో బయలుదేరి ఆర్మూర్ పట్టణంలో అడుగు పెట్టనున్న జీవన్ రెడ్డికి రెండు వేల కార్లతో, వెయ్యి బైక్‌లతో ఘనంగా స్వాగతం పలికేందుకు పార్టీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా పెర్కిట్ హై వే బ్రిడ్జి నుంచి అంకాపూర్‌లోని ఎమ్మెల్యే జీవన్ రెడ్డి నివాసం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. కాగా జీవన్ రెడ్డి అభ్యర్థిత్వం ఖరారు కావడం పట్ల పార్టీలో నయా జోష్ కనిపిస్తోంది. ఈ ఎన్నికల్లో జీవన్‌రెడ్డికి హ్యాట్రిక్ విక్టరీని కానుకగా ఇస్తామని బిఆర్ఎస్ శ్రేణులు నమ్మకంతో ఉన్నాయి. 25న నిర్వహించనున్న ర్యాలీకి నియోజకవర్గ వ్యాప్తంగా భారీ ఎత్తున పార్టీ శ్రేణులను తరలించే ఏర్పాట్లలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు తలమునకలై ఉన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

- గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి



తొర్రూర్, ఆగస్టు 22, (మనం న్యూస్): పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలం అరిపిరాల గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అరిపిరాల గ్రామానికి చెందిన గద్దల కాలనీకి చెందిన గద్దల వీర స్వాములు పరశురాముడు గోపయ్య రమేష్ పరశురాముడు నరసయ్య ప్రదీప్ కుమార్ దిలీప్ కుమార్ రామ్మూర్తి మధుకర్ సుధాకర్ మధు అర్జున్ కుమార్ బైరిపాక యాకయ్య గద్దల నరేష్ దంతాలపల్లి మల్లయ్య అశోకు మంగళపల్లి శ్రీనివాసు గద్దల మహేందర్ గద్దల భవాని దాసరి సంజీవ గద్దల యాకయ్య మంగళపల్లి రామచంద్ర కుమారు ప్రవీణు కృష్ణ గద్దల ప్రవీణ్ రామస్వామి మురళి గద్దల అబ్బయ్య తదితరులు దాదాపు 35 మంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వం కేసీఆర్, పాలకుర్తి నియోజకవర్గం లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై బిఆర్ఎస్ లో చేరుతున్నట్లు ప్రకటించారు. మంత్రి ఎర్రబెల్లి నేతృత్వంలో తమ గ్రామ అభివృద్ధికి తాము పాటు పడతామని ప్రతిజ్ఞ చేశారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, పార్టీలో కొత్తగా చేరిన వారికి తగిన రీతిలో సముచిత గౌరవ మర్యాదలు ఉంటాయని చెప్పారు. వాళ్లంతా గ్రామ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఆ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అరిపిరాల గ్రామ సర్పంచి రావుల మమతా జగదీష్ రెడ్డి ఉప సర్పంచ్ సిహెచ్-ాజు రావుల సురేష్ చందర్ రెడ్డి గ్రామ బిఆర్ఎస్ కొండ వెంకన్న ప్రధాన కార్యదర్శి బుర్రి మురళి వార్డు నెంబర్ తోట మురళి స్కూల్ చైర్మన్ కొండ ఉప్పన్న సీనియర్ నాయకులు తలారి అశోక్ మంగళపల్లి రామ్మూర్తి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు కీలకం

- జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్



తొర్రూర్, ఆగస్టు 22, (మనం న్యూస్): ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో ఓటు కీలకపాత్ర పోషిస్తుందని మహబూబాబాద్ జెడ్పిఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని తొర్రూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తొర్రూర్ ఉప తహశీల్దార్ టి శ్రీలత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భారత రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును ఎక్కువసార్లు వినియోగించుకున్న వయోవృద్ధులను, నూతన ఓటర్లను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మనదేశంలో సార్వత్రిక, స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతున్నాయని అందుకు భారత రాజ్యాంగం మనకు ఇచ్చినటువంటి అత్యంత గొప్పనైన హక్కు ఓటు హక్కు అని, దీనిని ఎక్కువసార్లు ఉపయోగించిన ఓటర్ నీ సీనియర్ సిటిజన్ గా పిలవడం జరుగుతుందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో నూతనంగా ఓటు వేసే యువకులను సన్మానించుకోవడం కూడా సంతోషకరమని ఆయన తెలిపారు. భారతదేశంలో రాజ్యాంగం పట్ల నమ్మకం ఉండి రాజ్యాంగం పట్ల విలువలతో కూడిన గౌరవం ఉన్న ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి ఎండి గౌస్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి గౌస్, దుబ్బంతండా సర్పంచ్ విజయ్ కుమార్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షులు ఇట్టె సోమారెడ్డి, మండల రెవెన్యూ సిబ్బంది, బూతు లెవెల్ అధికారులు,సీనియర్ సిటిజెన్లు, ఎలక్షన్స్ కంప్యూటర్ ఆపరేటర్ మల్లారెడ్డి, మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు సిరికొండ విక్రమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వేములకు ఘన స్వాగతం పలికిన గులాబీ శ్రేణులు

- గజమాలతో ఘన సన్మానం



భీంగల్, ఆగస్టు 22, (మనం న్యూస్): కేసిఆర్ బిఆర్ఎస్ పార్టీ టికెట్ ప్రకటించిన తర్వాత మొదటి సారి బాల్కొండ నియోజకవర్గానికి వచ్చిన రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కి బిఆర్ఎస్ శ్రేణులు మంగళవారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గజమాల, పూల వర్షంతో ఆయనను ఘనంగా సత్కరించారు. పెర్కిట్, లక్కోరా, వేల్పూర్, భీంగల్, కమ్మరపల్లి, మోర్తాడ్ మీదుగా దారి పొడవునా అడుగడుగునా అభిమానులు పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికి అభిమానాన్ని చాటుకున్నారు. తమ అభిమాన నాయకుడు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి వరుసగా మూడో సారి పార్టీ టికెట్ కేటాయించిన సీఎం కేసిఆర్‌కు ధన్యవాదాలు తెలుపుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్మర్పల్లిలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ 'ప్రజలే తన బలం బలగమని, ప్రజా బలంతోనే రాబోయే ఎన్నికల్లోనూ ఘన విజయం సాధిస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో మరోసారి అవకాశం కల్పించిన కేసీఆర్ కి ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు తలెత్తుకొని గర్వంగా చెప్పుకునేలా మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని హామీనిచ్చారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ ప్రభంజన సృష్టించి, మూడో సారి కెసిఆర్ ముఖ్యమంత్రి కానున్నారని పేర్కొన్నారు. కెసిఆర్ ఒకవైపు, బిజెపి, కాంగ్రెస్ ఇతర దుష్టశక్తులు మరోవైపున్నారని, ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా ఈసారి కూడా బిఆర్ఎస్‌దే ఘనవిజయం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రాజా బహదూర్ వెంకటరాంరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టం

- మంత్రి వేముల



నిజామాబాద్, ఆగస్టు 22, (మనం న్యూస్): గొప్ప సమాజ సేవకులు రాజా బహదూర్ వెంకటరాంరెడ్డి ఆవిష్కరించడం తాను అదృష్టంగా భావిస్తున్నానని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్ లో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నెలకొల్పిన రాజ బహద్దూర్ వెంకటరాంరెడ్డి విగ్రహాన్ని మంగళవారం నిజామాబాద్ అర్బన్ శాసన సభ్యులు బిగాల గణేష్ గుప్తాతో కలిసి ప్రశాంత్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం రాజ బహద్దూర్ వెంకట రామ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి కులస్తుల అభ్యున్నతికోసం రాజ బహద్దూర్ వెంకటరాంరెడ్డి అందించిన సేవలు ఎంత ప్రశంసించినా తక్కువేనని కొనియాడారు. విద్యతోనే వికాసం, అభివృద్ధి సాధ్యమని గుర్తించి, ఎంతో ముందుచూపుతో ఎనభై ఏళ్ల క్రితమే హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో రెడ్డి హాస్టల్స్, విద్యా సంస్థలు నెలకొల్పారన్నారు. గ్రామీణ ప్రాంతాల వారు విద్యాపరంగా ముందుకు సాగి, ఉన్నత స్థానాలకు చేరేందుకు ఇవి ఎంతగానో దోహదపడుతున్నాయని అన్నారు. తాను కూడా హైదరాబాద్‌లో రెడ్డి హాస్టల్‌లో ఉంటూ చదువుకున్నానని మంత్రి గుర్తు చేసుకున్నారు. విద్య వ్యాప్తికి కృషి చేసిన ఆర్.బి.వి.ఆర్.ఆర్ సేవలను ఎల్లవేళలా గుర్తించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రెడ్డి హాస్టల్స్, విద్యా సంస్థల కోసం మునుపెన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి కేసిఆర్ హైదరాబాద్‌లో 15 ఎకరాల స్థలం, 10 కోట్ల నిధులు కేటాయించారని ప్రశాంత్ రెడ్డి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, నుడా చైర్మన్ ఈగ సంజీవ్ రెడ్డి, మాజీ మేయర్ ఆకుల సుజాత, నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ ఉమారాణి, తదితరులు పాల్గొన్నారు.

## షోయబ్ ఉల్లాఖాన్ ఆశయ సాధనకు కృషి

- యునైటెడ్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ కొమ్మనబోయిన యాకయ్య



తొర్రూరు, ఆగస్టు 22, (మనం న్యూస్): స్వతంత్ర భారత దేశంలో పత్రికా స్వేచ్ఛ కోసం ప్రాణాలు వదిలిన తొలి తరం కలం వీరుడు షోయబ్ ఉల్లా ఖాన్ ఆశయ సాధనకు కృషి చేయాలని యునైటెడ్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ కొమ్మనబోయిన యాకయ్య అన్నారు. మంగళవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం సమీపంలో అమరవీరుల స్థూపం వద్ద నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అక్షర సమరం చేసిన కలం కార్మికుడు షోయబ్ ఉల్లాఖాన్ 75వ వర్ధంతి సందర్భంగా తొర్రూరు వర్కింగ్ జర్నలిస్టులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ సమాజం కోసం అణగారిన వర్గాల ప్రజల కోసం ఏదో చేయాలన్న తపనతో జాతీయోద్యమ స్ఫూర్తితో జర్నలిజాన్ని వృత్తిగా ఎంచుకొని సమసమాజ స్థాపన కోసం అక్షర ఆయుధంతో పోరాడిన కలం యోధుడు షోయబ్ ఉల్లాఖాన్ అని కొనియాడారు. సమసమాజ స్థాపన కోసం అక్షరాన్ని ఆయుధంగా చేసి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన షోయబుల్లాఖాన్‌ను ప్రతి ఒక్క జర్నలిస్టు ఆదర్శంగా తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసమే కథనాలు రాయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు వర్కింగ్ జర్నలిస్టులు అంకం సురేష్, పల్లె యాకాంతం, గట్టు కిరణ్, చేను రామకృష్ణ, వేర్పుల మహేష్, దుర్సోజు వీరాంజనేయులు, గంగారపు మధు, కిషన్ చారి, గూడెల్లి యాకన్న, పున్నూ సారయ్య, రెడ్డబోయిన దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లకు టికెట్ కేటాయించకుంటే బీఆర్ఎస్‌కు ఓటమి తప్పదు

- తెలంగాణ ముదిరాజ్ యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్ ముదిరాజ్



తొర్రూర్, ఆగస్టు 22, (మనం న్యూస్): రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అధికార బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ప్రకటించిన జాబితాలో ఒక్క ముదిరాజ్ అభ్యర్థికి కూడా సీటు కేటాయించకపోవడం విస్మయాన్ని కలిగిస్తోందని ముదిరాజ్ యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజులను కేవలం ఓట్లు వేయడానికి ఉపయోగించుకుంటారా! చట్టసభలకు పంపే ఆలోచన ఏమాత్రం లేదా! అని ప్రశ్నించారు.? రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రకటించిన 119 నియోజకవర్గాలలో అన్ని చోట్ల ముదిరాజులు సంఖ్యాపరంగా బలంగా ఉన్నారని అన్నారు. ముదిరాజ్ లకు టికెట్ కేటాయించకుంటే బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా ఓట్లు పడతాయని బీ.ఆర్.ఎస్.కు ఓటమి తప్పదన్నారు. తెలంగాణలో 60 లక్షలకుపైగా జనాభా ఉన్న ముదిరాజులకు అధికార పార్టీ ఒక్క సీటు కూడా కేటాయించకపోవడం అది ముదిరాజ్ సామాజిక వర్గాన్ని అవమానించినట్టే భావించాల్సి వస్తుందని అన్నారు. ముదిరాజ్‌లకు టికెట్ ప్రకటించకపోవడం అవమానకరం అన్నారు. ప్రభుత్వం ముదిరాజులకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో నూవిద్య ఉద్యోగ రాజకీయపరంగా ప్రోత్సహించడంలోనూ ఏమాత్రం ఆసక్తి చూపడం లేదని విమర్శించారు ఇటీవల ప్రభుత్వం ప్రకటిం చిన ఆర్థిక సహాయం పథకాలలోనూ అది తేటతెల్లమైందని అన్నారు ఇప్పటికైనా అధికార పార్టీ అధిష్టానం పునరాలోచన చేసుకొని అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజులకు టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## షకీల్ ఆమెర్ హ్యాట్రిక్ విజయం ఖాయం

- బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్



బోధన్, ఆగస్టు 22, (మనం న్యూస్): బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ మూడవ సారి గెలిచి హ్యాట్రిక్ సాధించడం ఖాయమని మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిర్ప సుదర్శన్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే షకీల్‌ను హైదరాబాద్‌లో ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మూడవ సారి బోధన్ నియోజకవర్గ అభ్యర్థిగా షకీల్ ఆమెర్ కు టికెట్ కేటాయించిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే గెలుపు కోసం శక్తి వంచన లేకుండా వంద రోజుల పాటు కలసికట్టుగా అహర్నిశలు కృషిచేస్తామని అన్నారు. బోధన్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించి చెప్తామని సుదర్శన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్ కుర్మే రాజు, బోధన్ బిఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షులు నమిళ్ల చిన్న సాయన్న, బిఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

- ఎంపీడీవో వేణుమాధవ్



ఏన్కూరు, ఆగస్టు 22, (మనం న్యూస్): ఇటీవల కురిసిన వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.వేణుమాధవ్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో డ్రైడే కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ఇండ్లలోకి వెళ్లి నీళ్లు ఉన్న గోళాలు, డ్రమ్ములు, కూలర్లలోని నిల్వ ఉన్న నీటిని తొలగించారు. అనంతరం ఇంటి యజమానులతో మాట్లాడుతూ వర్షపు నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు ఎక్కువగా వ్యాప్తి చెంది అవకాశం ఉందన్నారు. ఈ దోమలతో విషజ్వరాలు, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలుతాయని వివరించారు. వాన కాలంలో నీరు కలుషితం కాకుండా చూసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలలో బ్లీచింగ్ పౌడర్ ను చల్లుకోవాలన్నారు. ప్లాస్టిక్ కవర్లు, సంచులు, డిస్పోజల్ గ్లాసులు వంటి చెత్తను సైడ్ కాలువల్లో వేయకుండా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## ప్రగతి భవనాలను పరిశీలించిన జెడ్పీ సీఈవో విద్యాలత





అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 22, (మనం న్యూస్) : మండల పరిధిలో గల నరసాపురం గ్రామపంచాయతీ నిర్మాణంలో ఉన్న ప్రగతి భవనాన్ని, తొట్టి పంపు గ్రామపంచాయతీ నిర్మాణంలో ఉన్న ప్రగతి భవనాలను జెడ్పీ సీఈవో విద్యాలత మంగళవారం పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో గృహలక్ష్మి దరఖాస్తులను ఆన్లైన్ చేసే విధానాన్ని పరిశీలించి, కార్యాలయం ఆవరణలో మొక్కను నాటారు. ఆమె వెంట ఎంపీడీవో అన్నపూర్ణ, ఎంపీపీ సున్నం లలిత, సర్పంచులు పోతిని రాఘవులు, సున్నం చిరంజీవి, తదితరులు ఉన్నారు.

## ముస్లిం మైనారిటీలకు చెక్కుల పంపిణీ



అశ్వారావుపేట టౌన్, ఆగష్టు 22, (మనం న్యూస్) : ముస్లిం మైనారిటీలకు లక్ష రూపాయల లోన్‌లో భాగంగా మొదటి విడతగా మంజూరు చేసిన ఆరుగురికి చెక్కులను శాసన సభ్యులు మెచ్చా నాగేశ్వరరావు చేతుల మీదుగా లబ్ధిదారులు అందుకున్నారు. అనంతరం లబ్ధిదారులు ఎంఎల్ఏను అభినందించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ జల్లిపల్లి. శ్రీరామమూర్తి. డిసిసిబి డైరక్టర్ నిర్మల పుల్లారావు, బి్రం.వేంకటేశ్వరరావు, చందా లక్ష్మి నరసయ్య, శెట్టిపల్లి.రఘురాం,దేవరపల్లి. సాయి, రంజాన్,యాసిన్, షహీద్,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మెచ్చాకు మండల నాయకుల శుభాకాంక్షలు



అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 22, (మనం న్యూస్) : అశ్వరావుపేట అసెంబ్లీ బిఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడం పట్ల మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఎమ్మెల్యే స్వగృహమైన తాటిసుబ్బన్నగూడెంలో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా కప్పి, మిఠాయిలు పంచి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బోయినపల్లి సుధాకర్ రావు, జంగాల ఉమామహేశ్వరరావు, కొత్తూరు వెంకటేశ్వరరావు, కోటగిరి బుజ్జి, చిన్న,చల్ల రాంబాబు, ఒడ్డుబోయిన చెన్నారావు, హుస్సేన్, పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు ధీటుగా ఖమ్మం అభివృద్ధి

- రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ఖమ్మం, ఆగస్టు 22(మనం బ్యూరో) : ఖమ్మం నగరాన్ని అన్ని రంగాలలో హైద్రాబాదు నగరానికి ధీటుగా అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలో పలు డివిజన్ లలో రూ.2.10 కోట్లతో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. 18వ డివిజన్ శ్రీరాం నగర్ రోడ్ నెం.5లో రూ.కోటి తో నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు, 31వ డివిజన్ గ్రైన్ మార్కెట్ ఎదురుగా రూ.70 లక్షలతో నిర్మించనున్న సీసీ సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు, 33వ డివిజన్ గాంధీ నగర్‌లో రూ.40 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రైన్స్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. గతంలో ఎన్నడూ లేని విధంగా నిధులను మంజూరు చేయించి నగరాన్ని అభివృద్ధి పర్చడం జరిగిందని ఖమ్మం నగరం అభివృద్ధిలో రాష్ట్రంలో ముందంజలో ఉందని, ఇంకా చేపట్టాల్సిన అనేక పనులు ఉన్నాయని, నగర అబివృద్ధికి నిధులు సమకూర్చి ఆవిష్కరణలు, కొత్త పనులు చేపట్టాల్సి ఉందని మంత్రి తెలిపారు. ఇప్పటికే నగర స్వరూపాన్ని మర్చేశామని ఇంకా మిగిలి ఉన్నది కూడా పూర్తి చేస్తే తన బాధ్యత నెరవేరుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధిని సమానంగా తీసుకెల్లామని మంత్రి అన్నారు. కేవలం గోళ్లపాడు మురుకి కాల్వ అభివృద్ధి కోసమే రూ.100 కోట్లతో అభివృద్ధి చేశామని అన్నారు. మున్నేరుపై ఎప్పుడో బ్రిటిష్ వారు నిర్మించిన బ్రిడ్జి శిధిలావస్థకు చేరిందని, ముఖ్యమంత్రి కేసీఅర్ చొరవతో అక్కడ రూ. 180 కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తున్నామని ఇది ఎవరైనా ఊహించారా అని ప్రశ్నించారు.ఇంటింటికీ కళ్యాణలక్ష్మి, ఆసరా పెన్షన్ చెక్కులు ఇచ్చామని, ఇంటింటికీ నల్లాల ద్వారా శుద్ధమైన త్రాగునీరు అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఈ ఈ పబ్లిక్ హెల్త్ రంజిత్, స్థానిక కార్పొరేటర్‌లు, స్థాని ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నామమాత్రంగా సర్వసభ్య సమావేశం



కారేపల్లి, ఆగస్టు 22, (మనం న్యూస్): కారేపల్లి మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు మలోత్ శకుంతల అధ్యక్షతన మంగళవారం జరిగిన సర్వసభ సమావేశం నామ మాత్రంగా జరిగింది. ఆలస్యంగా కోరం పూర్తి కావడంతో సమావేశం ఆలస్యంగానే ప్రారంభమైంది. వ్యవసాయ శాఖ అధికారి తమ నివేదికలను చదివి వినిపించారు. మండలంలో రైతుల పండించే పంటలను విధిగా వ్యవసాయ శాఖ ద్వారా ఆన్లైన్ చేసుకోవాలని తద్వారా పూర్తి వివరాలు వ్యవసాయ శాఖకు అందుబాటులో ఉంటాయన్నారు. విపత్తులు లాంటి ఏవైనా జరిగితే పంట నష్టం అంచనా వేసేందుకు, ఇతర ప్రభుత్వ సబ్సిడీ విత్తనాలు, పనిముట్లు అందించేందుకు ఈ సమాచారం సౌలభ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. మండల విద్యాశాఖ అధికారి జయరాజు మాట్లాడుతూ మండలంలో 29 పాఠశాలలకు ట్యాబ్స్ అందజేసి విద్యార్థులకు విద్యాబోధనలో నాణ్యత ప్రమాణాలు పెంచేందుకు కృషి చేశామన్నారు. విద్యార్థులకు పోషకాహారం అందించాలని లక్ష్యంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలోని విద్యార్థులకు వారంలో మూడు రోజుల పాటు రాగిజావ అందజేసే కార్యక్రమం ప్రారంభించామని ప్రజా ప్రతినిధులు అందరూ ఈ కార్యక్రమాన్ని పరిశీలించాలని కోరారు. మండల తాసిల్దార్ సురేష్ కుమార్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల కాలం కావడంతో ఉన్నతాధికారుల ఆదేశాలతో ఇప్పటికే ఓటర్ల లిస్టు సన్నద్ధమయ్యాయని. మండలంలోని 61 పోలింగ్ బూత్ లలో త్వరలో ఓటర్ లిస్టు ఉంటాయని మార్పులు, చేర్పులు ఇంకా ఏమైనా ఉంటే రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు సంబంధిత భూత్ అధికారి ద్వారా సరిచేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా పనిచేస్తుందని ప్రతి సర్వసభ సమావేశం మండలంలోని సమస్యలను పరిష్కరించి అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తున్నామని రాబోయే కాలంలో సైతం ఇదేవిధంగా మండలాన్ని అభివృద్ధి పనులు నడిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోత్ జగన్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎం చంద్రశేఖర్, ఎం పి ఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మూడు రాష్ట్రాల సరిహద్దు జిల్లాల ఉన్నతాధికారుల సమావేశం



బూర్గంపహాడ్, ఆగస్టు 22, (మనం న్యూస్): బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామంలో గల ఐటీసీ గెస్ట్ హౌస్‌లో సమావేశానికి హాజరైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల సరిహద్దు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు ఇతర అధికారులు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఒక ప్రత్యేక ప్రణాళికను రూపొందించడానికి బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామం లో గల ఐటీసీ గెస్ట్ హౌస్‌లో మూడు రాష్ట్రాల సరిహద్దు జిల్లాల ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. మూడు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక నిఘా, ఎన్నికల సమయంలో మద్యం, నగదు సరఫరా నియంత్రణ కోసం చేపట్టాల్సిన చర్యల గురించి చర్చించారు. రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో ప్రవేశ, నిష్క్రమణ మార్గాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేపట్టేలా నిర్ణయాలు తీసుకున్నారు. గంజాయి ఇతర మాదకద్రవ్యాల రవాణా నియంత్రణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నేరస్తులపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, సుకుమా జిల్లా కలెక్టర్ హరీష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డా.వినీత్.జి, ములుగు జిల్లా ఎస్పీ గౌస్ అలం, జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ పి.కరుణాకర్, భద్రాచలం ఐటిడిఎ పీఓ ప్రతీక్ జైన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## షోయబుల్లాఖాన్ పేరు మీద సుబ్లేడును మండల కేంద్రంగా ప్రకటించాలి



తిరుమలాయపాలెం, ఆగస్టు 22, (మనం న్యూస్) : షోయబుల్లాఖాన్ 75వ వర్ధంతిని పురస్కరించుకొని సుబ్లేడ్ గ్రామంలో గ్రామ పెద్దలు నాయకులు షోయబుల్లాఖాన్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి జియావుద్దీన్ మాట్లాడుతూ షోయబుల్లాఖాన్ ఇమ్రోజ్ పత్రికను స్థాపించి నైజాం పాలనకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరిచిన యోధుడని అన్నారు. అక్షరాలనే ఆయుధాలుగా చేసుకొని నైజాం గుండెల్లో పరుగులు పెట్టించిన వ్యక్తి అని, అలాంటి వ్యక్తి పుట్టిన సుబ్లేడు గ్రామాన్ని షోయబుల్లాఖాన్ పేరు మీదగా మండల కేంద్రంగా ప్రకటించాలని కోరారు. షోయబుల్లాఖాన్ విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి పోలేపొంగు సంజీవయ్య, గ్రామ పెద్దలు వనవాసం నరసింహారెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి వసపంగు వీరన్న, మాజీ సర్పంచ్ భూక్య వీరన్న, మెట్టు అనిల్ కుమార్, గండమల్ల సుందర్, కామల్ల వీరయ్య, కూరపాటి విజయ్ కుమార్, తంగళ్ళ రమేష్, కంచం వీరన్న, గుంజ ఎలమంద, మెట్టు వెంకటేశ్వర్లు, టైలర్ పోలపాంగు బాలరాజు, మెట్టు ఆంజనేయులు, తాళ్ల మల్లయ్య, రేఖ్య నాయక్, బట్టి అచ్చయ్య, మోటమర్రి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మదన్ లాల్‌కు టికెట్ రావడం పట్ల సర్వమత ప్రార్థనలు





ఏన్కూరు, ఆగస్టు 22, (మనం న్యూస్): వైరా బిఆర్ఎస్ టికెట్ ను మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్‌కు అధిష్టానం ప్రకటించడం పట్ల ఆయన వర్గీయులు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం సర్వమత ప్రార్థనలు చేశారు. ముందుగా స్థానిక మదన్ లాల్ క్యాంపు కార్యాలయం నుండి మండల పరిధిలోని నాచారం గ్రామంలో శ్రీ అద్భుత వేంకటేశ్వరస్వామి ఆలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆలయంలో జెడ్పీటిసి బాదావత్ బుజ్జి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. లచ్చగూడెం ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వరరావు 101 కొబ్బరికాయలు కొట్టి తన మొక్కును తీర్చుకున్నారు. అనంతరం ఏన్కూరులోని అపోస్తుల పెంతుకోస్తు చర్చిలో పాస్టర్ ఫ్రాన్సిస్ ప్రార్థన చేసి, భానోత్ మదన్ లాల్ గెలుపొందాలని ప్రార్థించారు. స్థానిక మసీదులోని ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యండ్రాతి మోహన్ రావు, నామ వెంకయ్య, ఇంజం పుల్లయ్య, కొనకంచి వెంకటేశ్వర్లు, వేముల రమేష్ బాబు, పొన్నం హరికృష్ణ, మాదినేని అశోక్ బాబు, కొంగర వీరయ్య, కొమ్మూరి వెంకటయ్య, చీటి కోటేశ్వరరావు, ఏరువా నవీన్, రేపల్లెవాడ సర్పంచ్ విజయకుమారి, జలీల్ ఖాన్, పూర్ణకంటి నాగరాజు, శంకర్, రైలు, నజీర్, ప్రవీణ్, వేణు, రమేష్, వంశీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు సకాలంలో సరుకులు అందించాలి

- అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్



ఖమ్మం, ఆగస్టు 22, (మనం న్యూస్): ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధర దుకాణాల ద్వారా వినియోగదారులకు సకాలంలో సరుకులు అందించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక జెడ్పి సెంటర్, చర్చ్ కాంపౌండ్, ప్రకాష్ నగర్ లలోని చౌక ధరల దుకాణాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాలలో నిర్వహించే స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ తెలిపే బోర్డులు, బయోమెట్రిక్ ఈ-పాస్ యంత్రాలను పరిశీలించారు. సమయపాలన పాటించాలని, ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఖచ్చితంగా దుకాణాలు తెరిచి వుంచాలని ఆయన తెలిపారు. ప్రతి షాపులో ఆర్డీవో చే జారీచేసిన ఆథరైజేషన్ సర్టిఫికెట్ ప్రదర్శించాలన్నారు. మూసివున్న, ఆథరైజేషన్ సర్టిఫికెట్ ప్రదర్శించని దుకాణాలకు షోకాజ్ నోటీసు జారిచేసినట్లు ఆయన తెలిపారు. ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్లు, నిబంధనలు పాటించని దుకాణాలపై చర్యలు చేపట్టనున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల డిటి సురేందర్, అధికారులు ఉన్నారు.

## గెలుపు కోసం సహకారం అందించాలని విజ్ఞప్తి

- పట్టణ ప్రముఖులను కలిసిన తెల్లం వెంకట్రావు



భద్రాచలం, ఆగస్టు 22, ( మనం న్యూస్) : రానున్న ఎన్నికల్లో భద్రాచలం అసెంబ్లీ అభ్యర్థిగా బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్య మంత్రి కేసీఆర్ తనను ప్రకటించారని, భద్రాచలం అభివృద్ధి చెందాలంటే తన గెలుపు తప్పనిసరిఅని, అందుకనే పట్టణ ప్రముఖులం దరూ తన గెలుపు కోసం సహకరించాలని తెల్లం వెంకట్రావ్ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రముఖ డాక్టర్లను, వ్యాపార వర్గాలు, సామాజిక నేతలను మంగళవారం ఆయన కలిసి విజ్ఞప్తి చేశారు. భద్రాచలం అభివృద్ధి వెనక పోవడానికి కారణం స్థానిక ఎమ్మెల్యే ప్రతిపక్షం వ్యక్తి కావడం వలన అభివృద్ధి కోసం ఎలాంటి కృషి చేయటం లేదని, అదే స్థానిక అధికార పార్టీ ఎమ్మెల్యే అయితే వేగంగా భద్రాచలం పట్టణం అభివృద్ధి చెందుతుందని ప్రతి ఒక్కరికి వివరించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ భద్రాచలం అసెంబ్లీ టిక్కెట్టు కేటాయించిన మరొసటి రోజే తెల్లం వెంకట్రావు ప్రచారం మొదలుపెట్టారు. కాంగ్రెస్, సిపిఎం పార్టీల అభ్యర్థులు జాబితా ప్రకటించేందుకు కొంత సమయం పట్టే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వారి కంటే ముందుగానే ప్రచారం చేసి గెలుపొందాలని తెల్లం వెంకట్రావు భావిస్తున్నట్లు తెలుస్తోంది.



# మైనార్టీల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

- రాష్ట్ర మైనారిటీ కమీషన్ ఛైర్మన్ డాక్టరు ఇక్బాల్ అహ్మద్ ఖాన్






కర్నూలు, ఆగస్టు, 22 మనం బ్యూరో : మైనారిటీల అభ్యు న్నతికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించడంతోపాటు వారి సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని రాష్ట్ర మైనారిటీ కమీషన్ ఛైర్మన్ డాక్టరు ఇక్బాల్ అహ్మద్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మైనారిటీలైన ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, జైనులు, పారసీల సమస్యల వినతుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనారిటిస్ కమీషన్ డాక్టరు కె.ఇక్బాల్ అహమ్మద్ ఖాన్ అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర మైనారిటీ కమీషన్ ఛైర్మన్‌డాక్టరు ఇక్బాల్ అహ్మద్‌ఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీలకు సంబంధించిన సమస్యలను స్వీకరించి వాటిని సంబంధిత శాఖ అధికారులకు పంపించి, అర్జీదారునికి న్యాయం చేసేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం మంగళగిరిలో మైనారిటీ కమీషన్ కార్యాలయం ఏర్పాటు చేశామన్నారు. మైనారిటీస్ జనరల్ బాడీ సమావేశంలో ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలో మైనారిటీలు ఎక్కువ శాతం ఉన్నారని, వారి నుంచి అర్జీలను స్వీకరించేందుకు తీర్మానించుకుని జిల్లాకు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ డా.జి.సజన, ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారు డి.హబిబుల్లా, కర్నూలు శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్, మైనారిటీ సంక్షేమ అధికారులు ఎంతో సహాయ సహకారాలు అందించారన్నారు. ఈ రోజు కమీషన్ సుమారు 37 గ్రీవెన్స్‌లు స్వీకరించిందని, వాటిని సంబంధిత అధికారులకు పంపించి వారి నుంచి రిపోర్ట్స్ తెప్పించుకొని వారికి న్యాయం చేసే విధంగా కషి చేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మైనారిటీల శ్రేయస్సు కోసం ఎంతగానో కషి చేస్తుందని, వారి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలులో ఉన్నాయని, వాటి పట్ల మైనార్టీలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని వారికి పథకాల లబ్ధి చేకూరే విధంగా ప్రయత్నం చెయ్యాలని జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధులను మైనారిటీ కమీషన్ ఛైర్మన్ కోరారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సజన మాట్లాడుతూ చైర్మన్ సిబ్బందితో సహా జిల్లాలో పర్యటించి మైనార్టీల సమస్యలు తెలుసుకోవడానికి రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ముస్లిం, మైనారిటీల ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. వక్ఫ్ బోర్డు ఆస్తులు, చర్చి ఆస్తులు గానీ, దేవాదాయ భూములు కానీ ఏ మతానికి చెందిన ఆస్తులు కూడా అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.. నంద్యాల ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మాట్లాడుతూ మైనారిటీ కమిషన్ చైర్మన్ ప్రజల మధ్యకు వచ్చి మైనారిటీల సమస్యలు తెలుసుకోవడానికి రావడం చాలా శుభ పరిణామం అన్నారు. . రైతు నగరంలో 70 ఎకరాల వక్ఫ్ ఆస్తుల ఆక్రమణలు జరగటం రాత్రికి రాత్రి కట్టడాలు నిర్మించుకోవడం చేశారని, తర్వాత వాటిని అధికారుల సహాయంతో కూల్చడం జరిగిందని 40 ఎకరాల స్థలానికి కంచె ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. నంద్యాలలో మూడు మసీదులు, కౌలూరులో ఒక మసీదు కు ఉన్న భూములను ఇప్పటికీ ఆక్రమిస్తున్నారని, వాటిని రక్షించుకోవడానికి కంచె ఏర్పాటు చేపట్టడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కర్నూలు శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్ మాట్లాడుతూ మైనారిటీలకు సంబంధించి ఎక్కువ శాతం జనాభా ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాలో ఉన్నారని, మైనారిటీల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం నిమిత్తం మైనార్టీ కమీషన్ ఏర్పాటు చేసిన మొట్ట మొదటి సమావేశం నిర్వహించి వెనుకబడిన తరగతుల వారికి జరిగే అన్యాయాలను అర్జీల రూపంలో స్వీకరించి వాటి పరిష్కారం చేయడం చాలా సంతోషమని అందుకు ముందుగా జిల్లా కలెక్టర్, మైనారిటీ కమీషన్ ఛైర్మన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో మైనారిటీలకు సంబంధించి ఎక్కువ శాతం ముస్లింలు ఉన్నారని, జిల్లా కలెక్టర్‌గా మీరు బాధ్యతలు చేపట్టిన తరువాత స్పందన కార్యక్రమం నందు స్వీకరించే అర్జీలను నాణ్యతతో త్వరితగతిన పరిష్కరిస్తున్నారన్నారు. అయితే ముఖ్యంగా కర్నూలు మండలం, కల్లూరు మండలంలో చాలా వరకు వాక్ఫ్ బోర్డు ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నాయని, అందుకు రెవెన్యూ, వక్ఫ్ అధికారులు కలిసి పనిచేయాల్సి ఉందని, అదే విధంగా సచివాలయ ప్లానింగ్ సెక్రెటరీ, విఆర్‌ఓను ఉపయోగించుకొని పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కర్నూలు మండలం, కల్లూరు మండల పరిధిలో వక్ఫ్ బోర్డుకు సంబంధించి ఖరీదైన భూములు ఉన్నాయని, వాటిని కొంత మంది ఇతరుల పేర్ల మీద రిజిస్టర్ చేయడం జరుగుతోందని, ఈ అంశంపై చర్యలు తీసుకోవాలని కోరారు. వక్ఫ్, రెవెన్యూ, సచివాలయం, మున్సిపాలిటీ/గ్రామ పంచాయతీలకు ఇచ్చే అనుమతులు, విక్రయ అనుమతులతో పాటు వక్ఫ్ భూములను రక్షణ చేసేందుకు గాను సమీక్ష సమావేశం నిర్వహించి రెవెన్యూ అధికారుల ద్వారా పొసెషన్ ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. అదే విధంగా మైనార్టీ కమీషన్ కూడా వివిధ జిల్లాలు పర్యటించి బాధితుల సమస్యలు తెలుసుకొని పరిష్కరించడం చాలా సంతోషమని వారిని జిల్లాకు ఆహ్వానించారు. మైనారిటీ కమిషన్ మెంబర్ హిదయతుల్లా మాట్లాడుతూ మొట్ట మొదటిసారి కమిషన్ కర్నూలు జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా మైనారిటీల సమస్యలు మరియు సంబంధిత సంస్థల సమస్యలు తీర్చడమే ధ్యేయంగా వై.యస్.జగన్ ప్రభుత్వం పని చేస్తున్నదని తెలిపారు. ముస్లింలు ,క్రిస్టియన్లు , సిక్కులు, జైనులు , పారసీలు, మొదలగు మతాల వారి కొరకు మైనారిటీ కమిషన్ పనిచేస్తుందని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యలు ప్రభుత్వమే వచ్చి సమస్యలు విని పరిష్కరించాలన్న ఉద్దేశంతో కర్నూలుకు రావడం జరిగిందని అన్నారు. ఇప్పటివరకు 37 విజ్ఞప్తులు స్వీకరించడం జరిగిందని వీటన్నిటికీ న్యాయం చేయడమే మా ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ సలహాదారు డి.హబిబుల్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో పని చేయడం జరుగుతుందన్నారు. మైనార్టీ వర్గాల సమస్యల పరిష్కారం నిమిత్తం కమీషన్ రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. మైనారిటీ వర్గాల ఏవైతే సమస్యలతో బాధపడుతున్నారో వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. మైనార్టీ కమీషన్ సభ్యులు కూడా నంద్యాల జిల్లాలో పర్యటించి సదరు జిల్లాలో ఉన్న సమస్యలను కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమీషన్‌కు సూచించారు.

### మైనారిటీ కమీషన్ స్వీకరించిన కొన్ని వినతులు....

అమ్మఒడి నిధులు అర్హులైన వారికి అందజేయడంతో పాటు ప్రధాన మంత్రి ప్రవేశ పెట్టిన 15 సూత్రాల పథకానికి సంబంధించి సమావేశం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని విశ్రాంత తహశీల్దార్ రోషన్ అలీ మైనారిటీ కమీషన్ ఛైర్మన్‌కు దరఖాస్తు సమర్పించారు. జొహరాపురం జర్నలిస్ట్ కాలనీలో సీనియర్ ముస్లిం జర్నలిస్ట్ స్థలాన్ని కబ్జా చేశారని, సదరు భూమిని తమకు ఇప్పించి వారిపై చర్యలు తీసుకోవాలని మైనారిటీ జర్నలిస్ట్ నాయకులు అబ్దుల్ సత్తార్, విజయ్, రాజు మైనారిటీ కమీషన్ ఛైర్మన్‌కు దరఖాస్తు సమర్పించారు. క్రిస్టియన్ మైనారిటీలకు సంబంధించి బీసీ-సీ జాబితాలో ఉన్నామని, వీరికి ఒక శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ తగిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా క్రిస్టియన్ భవనం ఏర్పాటు చేసేలా చూడాలని మైనారిటీ కమీషన్ ఛైర్మన్‌కు దరఖాస్తు సమర్పించారు. సమావేశంలో మైనారిటీ సంక్షేమ అధికారి సభిహా పర్వీన్, కర్నూలు రూరల్ తహశీల్దార్ శివరాముడు, కల్లూరు తహశీల్దార్ రమేష్ బాబు, సంబంధిత అధికారులు, మైనారిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఏపీఎస్ఆర్టీసీ లోకల్ టెండర్ల ప్రకటన



జుపాడుబంగ్లా ఆగస్టు 22 (మనం న్యూస్) : నందికొట్కూర్ డిపో పరిధిలోని ఈ కింద తెలిపిన సి క్లాస్ బస్ స్టేషన్‌లో గల షాపుల యందు దిగువ తెలిపిన వ్యాపారంల ను నడుపుటకై వ్యాపారస్తులు సంస్థల నుండి సీల్డ్ టెండర్ ఆహ్వానించబడుతున్నది డిపో బస్ స్టేషన్ సైజు లొకేషన్ వ్యాపారం టెండర్ ధరావత్ నంబరు నందికొట్కూరు డిపో జుపాడుబంగ్లా పక్క షాప్ నంబర్ 01 జుపాడుబంగ్లా బస్ స్టేషన్ సోడా కూల్ డ్రింక్స్ 2000 లు 245 నెంబర్ షాప్ 02 నందు టిఫిన్ సెంటర్ 2000 లు 2 60 నందికొట్కూరు గడివేముల పక్క షాప్ నంబర్ జీరో వన్ 0 1 గడివేముల బస్ స్టేషన్ టిఫిన్ సెంటర్ 2000 లులు 2 33 పైన తెలిపిన షాపులు స్టాల్స్ కేటాయింపు ఇతర నియమ నిబంధనలు గల టెండర్ ఫారంలను వాటి లేఅవుట్ కాపీలను నందికొట్కూరు డిపో మేనేజర్ కార్యాలయం నుండి టెండర్ ఫారం ఓ క్కింటికి రూ 295 250 18% జిఎస్టి తో కలిపి పైకము ను చెల్లించి పొందగలరు ప్రతి షాపుకు విడివిడిగా టెండర్ ఫారంలను వేయాలి టెండర్లో ప్రకటించబడిన వ్యాపారము మాత్రమే ప్రతిపాదించాలి షాపుల యొక్క కాలపరిమితి 5దు సంవత్సరములు మిగిలిన ఇతర వివరములు టెండర్ ఫారం నందు లభించును టెండర్ పా రముల నమ్మకం తేదీ 18 8 20 23 నుండి 23 08 20 23 వరకు డిపో మేనేజర్ నందికొట్కూరు కార్యాలయం డిపిటిఓ నంద్యాల కార్యాలయంలో కార్యాలయం పనివేలలో అమ్మబడును జూపాడు బంగ్లా బస్ స్టేషన్ నందు 24 0 8 20 23 నాడు పెట్టబడు టెండర్ బాక్స్ లలో మధ్యాహ్నం 1:00 లోపు వేయవలెను అని డిపో మేనేజర్ జె నాగేశ్వరావు తెలిపారు.

## నకిలీలకు సష్టికర్తలెవరు?

- ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ...వైసిపి నాయకులపై ఆబండాలేనా?
- ప్రజలను తప్పుదోవ పట్టించడమే ధ్యేయం

మహానంది, ఆగస్టు 22. (మనం న్యూస్): శ్రీశైలనియోజక వర్గం మహానంది మండలంలోని బుక్కాపురం పంచాయతీలో ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలకు నకిలీ పట్టాలు ఇచ్చి వైసిపి నాయకులు సొమ్ము చేసుకుంటున్నారని స్పందనలో కొందరు గ్రామస్తులు పిర్యాదు చేశారు. అయితే నకిలీల సష్టికర్తలు ఎవరన్నది అధికారులు నిగ్గ తేల్చే పనిలో ఉన్నారు. గ్రామానికి సమీపంలో గతంలో ఇళ్ళు లేని నిరుపేదలకు ఇళ్లస్థలాలు ప్రభుత్వం పంపిణీ చేసింది. కొన్ని అనివార్య కారణాల వల్ల లబ్దిదారులకు పట్టాలను అప్పట్లో అందించలేక పోయారు. గత తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్న పేదలకు ఇళ్ళ పట్టాలను అందజేశారు. అయితే కొందరి వద్ద డబ్బులు తీసుకుని నకిలీ పట్టాలు అందజేశారని వైసిపి నాయకులపై కొందరు తాహాశీల్దార్‌కు పిర్యాదు చేశారు. ఎక్కడైనా మోసపోయిన లబ్ధిదారులు ఫిర్యాదు చేయడం జరుగుతుంది. కానీ ఇక్కడ బాధితులకు బదులుగా నాయకులు పిర్యాదు చేయడమేమిటో అర్థం కావడం లేదు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వైసిపి నాయకులపై ఆబండాలు వేయడమే పనిగా పెట్టుకున్నట్లు తెలుస్తుంది. ఎవరికైనా అన్యాయం జరిగితే వారిని తీసుకెళ్లి న్యాయం చేయడానికి నాయకులు కషిచేస్తారు. ఇదేంటో బాధితులకు తెలియకుండానే అత్యుత్సాహముతో పిర్యాదు చేయడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. ఇంతకు నకిలీ ఇంటి పట్టాలను ఎవర సష్టించారు. వైసిపి నాయకులా? పిర్యాదు చేసిన వారేనా? అధికారుల విచారణలో తెలియాల్సి ఉంది.

## సచివాలయాలకు సిబ్బంది కొరత

- పట్టించుకోని ఉన్నతాధికారులు




హోళగుంద,ఆగస్ట్ 22, మనం న్యూస్:ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న''గ్రామ స్వరాజ్యం ''స్థాపనలో భాగంగా ప్రతి గ్రామంలో సచివాలయాలు ఏర్పాటు చేశారు. ఈ సచివాలయాల్లో సేవలు అందించడానికి ఒక్కో సచివాలయానికి 11 మంది ఉద్యోగులను వివిధ శాఖల పరంగా కేటాయించారు.ఇందులో భాగంగా మారుమూల మండలమైన ళగుంద మండల కేంద్రంలో నాలుగు సచివాలయాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆయా శాఖల్లో 4 సచివాలయాలకు 44 మంది సిబ్బంది ఉండాలి. అయితే ఇటీవల సచివాలయం ఉద్యోగులకు బదిలీలు నిర్వహించడంతో ఉద్యోగులు బదిలీపై వెళ్ళారు. వివిధ శాఖలకు అధికారులు లేకపోవడంతో విద్యార్థులు, ప్రజలు, రైతులు తమ సమస్యలు పరిష్కారం కాకుండానే వెనుదిరిగి వెళ్ళిపోతున్నారు. ప్రస్తుతం వైయస్సార్ చేయూత, విద్యా దీవెన పథకం వెరిఫికేషన్ జరుగుతుండడంతో విద్యార్థులు మరియు మహిళలు కుల ధ్రువీకరణ పత్రం మరియు ఆదాయ దవీకరణ పత్రం కొరకు పెద్ద సంఖ్యలో సచివాలయాలకు వస్తున్నారు. అదేవిధంగా వాలంటీర్లు కూడా పెద్ద సంఖ్యలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కొరకు అర్జీ పెట్టుకుంటున్నారు. అయితే నాలుగు సచివాలయాలకు ఒకరే డిజిటల్ అసిస్టెంట్ ఉండడంతో ప్రజలకు సేవలు అందించడం ప్రశ్నార్థకంగా మారింది. ఆయా సచివాలయాలకు ఇంచార్జ్ డిజిటల్ అసిస్టెంట్లను నియమించిన పరిస్థితి అలానే ఉంది. వేరే శాఖకు సంబంధించిన అదనపు బాధ్యతలు అప్పగించడంతో ఉద్యోగులు సతమతమవుతున్నారు. ప్రస్తుతం మండలంలో భూరీసర్వే జరుగుతుండడంతో తహసిల్దార్ కార్యాలయంలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. కనీసం ఒక్క విఆర్‌ఓ కూడా కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని ప్రజల నుండి తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి సచివాలయాలకు సిబ్బంది కొరత తీర్చాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందిస్తారో లేదో, ప్రజల ఇబ్బందిని దష్టిలో ఉంచుకొని ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి మరి.

## మండల విద్యాశాఖ అధికారికి ఘనమైన వీడ్కోలు



గోనెగండ్ల, ఆగస్టు 22 (మనం న్యూస్): గోనెగండ్ల మండలంలో గత పది సంవత్సరాలుగా మండల విద్యాశాఖ అధికారిగా పనిచేసి ఇటీవల బదిలీపై వెళ్లినటువంటి కె.వినోద్ కుమార్‌కి మండల ఉపాధ్యాయులందరి ఆధ్వర్యంలో ఘనంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం స్థానిక మండల కేంద్రంలోని ఎంపీడీఓ ఆఫీస్ నందు మండల సన్మాన కమిటీ ఆధ్వర్యంలో సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మండల ఎంపీడీఓ నాగేష్ మరియు మండల విద్యాశాఖ అధికారులు రామాంజనేయులు, నీలకంఠలు ముఖ్య అతిధులుగా హాజరై వారు మాట్లాడుతూ వినోద్ కుమార్ మండలంలో అనేక అటుపోట్లు ఎదుర్కొని పాఠశాలల అభివద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి ఎంతగానో కషి చేశారని కొనియాడారు.తదనంతరం మండల ఉపాధ్యాయు లందరి సహకారంతో తెచ్చిన బంగారు ఉంగరం, శాలువ, దండలతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకు న్నారు. అలాగే నూతన ఎంఈఓ లకు స్వాగతం సుమాంజులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బతకన్న, రహంతుల్లా, చంద్రపాల్, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు,మన్సూర్, యల్లప్ప, నాగే శ్వరావు, రాముడు,నాగరాజు,శ్రీనివాసులు.మొదలగువారు.పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం - రైతన్నల పాలిట శాపంలి

- హోళగుంద విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయాన్ని ముట్టడించిన రైతన్నలు




హోళగుంద, ఆగస్ట్ 22, మనం న్యూస్: వర్షాలు లేక పంటలు ఎండిపోతుంటే, బోరు బావుల ద్వారా నేలను తడపవచ్చని వ్యవసాయం చేస్తున్న రైతులకు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం శాపంగా మారుతుంది. మండలంలో విద్యుత్ అధికారులు బోరు బావులకు విద్యుత్ సరఫరా అంతరాయం కలిగిస్తున్నారు ఇలా అయితే రైతన్నలకు ఆత్మహత్య శరణం అంటూ రైత న్నలు ళగుంద విద్యుత్ సబ్ స్టేషన్ ను ముట్టడించారు. ఈ సందర్భంగా రైతు సంఘం మండల అధ్యక్షుడు సింధువాలం కష్ణ, ఉపాధ్యక్షుడు కాకి సీతప్ప మాట్లాడుతూ మండలంలో వారంలో మూడు రోజులు తీవ్రమైన కరెంటు కోతలతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అయినా విద్యుత్ అధికారులు స్పందించడం లేదని అన్నారు. ఈ సంవత్సరం ఆశించినంతగా వర్షాలు లేకపోవడంతో పంటలు ఎండిపోతు న్నాయి. బోరు బావులతో నేలను తడుపుదామను కుంటే విద్యుత్ కోతలతో రైతన్నలు సతమతమవుతున్నారని అన్నారు. పట్టణంలో కూడా విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా రాత్రివేళ కరెం టు కోతలు విధించడంతో చిన్నపిల్లలు దోమల కాటుకు గురై, వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అ యితే విద్యుత్ చార్జీలు తీవ్రంగా పెంచారని, పెంచిన చార్జీలకు అన్నం గుణంగా విద్యుత్ సరఫరా చేయాలని లేకపోతే ప్రజా ఉద్యమం చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మరియు పట్టణ ప్రజలు భారి సంఖ్యలో పాల్గొన్నారు.

# జగనన్నతోనే సుపరిపాలన

- ఎమ్మెల్యే శిల్పా



మహానంది, ఆగస్టు 22, మనంన్యూస్. రాష్ట్రంలో ప్రజలకు జగనన్నతోనే సుపరిపాలన అందుతుందని శ్రీశైలనియోజక వర్గపు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. మంగళవారం తిమ్మాపురం గ్రామంలో గడప గడపలో కార్యక్రంలో పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే కు స్థానిక వైసిపి నాయకులు భూపాల్ రెడ్డి, వీరారెడ్డిలు గజమాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ జగనన్న పాలనపై ప్రజలకు నమ్మకం ఉందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. తిమ్మాపురంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని, సిసి రోడ్డును ఎమ్మెల్యే శిల్పా చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే శిల్పా ప్రతి గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి నాలుగేళ్ల పాలనలో అందించిన సంక్షేమ బుక్ లను అందించి ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరించడం జరిగింది. గ్రామంలో స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుని, సంబంధిత అధికారులకు పరిష్కరించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ సంక్షేమ పథకాలు లబ్ధి పొందిన లబ్ధిదారులు జగనన్న పై పూర్తి విశ్వాసంగా ఉన్నారని,సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ముఖ్య మంత్రి జగనన్న కు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలన్నారు. కుల, మత, వర్గ, వివక్ష తేడా లేకుండా సంక్షేమ పథకాలను అందిస్తున్న జగనన్నను, ఎమ్మెల్యే ను ఆశీర్వదించాలని కోరారు. ప్రతి నెలా ఒకటవ తేదీన పింఛన్లు పొందుతున్న వద్ధుల ఆశీస్సుల్లతో, అమ్మ ఒడి కతజ్ఞతతో పిల్లలను బడికి పంపుతున్న తల్లుల చిరునవ్వులు ఇలాగే కొనసాగాలంటే వైసీపీ ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు. పేదవాని సొంతింటి కలను బాధ్యతగా తీసుకొని నెరవేరుస్తున్న ఘనత జగనన్న దే అన్నారు. నవరత్నాల హామీలను 100 శాతం నెరవేర్చిన సీఎం జగనన్న ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే శిల్పా కోరారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, మహానంది తాహాసిల్దార్ జనార్ధన్ శెట్టి, మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని, జడ్పిటిసి కెవిఆర్ మహేశ్వర రెడ్డి,ఎంపీడీవో శివ నాగజ్యోతి, మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి, ఎస్ఐ నాగేంద్రప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసులు, భూరీ సర్వే డిప్యూటీ తహాసిల్దార్ కామేశ్వర్ రెడ్డి, మహానంది దేవస్థానం చైర్మన్ కొమ్మా మహేశ్వర్ రెడ్డి, శరబారెడ్డి,సర్పంచ్ శ్రీలక్ష్మి, ఎంపీటీసీ స్వరూప, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పర్వం సర్వసభ్య సమావేశం




ఆదోని, ఆగస్టు 22. మనం న్యూస్: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకే ప్రతి మూడు మాసాలకు సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగానే మంగళవారం మండల పరిషత్ సమావేశ హాల్లో ఎంపీపీ బడాయి దానమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఎంపీడీవో గీతావని, ఎమ్మార్వో వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో వివిధ శాఖ అధికారులు చేసిన అభివద్ధి నెలకొన్న సమస్యలు పరిష్కరించే దిశలో కషి చేస్తామని అధికారులు మాట్లాడారు. పెద్ద హరివరం గ్రామ సర్పంచ్ రాముడు మాట్లాడుతూ పెద్ద హరివాణం గ్రామంలో పీహెచ్సీ హాస్పటల్ ఉంది ఎంతమంది గర్భిణీలకు కాన్పులు చేస్తారని, ఎంతమంది రోగులకు మెరుగైన వైద్యం అందిసున్నారని పిహెచ్సి వైద్యులు నిలదీశారు. 30 పడకల ఆసుపత్రి ఉంది గాని సిబ్బంది విధులకు సక్రమంగా హాజరు కావడం లేదన్నారు. సమావేశం దొడ్డనకేరి గ్రామ సర్పంచ్ పార్వతమ్మ మాట్లాడుతూ నిమ్మలపల్లి స్కీం ద్వారా వచ్చే త్రాగునీరు అపరిశుభ్రంగా ఉంటాయని, చేసిన వర్కులకు బిల్లులు మంజూరు కాకపోతే ఎన్ని రోజులని సొంత నిధులు వెచ్చిస్తామని చెప్పుకొచ్చారు. బైచిగిరి గ్రామ సర్పంచ్ మహాదేవ మాట్లాడుతూ ఎస్డబ్ల్యూపిసి గత నాలుగు సంవత్సరాల క్రితం ప్రారంభించడం జరిగిందని, మధ్యంతరంగానే నిలిచిపోయింది మేము పూర్తి చేస్తాం ఎస్టిమేషన్ వేయి ఇవ్వాలని కోరారు. బాసరకోడు గ్రామ సర్పంచ్ రామకోటిరెడ్డి మాట్లాడుతూ నెమలికల్లు స్కీం ద్వారా వచ్చే త్రాగునీరు తమ గ్రామానికి అందడం లేదని, చివరి అంచుల్లో బాసర కోడు గ్రామం ఉన్నందున త్రాగునీరు రావడం లేదన్నారు. సర్పంచులు కోరిన సమస్యలన్నిటిని పరిష్కరించేందుకు ఆయా శాఖ అధికారులు కషి చేయాలని ఎంపీడీవో గీత వాణి ఆదేశించారు. ఈ సమావేశంలో మండల కో ఆప్షన్ నెంబర్ వాదిరాజ్, నాగమల్లయ్య, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో చంద్రశేఖర్, హార్టికల్చర్ అధికారి హరేంద్ర, ఇంచార్జ్ యువర్ డి నాగరాజు, వేణుగోపాల్ రెడ్డి, ఓం ప్రకాష్, మళ్లీ, సర్పంచులు రాజశేఖర్ గౌడ్, ప్రహల్లాద తదితరులు పాల్గొన్నారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు



ప్యాపిలి, ఆగస్టు 22, మనం న్యూస్ : ప్యాపిలి పట్టణంలోని బీసీ కాలనీలో గత 15 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న గంగప్ప (70) మంగళవారం మతి చెందాడు. ఇతనికి బంధువులు ఎవరూ లేక పోవడంతో పటణానికి చెందిన టీడీపీ పట్టణ అధ్యక్షుడు చిన్న సుంకయ్య, స్థానిక యువకులు సంజీవ, మోహన్, చరణ్, సంపత్, ఖాజా, ప్రసాద్, నారాయణ, రాము, ప్రభాకర్ రెడ్డి తదితరులలు అంత్యక్రియలు నిర్వహించారు. గురుదత్త సేవా సమితి ఆధ్వర్యంలో డోన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాజా నారాయణ మూర్తి వైకుంఠ రథాన్ని ఏర్పాటు చేశారు.

# అర్హులైన ప్రతి నిరుపేదకు ఇళ్ల పట్టా అందిస్తాం

- భవన నిర్మాణ కార్మికులకు ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి



నంద్యాల ఆగస్టు 22 మనం న్యూస్: భవన నిర్మాణ కార్మికుల సొంతింటి కలను నెరవేర్చడం ఎంతో సంతృప్తినిచ్చిందని, పేదలకల సాకారమైందని ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల స్థానిక కార్యాలయంలో ఎమ్మెల్యే వైయస్సార్ నగర్ లో కేటాయించిన స్థలాల్లో భవన నిర్మాణ కార్మికులకు 13 కుటుంబాలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేదలకు ఇళ్లపట్టాలను అందజేసేందుకు తాము సంకల్పిస్తే టీడీపీ నాయకులు కేసులు వేసి వారి కలను సహకారం కాకుండా అడ్డుకున్నారని అన్నారు. అయితే సంకల్పం మంచిది అయితే న్యాయం గెలుస్తుందని విజయం సాధిస్తుందని తెలిపారు. 5500 ఇళ్ల స్థలాలను పేదలకు అందించేందుకు లేఅవుట్లను సిద్ధం చేస్తే వాటిపై ప్రతిపక్ష నాయకులు కోర్టులకు వెళ్లారన్నారు. అయితే తాము కోర్టులలో కేసులు గెలిచి 3006 మందికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేశామన్నారు. మంచి మనసుతో ఏ పని చేసినా న్యాయం, ధర్మం మంచి వైపు నిలబడుతుంది అన్నారు. గతంలో భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు 300 ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం జరిగిందని, ఇందులో 40 కుటుంబాలకు ఇవ్వవలసిన ఇళ్ల స్థలాలపై కోర్టులకు వెళ్లడంతో పెండింగ్లో ఉండడం జరిగిందన్నారు. నేడు ఆ సమస్యలన్నిటినీ అధిగమించి వాటిని పరిష్కరించి ఇటీవల 15 మందికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేశామని, నేడు 13 మందికి ఇళ్ల పట్టాలను అందజేశామన్నారు. త్వరలో మరో 12 మందికి ఇళ్ల పట్టాలను అందజేయనున్నామన్నారు. ఇళ్ల పట్టాలను తీసుకున్న భవన నిర్మాణ కార్మికుల సొంతింటి కలలు నెరవేర్చేందుకు హౌసింగ్ ద్వారా లోన్లను మంజూరు చేసి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంశావళి, మాజీ కౌన్సిలర్లు అనీల్ అమత రాజ్, జాకీర్ హుస్సేన్, వైసిపి నాయకులు దేవ నగర్ భాష, సాయిరాం రెడ్డి, కారు రవికుమార్ మరియు భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# సాగునీరు విడుదలపై ద్వంద ప్రకటనలు సరికాదు

- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి



మహానంది, ఆగస్టు 22, మనం న్యూస్: దేశానికి అన్నం పెట్టే రైతన్నలకు సాగునీరు అందించడంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు ద్వంద వైకిరి పనికిరాదని రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బైరెడ్డి రాజశేఖర రెడ్డి అన్నారు. మంగళవారం గాజులపల్లి గ్రామంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్బంగా బైరెడ్డి మాట్లాడుతూ జగన్ కు, చంద్రబాబు కు జన్మనిచ్చిన రాయలసీమ రుణం తీర్చుకునేందుకు ఇద్దరు నేతలు కష్ణా నదిపై తీగల వంతెన బదులు బ్యారేజీ కం బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరారు. అప్పర్ భద్ర, నవలి ప్రాజెక్టులు ఆపాలన్నారు. రాష్ట్ర విభజన చట్టంలో కేంద్రం రాయలసీమకు ఇచ్చిన ప్రత్యేక నిధులు రాబట్టేందుకు కషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షులు లక్ష్మణ్, బిసి సంక్షేమ సంగం అధ్యక్షులు శేషు, గోపవరం ఎంపిటిసి రాఘవేంద్ర, మాజీ సర్పంచ్ కపానందం, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలపై ఆరా



మంత్రాలయం,ఆగస్టు 22, మనం న్యూస్ : మంత్రాలయంలోని విద్యుత్ సబ్ స్టేషన్ను ఆరు గ్రామాల రైతులు మంగళవారం ముట్టడించారు. విషయం తెలుసుకున్న మంత్రాలయం వైఎస్ఆర్సిపి నేత వై. ప్రదీప్ రెడ్డి మంత్రాలయం విద్యుత్ సబ్ స్టేషన్ కు వచ్చి రైతులతో మాట్లాడారు. కరెంటు కోతల వల్ల మా పంటలు ఎండి పోతున్నాయని, విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు ఫోన్లు చేసిన స్పందించడం లేదని, రైతుల పట్ల విద్యుత్ అధికారులు ఏఈ, ఏడీ నిర్లక్ష్యంగా వ్యవకరిస్తున్నారని ప్రదీప్ రెడ్డి దగ్గర రైతులు మొరపెట్టుకున్నారు. స్పందించిన ప్రదీప్ రెడ్డి వెంటనే విద్యుత్ అధికారులతో మాట్లాడి రైతులకు కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. రైతులకు విద్యుత్ సమయాన్ని కొన్ని గ్రామాలకు పగటిపూట, మరికొన్ని గ్రామాలకు రాత్రి పూట విద్యుత్తును సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. దీనికి సమ్మతించిన రైతులు ప్రదీప్ రెడ్డికి కతజ్ఞతలు తెలిపారు. ఏవైనా సమస్యలుంటే మా దష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించేందుకు కషి చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు.



# పిల్లలకు భోజనం పెట్టడంలో ఎలాంటి ఇబ్బంది లేదు

- జిల్లాలో అన్ని స్కూల్స్, హాస్టళ్లను పరిశీలించాం
- అన్ని చోట్ల బియ్యం స్టాక్ ఉంది
- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కోసిగి, ఆగస్ట్ 22, మనం న్యూస్: పిల్లలకు భోజనం పెట్టడంలో ఎలాంటి ఇబ్బంది లేదని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ కోసిగి ఏపీ మోడల్ స్కూల్ మరియు బాలికల





హాస్టల్ను తనిఖీ చేశారు. విద్యార్థినులతో మాట్లాడారు.. టిఫిన్, భోజనం, స్నాక్స్ సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. బియ్యం స్టాక్ ను పరిశీలించారు.అనంతరం కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ పత్రికల్లో బియ్యం లేవని వ్యతిరేక వార్తలు వచ్చిన కారణంగా కోసిగి ఏపీ మోడల్ స్కూలే కాకుండా జిల్లాలో ఉన్న అన్ని స్కూల్స్లో మధ్యాహ్న భోజనం, వెల్ఫేర్ హాస్టల్స్లో బియ్యం స్టాక్ ను చెక్ చేశామని తెలిపారు. అన్ని చోట్ల స్టాక్ ఉందని కలెక్టర్ తెలిపారు.అదే క్రమంలో కోసిగిలో ఉండే మోడల్ స్కూల్, బాలికల హాస్టల్లో కూడా ఫిజికల్గా బియ్యం స్టాక్ను తాను చెక్ చేశానన్నారు.ఇక్కడ కూడా వారానికి సరిపడా బియ్యం స్టాక్ ఉందని కలెక్టర్ తెలిపారు. ఎవరూ లేకుండా పిల్లలతో కూడా విడిగా మాట్లాడానన్నారు. టిఫిన్, స్నాక్స్, లంచ్, డిన్న



ర్ అంశంలో ఏమైనా ఇబ్బంది పడ్డారా అని అడిగానని, ఇక్కడ ఉన్న 78 మంది పిల్లల్లో ఎవరూ కూడా భోజనం విషయంలో ఇబ్బంది పడలేదని తెలిపారని కలెక్టర్ పేర్కొన్నారు. ఫిజికల్గా బియ్యం స్టాక్ ఉందని, భోజనం విషయంలో పిల్లలకు ఎలాంటి ఇబ్బంది లేదని కలెక్టర్ తెలిపారు. బియ్యం స్టాక్లో ఎపుడైనా ఇబ్బందులు వస్తే వెంటనే తమ దష్టికి తీసుకురావాలని, పిల్లలకు భోజన పరంగాఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు.

# బస్సు జాత జయప్రదం కొరకు వాల్ పోస్టర్లు విడుదల

ఆదోని, ఆగస్టు 22, మనం న్యూస్: దేశంలో జరుగుతున్న అవినీతి పాలనను నిరసిస్తూ ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 8 వరకు విశాఖపట్నం నుంచి తిరుపతి వరకు సిపిఐ ఆధ్వర్యంలో బస్సు ప్రచార యాత్ర కార్యక్రమం కొనసాగుతుందని కార్యక్రమాన్ని దిగ్విజయంగా జయప్రదం చేయాలని మంగళవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయం ముందు సిపిఐ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్బాబు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సుడిగాలి పర్యటన చేస్తూ ప్రజా సమస్యలు తెలుసుకునే పరిష్కరించేందుకు ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొస్తామని తెలియజేశారు. సెప్టెంబర్ 8న తిరుపతి నగరంలో వేలాది మందితో ముగింపు బహిరంగ సభ నిర్వహిస్తామని పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ 44న్న కార్మిక చట్టాలను నాలుగు కోడులు మారుస్తూ కార్మిక హక్కులను హరించడంలో మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం రాజకీయ వ్యవస్థలో మతోన్మాదాన్ని చూపి దుష్ట సంప్రదాయాలను ప్రోత్సహిస్తున్నదని, రాష్ట్రాలలో ఎన్నికైన ప్రభుత్వాలను కూలగొట్టి గవర్నర్ల ద్వారా బిజెపి ప్రభుత్వాలను ప్రజాస్వామికంగా ఏర్పాటు చేస్తున్నదని చెప్పుకొచ్చారు. ప్రజలు ఏమి తినాలన్నా, ఏ బట్టలు కట్టుకోవాలి అన్న, ఏ మతాలను ఆరాధించాలో కూడా నిర్దేశిస్తూ ప్రజల స్వేచ్ఛను హరిస్తూ సిఏఏ,సిపిఆర్,కామన్ సివిల్ కోడ్ లాంటిది తీసుకొచ్చి జనాన్ని భయభ్రాంతులకు గురిచేస్తుందని ప్రభుత్వ తీరుపై ఘాటుగా మండిప




డ్డారు. చరిత్రలు తిరగరాస్తు పాత రాతియుగం నాటి అనాగరిక సమాజాన్ని తీసుకొచ్చేందుకు కుట్రలు చేస్తున్నదనే బిజెపి ప్రభుత్వం దుర్మార్గమైన పాలన నుండి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడు పై ఉందన్నారు. పేద ప్రజలకు అండగా రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర నిర్వహిస్తున్నామని సెప్టెంబరు 1,2 తేదీలలో కర్నూలు,కోడుమూరు,ఆలూరు, పత్తికొండ తాలూకాలలో జరిగే బస్సు యాత్ర ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఆలూరు పట్టణంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ మండల కార్యదర్శులు సుదర్శన్,కలుబావిరాజు, సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ,ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఓబి. నాగరాజు,పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వెంకన్న,వైటి భీమేష్, షేక్షావలి, హుస్సేన్, వలి, హర్షద్, ప్రకాష్, నాగరాజు, పుష్పరాజు, హనుమాన్ నగర్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి 25న జాతీయ సదస్సు : డివైఎఫ్ఐ

కర్నూలు ఆగస్టు 22, మనం న్యూస్ : రోజూ రోజుకు పెరుగుతున్న నిరుద్యోగం సమస్య పై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల తీరు పై నిరుద్యోగం – పరిష్కార మార్గాలు అనే అంశం పై ఈనెల 25 న విజయవాడ లో జాతీయ సదస్సు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో సదస్సు నిర్వహణ జరుగుతుందని ఈ సదస్సుకు ప్రతి ఒక్క నిరుద్యోగి పాల్గొని జయప్రదం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ పట్టణ పట్టణ కార్యదర్శి ఎస్. శివ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వెంకట చిరు నాయకులు చక్రి, మార్క్ స్టీవెన్, అఖిల్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యలు పరిష్కరించడంలో అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం రెండు విఫలం చెందాయి అన్నారు.ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ ఇప్పటి వరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చాడు అన్నారు.ప్రైవేటీకరణ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేటు గద్దలు అయిన అదానీ,అంబానీ లకు దొచిపెడుతున్నడు అన్నారు.ఆంధ్ర రాష్ట్రానికి దా ఇవ్వకుండా రాష్ట్ర ప్రజల నోట్లో మట్టి కొట్టాడు అన్నారు. విభజన హామీలలో ప్రధానం కడప ఉక్కును ఇస్తా అన్నాడు. అది అతిలేదు గటిలేదు అన్నారు.చావు కబురు చల్లగా చెప్పినట్టు పార్లమెంటులో సాధ్యం కాదన్నాడు.మన రాష్ట్రంలో పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి ఊరూరా తిరుగుతూ అధికారులకు వస్తే రాష్ట్రంలో ఉన్న ఖాళీ పోస్టులు భర్తీ చేస్తానన్నాడు కానీ ఇంతవరకు ఏ పోస్టులు భర్తీ చేయలేదన్నారు కేవలం వాలంటీర్ల పోస్టుతోనే సరిపెట్టి ఇవే ఉద్యోగాలని యువతను మభ్యపెడుతున్నాడు అన్నారు. ఇంతవరకు ఒక్క డీఎస్సీ కూడా లేదు గ్రూప్స్ నోటిఫికేషన్ లేదు,కొత్త జాబ్ క్యాలెండర్ లేదు అన్నారు. వదిలిన



ఎస్సై,కానిస్టేబుల్ పోస్టులకు ప్రిలిమ్స్ పాసైన వారికి ఇంత వరకు ఈవెంట్స్ నిర్వహించలేదు అన్నారు. రాష్ట్రం లోని యువత నిరుత్సాంతో ఉద్యోగాలు రావు అన్న భ్రమలోకి వచ్చేశారు అన్నారు.ఇప్పటికి రాష్ట్ర ప్రభుత్వం ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాలని కోరుతున్నాం అన్నారు. ఈ నిరుద్యోగ సమస్యల పై ఈనెల 25 న విజయవాడ మాకినేని బసవ పున్న విజ్ఞాన కేంద్రంలో జాతీయ సదస్సు నిర్వహించడం జరుగుతుంది. ఈ సదస్సుకు రాజ్యసభ సభ్యులు డివైఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులు రహీం, శాసనమండలి సభ్యులు ఐ.వెంకటేశ్వర్లు గారు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు అన్నారు ఈ సదస్సు జయప్రదానికై రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులు మేధావులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు ఈ సదస్సు జయప్రద జిల్లా నుంచి గుణ అధిక సంఖ్యలో తరలి వెళ్లడం జరుగుతుందన్నారు. కావున జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు జాతీయ సదస్సు జయప్రదానికై కలసి రావాలని పిలుపునిస్తున్నామన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సేవలను విస్తృతంగా తీసుకెళ్లండి

- వైద్యాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

నంద్యాల, ఆగస్టు 22, మనం న్యూస్: ప్రైవేట్ నెట్వర్క్ ఆస్పత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. డిఎంహెచ్ఓ డా. వెంకట రమణ, డిసిహెచ్ఎస్ కోఆర్డినేటర్ డా.జప్పుల్ల, జిజిహెచ్ సూపరింటెండెం ట్ వరప్రసాద్, ఆరోగ్యశ్రీ డిస్టిక్ కోఆర్డినేటర్ రూపేంద్ర నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ నిధులు కేవలం 18 శాతం మాత్రమే వస్తున్న నేపథ్యంలో ప్రైవేట్ నెట్వ ర్క్ ఆస్పత్రులకు దీటుగా వైద్యాధికారులు పనిచేసి కనీసం 50 శాతం ఆరోగ్యశ్రీ నిధులు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చే వ్యాధులన్నీ ఎన్రోల్ చేయాలన్నారు. రోగులకు ఆరోగ్యశ్రీ ఆర్థిక ప్రయోజనం కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఆ మేరకు లక్ష్యాలు సాధించేలా కషి చేయాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. పిహెచ్ పరిధిలో ప్రతి రోజు ప్రసవాల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రులకు ఎంతమంది వెళ్తున్నారు, ప్రైవేట్ ఆస్పత్రులకు ఎంతమంది వెళ్తున్నారనే అంశాలపై ఆరా తీసి రోజువారి నివేదికలు పంపించాలని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. ఏ కారణం చేత ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లాల్సి వచ్చిందనే అంశాలపై అన్వేషించి నివేదికలు ఇవ్వాలన్నారు. ఇందుకోసం ఏఎన్ఎం, ఆశ వర్కర్లను వివరాలు సేకరించేందుకు వినియోగించాలని డిఎంహెచ్ఓను కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాలకు ఇబ్బందులు ఎదురైతే సామాజిక ఆరోగ్య కేంద్రాలకు, ఏరియా హాస్పిటల్ లకు తరలించాలన్నారు. నాడు నేడు కింద ప్రభుత్వ ఆసుపత్రులను అభివద్ధి చేయడంతో పాటు ఆరోగ్య సిబ్బంది కొరత లేకుండా అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుందన్నారు. రోగులకు, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కు ఆరోగ్య మిత్రలు అనుసంధానకర్తలుగా వ్యవహరించి ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ అయిన ప్రతి పేషంటును ఆరోగ్యశ్రీ కిందికి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఆరోగ్య మిత్రలు, డిఎంహెచ్వో, జిహెచ్ సూపర్డెంట్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ సమన్వయం చేసుకొని ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సేవలను విస్తతంగా తీసుకువెళ్లేందుకు కషి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ప్రపంచ దోమల నివారణ దినోత్సవం

ప్యాపిలి, ఆగస్టు 22, మనం న్యూస్ : ప్యాపిలి వైద్యాధికారిని వాణిశ్రీ ఆధ్యర్యంలో ప్రపంచదోమల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం ఏఎన్ఎం, ఆశల సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారిని వాణిశ్రీ మాట్లాడుతూ రోనాల్డ్ రాస్ 1857–1932లో దోమల ద్వారా మలేరియా, బోధకాలు, చికెన్గున్య, మెదడు వాపు వ్యాధి, డెంగీ మొదలగు కీటక జానీత వ్యాదులు వస్తాయని కనుకోవడం జరిగింది. దోమల పెరుగుదల, నివారణ పై ఫ్రైడే డ్రైడే, వేక్టర్ కంట్రోల్ హైజిన్ ఆప్ ద్వారా వైద్య సిబ్బంది ప్రజల కు అవగాహన కల్పించి దోమల వద్దిని అరకట్టలని తెలిపారు, ర్యాలీలో ఆరోగ్య విద్యా భోదకుడు రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ ఎంతో కష్ట ఆవిస్కరణ చేసిన శ్యాస్త్రవేత్తలను స్మరించు కోవాలని,ప్రతి ఒక్కరూ బాగ సామూలై పరిసరాలలో నీరు నిలువకుండా, ఇంటిలోని నీటి తొట్టిలను వారానికి ఒకసారి శుభ్ర పరచు కోవడం, మూతలు ఉంచుకోవడం వలన మనలను మనము వ్యాదుల నుంచి రక్షించుకోవచ్చును అని ప్రజలకు అవగాహనా కల్పించడం జరిగింది. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్విజయకుమారి, సబ్ యూనిట్ అధికారి రాజశేఖర్ రెడ్డి, గంగాదేవి, ఎమ్మెల్ హెచ్ పిలు, ఏ ఎన్ ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.



# టిడిపితోనే సమస్యలకు పరిష్కారం : టి.జి భరత్



కర్నూలు ఆగస్టు 22, మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. నగరంలోని 9 వ వార్డులోని గౌలి వీధి, పింజరి వీధిలో ఆయన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టి ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిశారు. మహిళలు, వృద్ధులు, యువతతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి తనను గెలిపించాలని భరత్ ప్రజలను కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని.. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో పరిశ్రమలు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తారని అన్నారు. టిడిపి వస్తే ప్రజలకు అంతా మేలు జరుగుతుందన్నారు. ఇండస్ట్రియల్ జోన్ ఉన్న కర్నూల్లో పరిశ్రమలు రావాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. పరిశ్రమలు, ఫార్మా కంపెనీలు వస్తే ఇక్కడి ప్రాంత యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని భరోసా ఇచ్చారు. తమ ప్రభుత్వం వచ్చాక ఇక్కడ ఫార్మా కంపెనీలు తెచ్చేందుకు ఇప్పటి నుండే ఒక ప్రణాళిక తయారు చేస్తున్నామన్నారు. ప్రజలు అన్నీ ఆలోచించి సరైన నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. కర్నూలు ప్రజలకు మేలు చేసేందుకే తాను ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నట్లు భరత్ తెలిపారు. అనంతరం గౌరిగోపాల్ హాస్పిటల్లో ఉచితంగా చేయిస్తున్న వైద్య పరీక్షల కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ప్రజలు నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉందని. ఉద్యోగాలు కల్పించేందుకు కషి చేయాలని భరత్ను కోరారు. ఈ కార్యక్రమంలో టిటిడి నేతలు శేషగిరి శెట్టి, సముద్రాల శ్రీధర్, చేపల రమేష్, శ్రీనివాసులు, రమేష్ రావ్, ఫరత్, రాజేశ్వరమ్మ, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆహా క్యాంటీన్ ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్



నందికొట్కూరు టౌన్, ఆగస్టు 22, (మనం న్యూస్) : పట్టణంలోని జైకిసాన్ పార్కులో మెప్మా ఆధ్వర్యంలో మంగళవారం ఆహా క్యాంటిన్ను మున్సిపల్ కమిషనర్ పి. కిషోర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ కిషోర్ మాట్లాడుతూ ఈ క్యాంటిన్ నందు పొదుపు సంఘం మహిళలు శుచి శుభ్రతా తో తయారు చేసిన వంటకాలు ప్రజలకు ఎలాంటి అవసరార్థం ఇంటి వద్దనే తయారు చేసి ఆహా కాంటీన్ కియోస్క్ నందు సరసమైన ధరలకు అమ్మడం జరిగుతుందన్నారు. అర్బన్ మార్కెట్ నందు పొదుపు మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శన మరియు అమ్మకం కొరకు ఉంచామన్నారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ మేనేజర్ ఎం మంజునాథ్ గౌడ్ ,కౌన్సిలర్ అబ్దుల్ హమీద్ ఎల్ హెచ్ స్పెషలిస్ట్ జిలాని బాషా, మెప్మా సిబ్బంది మరియు టీ.ఎల్.ఎఫ్, ఎస్.ఎల్.ఎఫ్.ఓ.బి, ఆర్.పి,లు ఎస్.హెచ్.జి. మహిళలు పాల్గొన్నారు.

# నేడు 5 300 మెగావాట్ల సోలార్ విండ్ ప్రాజెక్టులకు సీఎం ప్రారంభోత్సవం

కర్నూలు, ఆగస్టు 22 మనం బ్యూరో: నంద్యాల జిల్లాలో బుధవారం వివిధ ప్రాంతాలలో సుమారు 5300 సో లార్ ప్రాజెక్టు విండ్ ప్రాజెక్టులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వర్చువల్గా ప్రారంభించారు .రాష్ట్ర ప్రభుత్వము నీడ్ క్యాప్ సంస్థ సంయుక్తంగా ఈ ప్రాజెక్టు నిర్వహిస్తున్నాయి. గ్రీన్ కో ఎనర్జీ కంపెనీ అవుకు మండలంలోని జూనుతుల, ఉప్పలపాడు, కొండమనాయన పల్లి గ్రామాల పరిధిలో 2300 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టును చేపడుతోంది .ఈ ప్రాజెక్టుకు పిక్కల పల్లి తండా సమీపంలో శిలాఫలకం వేయనున్నారు.అలాగే ఏ ఎమ్ గ్రీన్ ఎనర్జీస్ కంపెనీ పాణ్యం మండలం ఆలమూరు గ్రామం లో 700 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు, 300 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టు చేపడుతోంది.ఈ ప్రాజెక్టుకు కందికాయపల్లి సమీపంలో శిలాఫలకం వేయనున్నారు. ఎకోరెన్ ఎనర్జీ ఇండియా కంపెనీ బేతంచెర్ల డోర్ మండలాల్లో 1000 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు, 1000 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టును చేపడుతోంది.ఈ ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి బుధవారం వర్చువల్గా ప్రారంభోత్సవం చేస్తారు.

# మూడు అవార్డులు కొల్లగొట్టిన శుభ్‌మన్ గిల్..

## టీ20 బ్యాటర్‌గా సూర్యకుమార్







టీమిండియా ఓపెనర్ శుభ్మన్ గిల్ 25వ ఎడిషన్ సియట్ క్రికెట్ రేటింగ్స్‌లో పలు అవార్డులు కొల్లగొట్టాడు. నిలకడగా రాణిస్తున్న ఈ యంగ్స్టర్ 'సియట్ మెన్స్ ఇంటర్నేషనల్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్', 'సియట్ ఇంటర్నేషనల్ బ్యాటర్ ఆఫ్ ది ఇయర్', 'సియట్ వన్డే బ్యాటర్ ఆఫ్ ది ఇయర్'.. ఈ మూడు అవార్డులు గెలుచుకున్నాడు. ఈ అవార్డుల వేడుకలో మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్, భారత కెప్టెన్ రోహిత్ శర్మ కూడా పాల్గొన్నారు.

2022 –23 సీజన్లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన మహిళా, పురుష క్రికెటర్లను సియట్ సంస్థ ఈరోజు సత్కరించింది. ముంబైలో జరిగిన 25వ అవార్డుల వేడుకలో పలువురికి అవార్డులు ప్రదానం చేసింది. అందులో ఎవరెవరు ఉన్నారంటే..? సియట్ ఇంటర్నేషనల్ అచీవ్మెంట్ విన్నర్ అవార్డుకు ఇద్దరు భారత మాజీ ఆటగాళ్లు ఎంపికయ్యారు. మాజీ సెలెక్టర్ మదన్ లాల్‌తో పాటు కర్సన్ ఘవ్రీ కూడా ఈ అవార్డు సొంతం చేసుకున్నాడు.

'టెస్టు బౌలర్గా' ప్రభాత్ జయసూర్య, 'టీ20 బ్యాటర్'గా సూర్యకుమార్ యాదవ్ ఎంపికయ్యారు. 'ఉమెన్స్ ఇంటర్నేషనల్ క్రికెటర్'గా ఆల్రౌండర్ దీప్తి శర్మ సెలెక్ట్ అయింది. ఆస్ట్రేలియా లెగ్ స్పిన్నర్ ఆడం జంపాకు 'వన్డే బౌలర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు దక్కింది. 'ఇంటర్నేషనల్ బౌలర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును న్యూజిలాండ్ పేసర్ టిమ్ సౌథీ గెలుచుకున్నాడు.

'టెస్టు బ్యాటర్ ఆఫ్ ది ఇయర్'గా కివీస్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ నిలిచాడు. 'టీ20 బౌలర్'గా భువనేశ్వర్ అవార్డు అందుకున్నాడు. 'డొమెస్టిక్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్'గా జలజ్ సక్సేనా నిలిచింది. పొట్టి క్రికెట్లో 300 వికెట్లు తీసిన మొదటి భారత బౌలర్గా యజ్వేంద్ర చాహల్ ఎంపికయ్యాడు. 'బెస్ట్ కోచ్ అవార్డు'ను ఇంగ్లండ్ కోచ్ బ్రెండన్ మెక్కల్లం దక్కించుకున్నాడు.

# రెండో రౌండ్‌లో రఫ్ఫాడించిన లక్ష్య సేన్..

## 36 నిమిషాల్లోనే మ్యాచ్ ఖతం

ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్షిప్‌లో భారత స్టార్ షట్లర్ లక్ష్య సేన్ జోరు కొనసాగిస్తున్నాడు. పురుషుల సింగిల్స్ రెండో రౌండ్లో అతను దక్షిణ కొరియా ఆటగాడు జియాన్ హైయక్ జిన్‌పై గెలుపొందాడు. 36 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్లో 11వ సీడ్ లక్ష్య సేన్ రఫ్ఫాడించాడు. అద్భుతమైన స్మాష్లు, నెట్ వద్ద చురకుగా కదిలిన అతను 21–11, 21–12తో అవలీలగా విజయం సాధించాడు. దాంతో, నిరుడు ఆసియన్ టీమ్ చాంపియన్షిప్లో జియాన్ చేతిలో ఓటమికి ప్రతీకారం తీర్చుకున్నాడు. ఈ విజయంతో లక్ష్య సేన్ ప్రీ క్వార్టర్స్లో అడుగు పెట్టాడు. ఈ సీజన్లో లక్ష్య సేన్ అదరగొడుతున్నాడు. కెనడా ఓపెన్ చాంపియన్గా నిలిచిన అతను థాయ్లాండ్, మలేషియా మాస్టర్స్లోనూ చక్కని ప్రదర్శన చేశాడు.




కొపెన్హగన్లో జరుగుతున్న ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్షిప్లోనూ మూడో రౌండ్కు చేరి పతకం ఆశలు రేపుతున్నాడు. ఈ టోర్నీలో ఎన్నో అంచనాలతో బరిలోకి దిగిన కిదాంబిశ్రీకాంత్ మొదటి రౌండ్లోనే ఓడిపోయాడు. మిక్స్డ్ డబుల్స్లో సిక్కి రెడ్డి, రోహన్ కపూర్ ఇంటిదారి పట్టిన విషయం తెలిసిందే.




# వరల్డ్ కప్ విజేతకు ముద్దుపై వివాదం...

## క్షమాపణ చెప్పిన స్పెయిన్ ఫుట్‌బాల్ చీఫ్

స్పెయిన్ ఫుట్‌బాల్ చీఫ్ లూయిస్ రుబియేల్స్ వరల్ కప్ విజేతకు క్షమాపణలు చెప్పాడు. జెన్నీ హెర్మోసోకు ముద్దు పెట్టడంపై వివాదం చెలరేగడంతో అతను సారీ చెప్పక తప్పలేదు. స్పెయిన్ మహిళల జట్టు ఫైనల్లో గెలవగానే మైదానంలో సంబురాలు చేసుకుంది. ఆ సమయంలోనే లూయిస్, జెన్నీకి పెదవులపై ముద్దు పెట్టాడు. ఆ వీడియో ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్లో వైరల్ అయింది. ఈ వీడియో చూసిన ప్రజలు కోపంతో ఊగిపోయారు. లూయిస్పై భారీగా వ్యతిరేకత రావడంతో ఆ దేశ ఉప ప్రధాని అతడిని రాజీనామా చేయాల్సిందిగా ఆదేశించాడు.

ఈ నేపథ్యంలో లూయిస్ తన తప్పు ఒప్పుకొని జెన్నీకి సారీ చెప్పాడు. 'నేను కచ్చితంగా పొరపాటు చేశాను. నేను ఒప్పుకుంటున్నా. అయితే.. చెడు ఆలోచనతో నేను ఆమెకు ముద్దు పెట్టలేదు. పట్టలేనంత సంతోషంలో ఉన్న ఆ క్షణంలో పరస్పర అంగీకారంతోనే అది జరిగింది' అని ఓ లెటర్ విడుదల చేశాడు. కానీ, అతను ఉద్దేశ పూర్వకంగానే మరికొందరితోనూ అసభ్యంగా ప్రవర్తించినట్టు తెలుస్తోంది. మహిళా ప్లేయర్ల చెంపలపై ముద్దులు పెట్టడమే కాకుండా అవార్డు ప్రదాన సమయంలోనూ లూయిస్ వెకిలి చేష్టలకు పాల్పడ్డాడని కొందరు ఆరోపిస్తున్నారు. ఆదివారం ముగిసిన ఫిఫా వరల్ కప్ ఫైనల్లో స్పెయిన్ మహిళల జట్టు విజేతగా నిలిచింది. హోరాహోరీగా జరిగిన ఫైనల్లో మొదటి అర్ధ భాగంలో కెప్టెన్ ఒల్గా కార్మోనా గోల్ కొట్టింది. దాంతో, ఇంగ్లాండ్పై 1–0తో గెలిచిన స్పెయిన్ ట్రోఫీని అందుకుంది.

### ఆరోజు వరకే ఆస్ట్రేలియా కెప్టెన్‌గా..

## మిచెల్ మార్ష్ ఆసక్తికర కామెంట్స్

ఆస్ట్రేలియా విధ్వంసక ఆటగాడు మిచెల్ మార్ష్ కెప్టెన్సీపై ఆసక్తికర కామెంట్స్ చేశాడు. జట్టుకు తన అవసరం ఉన్నన్ని రోజులు సారథిగా కొనసాగుతానని అన్నాడు. అయితే.. రెగ్యులర్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ గాయపడడంతో మార్ష్కు వన్డే పగ్గాలు కూడా అప్పగించారు. 'ఈ ఏడాది నాకు చాలా అద్భుతంగా ఉంది. పెళ్లి చేసుకున్నా. ఆ వెంటనే టెస్టు జట్టులో చోటు సంపాదించా. అంతలోనే టీ20 కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టాను. త్వరలోనే దక్షిణాఫ్రికా పర్యటన ఉంది. వన్డే వరల్డ్ కప్ ముందు సఫారీ గడ్డపై మా జట్టు ఎలా ఆడనుంది? అనేది కీలకం కానుంది. అయితే.. జట్టుకు నా అవసరం ఉన్నన్ని రోజులు కెప్టెన్‌గా ఉంటా. ఈ కొత్త ప్రయాణం ఎక్కడ ముగుస్తుందో చూడాలి. నేను గొప్ప సారథి అనుకుంటున్నా. అలా నిరూపించుకోని రోజు కెప్టెన్‌గా తప్పుకుంటా' అని మార్ష్ వెల్లడించాడు. యాషెస్ సిరీస్‌లో సెంచరీ బాదిన మార్ష్ కొంత కాలంగా మార్ష్ నిలకడగా రాణిస్తున్నాడు. ఇంగ్లండ్‌పై యాషెస్ సిరీస్ మెరుపు సెంచరీతో సత్తా చాటాడు. ముఖ్యంగా టీ20ల్లో దుమ్ము రేపుతున్న అతడు ఆగస్టు 7న పొట్టి ఫార్మాట్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఇది అతడి కెరీర్లో పెద్ద మైలురాయి అనే చెప్పాలి. వచ్చే ఏడాది పొట్టి ప్రపంచ కప్ వరకూ మార్ష్ సారథిగా కొనసాగే అవకాశం ఉంది. కంగారు జట్టు ఆగస్టులో చివర్లో దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లనుంది. అక్కడ మూడు టీ20లు, ఐదు వన్డేల సిరీస్ ఆడనుంది.

మనం సినిమా
manamcinema



### టాలీవుడ్ హీరోయిన్ రూమ్‌లో సీక్రెట్ కెమెరా..

## షాక్ అయిన నటి..!

బోలెడంత టాలెంట్, చక్కటి రూపం, ఆకట్టుకునే నటన.. ఇలా అన్నీ ఉన్నా అదృష్టం కలిసిరాక స్టార్ హీరోయిన్ రేంజ్‌కు వెళ్లలేకపోయింది ఢిల్లీ బ్యూటీ కృతి కర్బందా. ఇక ఇదిలా ఉంటే తాజాగా కృతి గతంలో తనకు ఎదురైన ఓ చేదు అనుభవం గురించి ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. ఓ కన్నడ మూవీ షూటింగ్ సమయంలో తాను ఉంటున్న హోటల్ రూమ్‌లో సీక్రెట్ కెమెరాను గుర్తించినట్లు కృతి చెప్పింది. ఆ హోటల్లో పని చేస్తున్న ఓ వ్యక్తి తన గదిలో ఓ సీక్రెట్ కెమెరా పెట్టాడని చెప్పింది. మాములుగా తను ఎక్కడికి వెళ్లిన ఒకసారి రూమ్ చెక్ చేసుకోవడం తనకు, తన టీమ్‌కు అలవాటుందని.. దాంతో అలా రూమ్ ఒకసారి చెక్ చేస్తుండుగా సెటప్ బాక్స్ బ్యాక్ సైడ్ కెమెరా ఉందని గుర్తించినట్లు ఈ బ్యూటీ వెల్లడించింది. ఆ ఘటన తనను ఎంతో భయపెట్టిందని, అప్పటి నుంచి ఎక్కడ స్టే చేసినా చాలా జాగ్రత్తగా ఉంటానని కృతి చెప్పుకొచ్చింది. పద్నాలుగేండ్ల కిందట బోణి సినిమాతో వెండితెరపైకి ఎంట్రీ ఇచ్చిన కృతి తొలి సినిమాతోనే మంచి మార్కులు కొట్టేసింది. దాంతో ఏకంగా పవన్ కళ్యాణ్ పక్కన తీన్మార్లో నటించే బంపర్ ఆఫర్ పట్టేసింది. అనురాధగా తన నటనతో అందరినీ మెప్పించింది. అయితే సినిమా పెద్దగా ఆడకపోవడంతో కృతి లైమ్లోకి రాలేకపోయింది. ఆ తర్వాత మిస్టర్ నూకయ్య, ఒంగోలు గిత్త, యాక్షన్ 3డీ ఇలా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసిన హిట్లు కొట్టలేకపోయింది. ఇక బ్రూస్లీలో రామ్చరణ్ అక్కగా నటించి సైడ్ హీరోయిన్ ట్రాక్ ఎక్కేసింది. ఆ తర్వాత ఇప్పటివరకు ఈ బ్యూటీ తెలుగులో ఒక్క సినిమా కూడా చేయలేదు.

# ఆ విషయం దిల్‌రాజుకు కూడా తెలియదట!

రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సినిమా 'గేమ్ ఛేంజర్'. దిల్‌రాజు, శిరీష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా అప్డేట్స్ కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. చిత్రబృందాన్ని ట్యాగ్ చేస్తూ ట్వీట్స్ చేస్తున్నారు. తాజాగా వరుణ్ తేజ్ హీరోగా రానున్న 'గాండీవధారి అర్జున' ప్రీ రిలీజ్ ఈవెంట్కు దిల్రాజు హాజరయ్యారు. వేదికపై ఆయన మాట్లాడుతుండగా ప్రేక్షకులంతా ఆయన్ని 'గేమ్ ఛేంజర్'పై అప్డేట్ ఇవ్వాలని కోరారు. దీంతో అప్డేట్స్ కావాలంటే శంకర్ను అడగాలని దిల్రాజు అన్నారు. ఆయన మాత్రమే 'గేమ్ ఛేంజర్' గురించి చెబుతారని తెలిపారు. ఆయన చెప్పే వరకూ వేచి ఉండాలన్నారు. ఇక ప్రస్తుతం రామ్‌చరణ్ సినిమాలకు సంబంధించిన రెండు విషయాలు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి. 'గేమ్ ఛేంజర్'లో క్లైమాక్స్ సన్నివేశం హైలైట్ కానుందని అంటున్నారు. అలాగే ఈ సినిమా వచ్చే ఏడాది ఆగస్టు 15కి విడుదల చేయనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ చిత్రంలో రామ్ చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నారు. కొన్నిరోజుల విరామం తర్వాత దీని షూటింగ్ ఇటీవలే ప్రారంభమైంది. రాజకీయ నేపథ్యంతో ముడిపడి ఉన్న యాక్షన్ థ్రిల్లర్ ఇది. శ్రీకాంత్, అంజలి, ఎస్.జె.సూర్య, సునీల్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. మరోవైపు బుచ్చిబాబు దర్శకత్వంలో రామ్ చరణ్



నటించనున్న మూవీకి సంబంధించి కూడా ఓ క్రేజీ అప్డేట్ హల్చల్ చేస్తోంది. ఈ సినిమాను కూడా వచ్చే ఏడాదిలోనే విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారట. వచ్చే ఏడాది జనవరిలో చిత్రీకరణ ప్రారంభించి చివర్లో విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. ఇప్పటికే ఇందులోని తారాగణాన్ని కూడా ఎంపిక చేసినట్లు సమాచారం. హీరోయిన్గా మృణాల్ ఠాకూర్ని, ప్రతినాయకుడి పాత్రలో విజయ్సేతుపతిని తీసుకోనున్నారట. అలాగే ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ ఈ మూవీకి సంగీతం అందిస్తున్నట్లు తెలుస్తోంది.

## అందుకే యోగి ఆదిత్యనాథ్‌కు పాదాభివందనం చేశాను

### రజనీకాంత్

కొన్ని రోజులుగా హీరో రజనీకాంత్ పేరు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. దీనికి ఒక కారణం 'జైలర్' సినిమా విజయమైతే..మరొకటి ఆయన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు పాదాభివందనం చేయడం. ఇటీవల తన ఆధ్యాత్మిక యాత్రను ముగించుకున్న రజనీకాంత్ ఉత్తర్ప్రదేశ్ వెళ్లి అక్కడ యోగీతో కలిసి 'జైలర్' వీక్షించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా యోగీకి పాదాభివందనం చేశారు.అంత పెద్ద సూపర్ స్టార్ ముఖ్యమంత్రి కాళ్లు తాకడమేంటని కొందరు విమర్శించారు. ఈ విషయంపై రజనీ అభిమానులకు, ట్రోలర్స్కు మధ్య రెండు రోజుల నుంచి సోషల్ మీడియా వేదికగా ట్వీట్స్ యుద్ధమే జరుగుతోంది. దీనిపై రజనీకాంత్



తాజాగా స్పందించారు. చెన్నై విమానాశ్రయంలో ఆయన మీడియాతో ఈ విషయంపై మాట్లాడారు. ''స్వామిజీలు, యోగులు కనిపించినప్పుడు నేను వెంటనే వాళ్ల కాళ్లను తాకి ఆశీర్వాదం తీసుకుంటాను. వాళ్లు నాకంటే వయసులో పెద్ద వారా లేదా అని చూడను.

### చిరు తాతకు బర్త్‌డే విషెస్

## చెప్పిన క్లీంకారా

మెగాస్టార్ చిరంజీవి 68వ పడిలోకి అడుగుపెట్టాడు. ఆయన బర్త్డే సందర్భంగా సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా రామ్ చరణ్ చిరుకు స్పెషల్గా విషెస్ చెప్పాడు. తన కూతురు క్లీంకారాతో ఉన్న చిరు ఫోటోను షేర్ చేస్తూ ప్రత్యేకంగా బర్త్డే విషెస్ను తెలియజేశాడు. మా ప్రియమైన చిరుత(చిరంజీవి తాత)కు పుట్టిన రోజు శుభాకాంక్షలు. తమ తరుపున.. కొత్తగా కొణిదెల ఫ్యామిలీలోకి వచ్చిన తన బిడ్డ తరుపున పుట్టిన రోజు శుభాకాంక్షలు అంటూ చరణ్ స్పెషల్గా విషెస్ తెలిపాడు. మెగా కోడలు ఉపాసన కూడా అదే ఫోటో పెట్టి చిరుకు బర్త్డే విషెస్ చెప్పింది. అడుగడుగునా స్ఫూర్తినిచ్చిన అన్నయ్యకు జన్మదిన శుభాకాంక్షలంటూ పవన్ కళ్యాణ్ ఇన్స్టాలో పోస్ట్ పెట్టాడు. మనకు ఎంతో ప్రియమైన వన్ అండ్ ఓన్లీ మెగాస్టార్ చిరంజీవి గారికి పుట్టిన రోజు శుభాకాంక్షలు అని బన్నీ విషెస్ తెలిపాడు. ఇక మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మా చిరు నవ్వు, మా ఆనందం, మా కొండంత ధైర్యం.. మన మెగాస్టార్‌కు జన్మదిన శుభాకాంక్షలు అని ట్వీట్ వేశాడు. దశాబ్దాలుగా మమ్మల్ని ఎంటర్టైన్ చేస్తూనే ఉన్నారు.. కష్టపడేతత్వానికి మీరే నిదర్శనం.. నా జీవితానికి మీరే స్ఫూర్తి అంటూ సాయి తేజ్ చిరుకు విషెస్ తెలిపాడు.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.